


కీర్తనలతో నేను దేవుని నామమును స్తుతించెదను.    కీర్తనలు - 69:30

# ద గుడ్ న్యూస్ బాప్టిస్ట్ చర్చి

## వేదాయపాళెం, నెల్లూరు.



# క్రైస్తవ భక్తి గీతాలు


## రెవ. ఎం. ఎడ్వర్డ్ జాషువా

BA.,BD.,D.P.Ed.,




# ద గుడ్ న్యూస్ బాప్టిస్టు చర్చి

వేదాయపాళెం, నెల్లూరు - 4.



# క్రైస్తవ భక్తి గీతాలు

ప్రచురణ కర్త :

**రెవ. యం. ఎడ్వర్డ్ జాషువా, పాస్టర్**

ద గుడ్ న్యూస్ బాప్టిస్టు చర్చి

# క్రైస్తవ భక్తి గీతాలు

మొదటి ముద్రణ 2006
రెండవ ముద్రణ 2010

ప్రచురణ కర్త :

**లేట్ రెవ. యం. ఎడ్వర్డ్ జాషువా, పాస్టర్**

ద గుడ్ న్యూస్ బాప్టిస్టు చర్చి
వేదాయపాళెం,
నెల్లూరు - 4.

వెల : **రూ. 30-00**

ముద్రణ :

**సురేష్ గ్రాఫిక్స్**
మద్వపతివారి వీధి, నెల్లూరు - 1.
ఫోన్: 2336422 సెల్: 9440561181



లేట్ రెవ. యం. ఎడ్వర్డ్ జాషువా
పాస్టర్

# పరిచయ వాక్యము

పాతనిభందన కాలములో నుండి దేవున్ని స్తుతించి ఆరాధించుట బైబిల్‌లో చాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నది. సంగీతానికి దేవుడే కర్తగా ఉండి పరలోకములో దూత గణముల చేత ఆరాధించబడే సర్వశక్తిగల దేవుడే ఈలోకములోఈసంగీతాన్నితనప్రజలకు అనుగ్రహించాడు. నా బసలో పాటలు పాడుటకు దేవుడునాకుఅనుగ్రహించాడని దావీదు మహారాజు ప్రభువుని ప్రస్తుతించాడు. నాశనకరమైన గుంటలోనుండి జిగట గల దొంగ ఊబిలోనుండి ఆయన నన్ను పైకెత్తెను. నా పాదములను బండమీద నిలిపి నా అడుగులు స్థిరపరిచెను. తనకు స్తోత్ర రూపమగు క్రొత్త గీతమును మన దేవుడు నా నోట నుంచెను.

యాజకులు బూరలు ఊదుతు మందసమునకు ముందుగా నడచుచూ ప్రభువుని స్తుతించుట ద్వారా యెరుకో గోడలు కూలెను. దావీదు మీద అసూయచేత సౌలును పీడించిన దురాత్మలు దావీదు సితారతో పాటలు పాడగా దయ్యములు వదిలి పోయెను. ఫిలిప్పీ చెరసాలలో బంధింప బడిన పౌలు, శీలలు పాటలతో ప్రార్ధించగా చెరసాలు బ్రద్ధలాయెను.

నూతన నిబంధనలో క్రైస్తవ సంఘము సంగీతములతోను ఆత్మ సంబంధమైన పాటలతోను హెచ్చరించుచూ ఉండవలెనని పౌలు భక్తుడు వక్కాణించెను.

ద గుడ్ న్యూస్ బాప్టిస్టు సంఘములకు ప్రత్యేకముగా ఒక కీర్తనల పుస్తకము ఉంటే మంచిదని ప్రార్ధించి సహో॥ **డి. ప్రేమరాజ్** గారికి ఈ కార్యమును అప్పగించాము. ప్రభు మహిమార్ధమై ఈ పుస్తకము కార్యరూపము ధరించడమైనది. ఇందు ఆంధ్రక్రైస్థవ కీర్తనలు, సియోను గీతములు ఇక మన సమకాలిన సంఘములలో పాడేపాటలు ఇందులో పొందు పరిచాము.

మొదటి ముద్రణ 1000 పుస్తకములు ముద్రించినాము. రెండవ ముద్రణ 1000 కాపీలు ముద్రించమని కోరినారు. దీనికి ధన సహాయము చేసిన సహోదరి **గ్రేస్ విశ్వాసమ్మ** గారికి, సహో. **ఎ. తిరుపాలు** గారికి ఇంకా ధన సహాయము చేసిన సహోదరులకు, సహోదరిలకు, ఈ కార్యమును చేపట్టిన సహో॥ **డి. ప్రేమరాజ్,** రెవ. **వి.డేవిడ్ దివకర్**, సహో **ఆర్. సురేంద్ర పాల్** గార్లకు నా వందనములు.

ఈ కీర్తనల పుస్తకమును ప్రభువారి సానిద్యములో ప్రభువారి పాదములకు ప్రతిష్ట చేయుచున్నాము.

ప్రభువు సానిద్యములో

**లేట్ రెవ. యం. ఎడ్వర్డ్ జొషువా, పాస్టర్**

# ముందుమాట

ప్రభువు నందు ప్రియమైన ద గుడ్ న్యూస్ బాప్టిస్ట్ సంఘాలకు మన రక్షకుడైన యేసు క్రీస్తు నామములో మా శుభాభివందనాలు

**లేట్ రెవ. యం. ఎడ్వర్డ్ జాషువా** గారు 1976 ఏప్రిల్‌లో ఈ సేవా పరిచర్యను ప్రారంభించి 34 సం॥రాలు కావస్తున్నది. అనేక సంఘాలు కట్టడానికి వేలాది ప్రజలను క్రీస్తులోకి నడిపి సంఘనాయకులను తయారుచేసి సంఘాలన్నింటిని ఆత్మీయముగా నడుపుటకు సర్వశక్తిగల దేవుడు కృపచూపి ఈ సేవా పరిచర్యను అంచెలు అంచెలుగా అభివృద్ధి పరుస్తున్న మన దేవునికే కృతజ్ఞతలు.

ఈ సేవా పరిచర్యలో ఒక బాగముగా పాటలు, సంగీతం ప్రభునామము హృదయపూర్వకముగా కీర్తించుటకు కీర్తనలతో మన దేవుని ఘన పరుచుటకు అందరూ పాటలు పాడి దేవుని సంతోష పరుచటకు పరిశుద్ధాత్మ దేవుడు లేట్ రెవ. యం. ఎడ్వర్డ్ జాషువా గారి హృదయములో ప్రేరణ పుట్టించి ఈ పాటల పుస్తకం ముద్రించి మన ద గుడ్ న్యూస్ బాప్టిస్ట్ సంఘాలకు ఇవ్వాలని కోరికతో ఈ యొక్క కార్యక్రమాన్ని మాకు అప్పగించారు. రెండవ ముద్రణ మరికొన్ని ఎక్కువ పాటలతో 1000 కాపీలు ముద్రించమని దైవజనులు రెవ. యం. ఎడ్వర్డ్ జాషువా గారు మమ్ములను కోరినారు. రెండవ ముద్రణకు ధన సహాయము చేసిన **సహోదరి గ్రేస్ విశ్వాసమ్మ** గారికి, **సహో.ఎ. తిరుపాలు** గారికి, ఇంకా ధన సహాయము చేసిన సహోదరులకు, సహోదరిలకు, మా హృదయపూర్వక వందనములు.

ఈ పాటలు వ్రాయుటలో మాకు సహకరించిన మా చర్చి సహోదరులకు మరియు సహోదరీలకు మా యొక్క హృదయ పూర్వక వందనాలు తెలియ జేస్తున్నాము.

ఈ యొక్క పాటలు పుస్తకమును డిజైనింగ్ మరియు ముద్రించుటలో మాకు అన్ని విధాల సహాయపడిన **సహో॥ ఆర్. సురేంద్ర పాల్** గారికి మా హృదయపూర్వక వందనములు.

ఈ పాటల ద్వారా అందరూ ఉజ్జీవింపబడాలని కోరుకొంటూ దేవునికే యుగయుగములు మహిమ, ఘనత, ప్రభావములు కలుగునుగాక, **ఆమేన్.**

ఇట్లు దేవుని సేవలో

మీ సహోదరులు

**రెవ. వి. డేవిడ్ దినకర్**

**బ్రదర్. డి. ప్రేమరాజ్**

# అకారాది పట్టిక


| అ | భక్తి గీతములు |
|---|---|
| అపరాధిని యేసయ్యా | 16 |
| అందమె రూపుదాల్చే | 29 |
| అత్యున్నత సింహాసనముపై | 44 |
| అంత్య దినమందు దూత | 18 |
| అన్ని కాలంబుల | 19 |
| అన్నా యేసయ్యను నమ్మన్నా | 156 |
| అన్నో అన్నో సువార్త చెబుతామన్నో | 204 |
| అదే అదే ఆరోజు | 205 |
| అదిగో అదిగో పరలోకం | 235 |
| ఆరాధన, స్తుతి ఆరాధన | 241 |
| అద్వితీయ సత్యదేవా వందనం | 264 |
| **ఆ** | |
| ఆశీరవంబుల్మామీది - వర్షింపజేయుమిశ | 17 |
| ఆలయంలో ప్రవేశించండి | 22 |
| ఆశ్చర్యమైన ప్రేమ అక్షయమైన ప్రేమ | 23 |
| ఆశ్చర్యమైన ప్రేమ కల్వరిలోని ప్రేమ | 24 |
| ఆనంద యాత్ర ఇది ఆత్మీయయాత్ర | 36 |
| ఆరాధన ఆరాధన | 28 |
| **ఇ** | |
| ఇమ్మానియేలు రక్తము | 21 |
| ఇలపై ప్రభు యేసు | 25 |
| ఇదిగో కలువరి శిలువ ప్రేమ | 27 |
| ఇశ్రాయేలు కాపరి | 45 |
| ఇదియే సమయంబు రండి | 200 |
| ఇన్నాళ్ళు కాచినదేవా | 198 |
| ఇకనైనగాని ఇపుడైనగాని | 215 |
| **ఈ** | |
| ఈలాటిదా యేసుప్రేమ | 20 |

## ఉ


| | |
|---|---|
| ఉన్నావుదేవా యుగయుగములు | 26 |
| ఉన్నాపాటున వచ్చుచున్నాను | 189 |
| ఉన్నతమైన రాజ్యపు వాసి | 221 |
| ఊహించలేని మేలులతో నింపినా | 240 |


## ఎ


| | |
|---|---|
| ఎంత మంచి వాడవయ్య | 54 |
| ఎందుకో నన్నింతగా నీవు | 84 |
| ఏపాటి వాడను దేవా | 37 |
| ఎంత మధురమో యేసుని | 53 |
| ఎంత దీనాతి దీనమో | 55 |
| ఎంత మంచి దేవుడవయ్యా | 56 |
| ఎంతకాలము యేసుని త్రోసివేతువు | 57 |
| ఏమని వర్ణింతు నీ మహిమను | 58 |
| ఏమని పాడెదనయ్యా యేసయ్యా | 59 |
| ఏమని వివరింతు నీ ప్రేమ | 76 |
| ఎంత దూరమైన అది ఎంత భారమైన | 138 |
| ఎంతో సుందరుడు నా యేసుస్వామి | 78 |
| ఏ రీతి స్తుతియింతునో ఏ రీతి సేవింతునో | 77 |
| ఎన్నాళ్ళ వరకు నన్ను మరచిపోదువు | 202 |
| ఎన్ని తలచినా ఏది అడిగినా | 85 |
| ఏపాపము ఎరుగని యోపావనా మూర్తి | 79 |
| ఏవ్యక్తికైన ఏ స్థితియందైన | 154 |
| ఎల్లవేళలందు | 183 |
| ఎన్ని యజ్ఞాలు చేసిన | 237 |
| ఎన్ని కష్టాలు వచ్చినా | 262 |


## ఓ


| | |
|---|---|
| ఓమానవా నీ మనస్సు మీద అధికారం | 41 |
| ఓ శిలువ దారి ఓత్యాగ శీలి | 67 |
| ఒకసారి కనవా శిలువలో | 68 |
| ఓ యేసు నీ ప్రేమ ఎంతో | 80 |
| ఓ యువతీ యువకా | 151 |

ఓ పరదేశీ ఓ ప్రవాసీ 153
ఓ మానవుండ నీగతి ఏమౌనో 238
ఒక్క క్షణమైన నను వీడిన 252

**క**

కృపామయుడా నీలోన 38
కరుణామయుడా పరలోక రాజా 47
కృపలను తలంచుచూ 48
కృపా కనికరముల నీడలోనా 51
కలువరి శిలువలో కార్చిన నీ రుధిరం 82
కొనియాడ తరమే నీకృపను దేవా 137
క్రీస్తే సర్వాధికారి 161
కొంతసేపు కనబడి 185
కల్వారి గిరిలోన సిల్వలో శ్రీయేసు 228
క్రీస్తే యేసు రక్త ప్రోక్షణం 235
కలిగియున్న దేదియూ 239

**గ**

గీతం గీతం జయజయగీతం 81
గాఢాంధకారములో నేను తిరిగినను 83
గొప్పదేవుడు ఏసయ్య దేవుడు 234
గగనము చీల్చుకొని యేసు 250

**చ**

చాలునయ్యా చాలునయ్యా 98
చూడుము ఈ క్షణమే 192
చెరలోనైనా పాడుతా.. 255

**జ**

జీవితమంటే మాటలు కాదు చెల్లెమ్మా 49
జైజై యేసురాజ జైజై 50
జుంటి తేనేధారలకన్నా నీదు వాక్యం 60
జాలిగల దైవమా యేసయ్యా 35
జగములనేలే శ్రీయేసామా 217
జీవనధిని నా హృదయములో 246

**త**

తంబుర సితారతో మా ప్రభుని 88
తెలిసీ తెలియని పాపములెన్నో 142
తంబుర సితార నాధముతో 164
త్రాహిమాం క్రీస్తునాథ 190
తల్లికున్నదా, తండ్రికున్నదా 210
తల్లిలా లాలించును- 253

**ద**

దూత గణములెల్లా 101
దేవా నీదివ్య వాక్యము 102
దేవుని ప్రేమ ఇదిగో జనులారా 107
దేవా సహాయము నిమ్మా 105
దాన్యాద్రాక్షారసములకన్నా 143
దినములు గడుచుచున్నవి 199
దీన దయాళుడా యేసు 144
దన్యుడూ దన్యుడూ 63
దేవునికి స్తోత్రము గానము చేయుటయే 93
దూత పాట పాడుడి 94
దేవర నీ దీవెనలు ధారాలముగను 87
దేవా కరుణామయా కనికరమూర్తి 201
దేవుని స్తుతియించుడి మన ప్రభువుని 92
దేవుని మందిరం 97
దేవుని స్తుతియించుడి ఎల్లప్పుడు 188
దేవా.... నాదేవుడవు నీవే 212
దినమెల్ల నేపాడినా కీర్తించినా 233
దునిమాపే బహుత్‌సే లోగ్ 265

**న**

నిన్నుకోరేది వేరేది లేదు 1
నిన్ను స్తుతించుట నిను కీర్తించుట 2
నిబంధన రక్తం నాయేసు రక్తం 3
నీవేలే నీవేలే నన్ను చేసినది 4
నజరేయుడా నా మంచి సమరీయుడా 5

| | |
|---|---|
| నేడే విరబూసెలే హృదయనేత్రంబులే | 6 |
| నాజీవితములో ఒక మలుపు | 7 |
| నిను భజియింతు ప్రభో | 8 |
| నాప్రియమైన యేసు ప్రభూ | 9 |
| నాకెన్నో మేలులు చేసితివి | 10 |
| నీటి వాగుల కొరకు దుప్పి | 11 |
| నాధనము నాఘనము | 12 |
| నీరూపము చాటుచేయకుము | 13 |
| నేసాగెద యేసునితో | 14 |
| నీవు చేసిన ఉపకారములకు | 15 |
| నిష్కల్మష నిష్కల్మష | 39 |
| నాతో మాట్లాడు ప్రభువా | 42 |
| నీకృప చాలునుదేవా | 43 |
| నీ కిష్టమైన సేవకునిగా | 61 |
| నా పేరే తెలియని ప్రజలు | 62 |
| నా యేసు రాజ్యం అందమైన | 64 |
| నా యేసు నాతో ఉండ | 65 |
| నా చిన్న దోనిలో ఉన్నావు | 66 |
| నూతన గీతము పాడెదను | 89 |
| నడిపించు నానావా | 91 |
| నావన్నీ అంగీకరించుమీ దేవా | 117 |
| నా ప్రియ యేసు రాజా | 113 |
| నిన్నేనయ్యే యేసయ్య పిలిచినాడు | 114 |
| నీదు నామస్మరణయే నాకుజీవము | 115 |
| నీవే ప్రభుదవు నీకంటే | 118 |
| నిన్ను విడచి నీ ప్రేమ మరచి | 121 |
| నీతో సమమెవ్వరూ | 122 |
| నా ఆశల పురము | 140 |
| నా వేదనలో వెదకితిని | 157 |
| నా నడకలు శుద్ధి పరచునది | 170 |
| నీ ప్రేమే నాకు చాలయ్యా | **219** |
| నడిపిస్తాడు నాదేవుడు | 220 |

నా(ప్రియుడా యేసు 223
నజరేయుడా - నాయేసయ్యా 227
నా(ప్రాణ(ప్రియుడా నా యేసయ్యా 230
నీ(ప్రేమ-నీకరుణా-చాలునయ్య 231
నీ వాక్కు వినుపించుమయ్యా 242
నేనున్నా నీతో అంటూ 243
నిన్నే (ప్రేమింతును-నిన్నే (ప్రేమింతును 245
నా జీవితం - నీకంకితం 247
నీ సేవకులుగా దీవించుము 251
నేనున్నా నీతో అంటూ 254
నా యేసురాజు నాకై పుట్టినరోజు 257
నీ మాట నా పాటగా... 260


## ప


(ప్రేమించే యేసయ్యా నీవుంటే 40
పరిశుద్ధ పరిశుద్ధ 69
పరదేశి ఓపరదేశీ ఏటుచూచినా 71
పరలోక పురము 73
(ప్రభువా నిను నమ్మితిని 74
(ప్రార్థన వినెడి పావనుడా 75
పరమా జీవము నాతో నివ్వా 90
పరలోక తం(డి (ప్రేమాకరుణించు 112
పల్లె పల్లెలోన వాడా వాడాల్లోన 116
(ప్రేమయేసుని (ప్రేమా అది ఎవ్వరు 119
(ప్రేమా (ప్రేమా నాయేసు (ప్రేమా 120
పరలోక నామం పరిశుద్ధనామం 54
(ప్రభువా నీలో జీవించుట 150
(ప్రేమ సాగరా 158
పరదేశులమో (ప్రియులారా! 165
(ప్రభుయేసు నారక్షకా 168
పరమరాజ్యమునకునరులు 169

| | |
|---|---|
| ప్రభువా కాచితివి ఇంతకాలం | 224 |
| ప్రేమించెదన్ అదికముగా | 256 |
| **బ** | |
| భజన చేయుచు భక్తపాలక | 70 |
| భజింతును నిను జగదీశ | 249 |
| **మ** | |
| మరువలేను మరువలేను | 33 |
| మన్నించుమయ్యా అపరాధములను | 72 |
| ముసలమ్మ ముచ్చట్లు కట్టిపెట్టి | 132 |
| మనకు జీవమైన ప్రభువుకు | 133 |
| మహాదేవా యేసు నాథా | 141 |
| మాయ మయలోకములో | 155 |
| మేగాలలో భాహాటముగా | 167 |
| మీరు బహుగా ఫలించినచో | 181 |
| మనకు జీవమైయున్న రక్షకుడు | 184 |
| మహిమనీకే ఘనతనీకే | 194 |
| మనసా నీవేల కృంగితివే | 171 |
| **య** | |
| యేసుతో ఠీవిగాను పోదుమా | 139 |
| యేసు ప్రభుని స్తుతించుట | 147 |
| యేసయ్యా యేసయ్యా నిన్నే నిన్నే | 148 |
| యేసు చావొందే సిలువపై | 149 |
| యేసురాజుగా వచ్చుచున్నాడు | 30 |
| యెహోవా నాదుర్గము యేసయ్యా | 86 |
| యేసుకే వందనం ప్రభు యేసుకే | 95 |
| యెహోవా యే నా కాపరిగా | 96 |
| యమ్మాయి దారులలో | 99 |
| యెహోవా నీకృపాతిశయములు | 100 |
| యెహోవా నీ నామము ఎంతో బలమైనది | 103 |
| యేసయ్య నీ నామగానం | 104 |
| యెహోవా గద్దెముందట | 106 |
| యెహోవ నా మొరలాలించెను | 108 |

| | |
|---|---|
| యెహోవా నా బలమా యదార్థమైనది | 109 |
| యేసుస్వామి నీకు నేను | 110 |
| యేసునన్ను ప్రేమించినావు | 111 |
| యేసయ్యా పాదాలు బంగారు పాదాలు | 131 |
| యేసుని స్తుతియించువారు | 162 |
| యేసుని ప్రేమను నేమారకుము | 179 |
| యేసునాథ దేవా వందనాలు | 203 |
| యేసయ్య ప్రేమా- ఎన్నడు వీడనిదీ | 209 |
| యేసే మార్గము - యేసే సత్యము | 216 |
| యేసయ్య నీ స్వరములో | 218 |
| యేసయ్యా నాహృదయభిలాష నీవేనయ్యా | 226 |
| యేసూనీ సాక్షిగా - నను నిల్పినావయా | 229 |
| యూదాస్తుతి గోత్రపు సింహమా | 258 |
| యేసయ్యా ! నాదొర | 263 |


## ర


| | |
|---|---|
| రండి రండి యేసుని యొద్దకు | 166 |
| రండి సువార్తను నాథముతో | 174 |
| రాజాధి రాజారారా! | 175 |
| రుచిచూచి ఎరిగితిని | 176 |
| రండి యుత్సాహించి పాడుదము | 178 |
| రాతిపోదువో నీవు కూలిపోదువో | 187 |
| రమ్మాను చున్నాడూ నిన్ను ప్రభుయేసు | 208 |
| రండి అన్నలార రారండి అక్కలారా | 234 |
| రండి యెహోవాను గూర్చి | 248 |
| రక్షకుడు రమ్మంటున్నాడు | 259 |


## ల


| | |
|---|---|
| లెక్కపెట్టలేనయ్యా | 46 |


## వ


| | |
|---|---|
| వివరింప గలనా నీ ప్రేమను | 31 |
| విజయగీతముల్ పాడరే | 172 |
| వినరేయో నరులారా! | 173 |

వందనంబొనర్తుమో ప్రభో 180
వందనం నీకే నా వందనము 193
వేదనతో నేను వెళ్ళిన మార్గాన 213
వేల్పులలో నీ వంటి వారు 214

## శ

శుభవేళ మీకు శుభవేళ 52
శుద్ధరాత్రి సద్ధనంగ 177
శాశ్వతమైనది నీవు నాయెడ 196
శ్రీయేసుండు జన్మించె 197
శరణం, శరణం నిన్నేకోరితిని 232

## స

స్తుతిసింహాసనాసీనుడా 127
సమీపింపరాని తేజస్సు 32
సర్వోన్నతుడా నీవే నాకు 34
స్తుతి చేసినే పాడనా స్తోత్రగీతం 123
స్తుతిపాడెదను ప్రతిదినము 124
సరిరారు నీకిల ఎవరు 125
స్తోత్రం చెల్లింతుము 126
సర్వాచిత్తంబు నీదేనయ్యా 128
సర్వకృపానిది అగు ప్రభువా 129
సంతోషం పొంగెను 130
స్తోత్రము చేయరే సోదరులారా 135
సమానులెవ్వరు ప్రభూ 136
స్తుతియు మహిమా ఘనతా 145
సందేహమేళా సంసయమేళ 146
సార్వత్రికమైన సంఘపు అంగమా 152
సిలువలో ఆ సిలువలో 159
సీయోను పాటలు 160
సిలువలో బలియైన 182
సిలువ చెంతకురా 186
స్తుతియింతును నిన్నే ఓ ప్రభువా 195
స్తుతిగానములతో నేను 163
సంగీత నాధముతో స్తోత్రసంకీర్తనతో 206

| | |
|---|---|
| సోలిపోవలదు మనస్సా | 207 |
| సవరించవయ్యా - సరిచేయవయ్యా | 211 |
| సజీవుడేసుని రక్తములో | 222 |
| సర్వాంగ సుందరా - సద్గుణశేఖరా | 225 |
| సన్నుతింతుమో ప్రభో | 236 |
| స్తుతిగానమా - నా యేసయ్యా | 261 |

**హ**

| | |
|---|---|
| హల్లెలూయ స్తుతి మహిమా | 134 |
| హల్లెలూయా అని పాడిస్తుతించుట | 141 |
| హల్లెలూయా పాడెదా ప్రభువా | 244 |
| హల్లెలూయా..........హల్లెలూయా | 264 |

## Song No.1

పల్లవి : నిన్ను కోరేది వేరేది లేదు – నాలో నా ప్రాణమున్నంత వరకు
నీ సాక్షిగా ఇల నిలవాలని

అ॥ప॥ హల్లెలూయ పాటలే పాడెదను – గంభీర ధ్వనిగల వాయిద్యములతో
స్తుతియింతును యేసయ్యా – యేసయ్యా నా యేసయ్యా

1. నీతిమంతులు నిందించిన – లోకులే నన్ను దూషించిన
తల్లిదండ్రులు వెలివేసిన – భార్యబంధువులు వేధించిన
మరణ వేదన నన్ను చుట్టుముట్టిన
నీ కృపచాలును నా యేసయ్య ॥హల్లెలూయా॥

2. సిలువలో రక్షణ నాకోసగినావు – పాపపు ముద్రను తొలగించినావు
సిలువపై భారము భరియించినావు – సిలువలో తగ్గింపు చూపించినావు
నాకిక లేదు వేరే మార్గం – నీపాద సేవయే నిత్యమార్గం
॥హల్లెలూయా॥

## Song No.2

పల్లవి : నిను స్తుతియించుట నిను కీర్తించుట నా జీవిత దన్యము యేసయ్యా
నా జీవిత ధన్యము ఉదయాస్తమములు అనుదినము
ఆరాధించి పొగడెద యేసయ్యా

1. నీ దివ్య నామ స్మరణను చేయుటకై – పేరుపెట్టి నను పిలాచావా
నీ సత్యమార్గం ప్రకటించుటకై – నను ఏర్పరచుకొన్నావా
పాపుల పాలిట పెన్నిధి నీవే – పాపుల రక్షకుడవు యేసయ్యా
పాపికి మోక్ష మార్గము నీవే ॥2॥

అ॥ప॥ "సర్వజ్ఞాన సంపూర్ణుడా – సర్వకృపాసాగరా
సర్వము నీవై యున్నవాడా సర్వదా కాపాడువాడా"

2. నరవర పుణ్యశీలుడు నీవు – నరరూపు దాల్చి జన్మించినావు
నలువది దినములు ప్రార్ధించావు – నా పాపములను తొలగించావు
మరణపు ముల్లును విరిచినవాడా – మృతాసారా మృత్యుంజయుడా
మరలా రానైయున్నవాడా ॥సర్వజ్ఞాన॥

## Song No.3

పల్లవి : నిబంధన రక్తం నా యేసు రక్తం
పాప విముక్తికై పావనుని రక్తం నా యేసు రక్తం ఆ.. ఆ... ఆ...
పరమ తండ్రి పంపిన కుమారుని రక్తం
పాప పరిహార్ధమై కలువరి రక్తం నాయేసు రక్తం ॥2॥

అ॥ప॥ ఓ మానవా నేడే తెలుసుకో – నీరక్షణ కొరకై
కార్చిన గొఱ్ఱెపిల్ల రక్తం నా యేసురక్తం ఆ.. ఆ... ఆ... ॥2॥

1. దొంగలకై కార్చిన దొరవారి రక్తం – దోషులకై కార్చిన నిర్దోషిని రక్తం
ద్రోహినైన నాకొఱకై దానమిచ్చిన రక్తం ॥2॥
వధకు తేబడిన గొఱ్ఱెపిల్ల రక్తం నా యేసురక్తం ॥2॥ ॥ఓ మానవా॥
2. అంధులకై కార్చిన అమరుని రక్తం
అన్యాయాలక్రమాలపై చిందించిన రక్తం ॥2॥
అపదలో ఉన్నవారిని ఆదుకొనిన రక్తం
ఆమోక్ష మార్గం చూపిన నా యేసురక్తం గొఱ్ఱెపిల్ల రక్తం ॥2॥ ఓ మానవా॥

## Song No.4

పల్లవి : నీవేలే నీవేలే నన్ను చేసినది నాగుండెల్లో ఊపిరిలు ఊదినది
నీవేలే నీవేలే నన్నుతాకినది నీహస్తములోన నను దాచినది
నీవేలే నీవేలే నన్నుమార్చినది నీ రక్తము సిలువలో కార్చినది
నీవేలే నా కోసము ప్రాణ త్యాగము చేసినది ॥నీవేలే॥
1. తల్లి నన్ను మరచి తండ్రి నన్నువిడిచిన మరువని దేవుడవయ్యావు
బంధువులు చెరచి ఏకాకినైన బాంధవుడవు నీవైనావు
ఏమి నీకు చెల్లింతును యేసయ్యా నాచేతులెత్తి మ్రొక్కుతున్నానీకయ్యా ॥2॥
॥నీవేలే॥
2. వేషదారులంతా సూటిపోటిమాటలు నోటికొచ్చినట్లు నన్ను
దూషింప చాటునున్న వాళ్ళంతా చేటుచేయ నాకోసం
పాటులెన్ని పడుతుండగా కాచినావు నీవే నన్ను యేసయ్య
ఆ చేదువంటి కష్టమందు నీవైయ్యా ॥2॥ ॥నీవేలే॥

## Song No.5

పల్లవి : నజరేయుడా నా మంచి సమరయుడా
ఈ నరులందరి కంటెను
అతిసుందరా ప్రియమనోహర ॥2॥ ॥నజరే॥
1. ఆకాశ మహాకాశములో నీవే మహారాజువు
షాలేము మారాజువు ఇలసాటి నీకెవ్వరు
పదివేల మందిలో అతికాంక్షణీయుడవు
రవికోటి తేజ రాజాధిరాజ ॥నజరే॥
2. సూర్యుని వలె నీముఖము తేజస్సుతో నిండెను
అగ్నిజ్వాలలా సమము విరబూయ నేత్రంబులు
ప్రాణేశ్వరా నా ప్రియసుందరా
పదివేల మందిలో అతికాంక్షణీయుడా ॥నజరే॥

## Song No.6

పల్లవి : నేడే విరబూసెలే హృదయ నేత్రంబులే
రాగస్తోత్రాల స్వరములతో
నేడే ఆనందమే యేసు ఉదయించెనె
నా మదిలోన అరుణోదయ కాంతికిరణము ॥2॥ ॥నేడే॥

1. చీకట్ల బాప వెలిగిచ్చె ఈభువిలో
తనశాంతియే మనకిచ్చె పశులశాలలో
చెరనుండి విడుదల మరనంబులేదిక
నిత్యసుఖశాంతియే మనకు నొసగును ఇలలో ॥2॥ ॥నేడే॥

2. జ్ఞానులేతెంచె ఆనాడు బెల్లేహేములో
లోకరక్షకుని దరిచేరి స్తుతియింపగా
ఈ దినమే రక్షన అడిగినచో ఇచ్చును ॥2॥
నిత్యజీవమును నేడే పొందెద నీవు ॥2॥ ॥నేడే॥

## Song No.7

పల్లవి : నాజీవితములో ఒక మలుపు అదియే యేసుని తొలిపిలుపు
మరువలేను విడువలేను నా కలుషాలను కలువరిలో కడిగిన
ప్రభుని మరువలేను
అ॥ప॥ రక్షణ పొందుడి సువార్తను నమ్ముడి
యేసు నామమున స్వస్థత నొందుడి

1. చీకటి బ్రతుకును వెలుగుగా చేసితివి
పడిచెడిన నన్ను లేవదీసితివి – నాయెడ చేసిన మేలులకై ॥2॥
నా జీవితాంతం నిను స్తుతియించెద ॥రక్షణ॥ ॥నాజీవిత॥

2. ప్రేమకు సిలువే ప్రతిరూపం
కరుణకు మేనున నీగాయములే
ప్రతి ఫలమొందని నీ వింత ప్రేమకు ॥2॥
నా ప్రధమ ఫలమును ఇచ్చిన చాలునా ॥రక్షణ॥ నాజీవిత॥

## Song No.8

పల్లవి : నిను భజియింతు ప్రభో – నిను పూజింతు ప్రభో
నిన్న, నేడు, రేపు, ఎప్పుడు – నిరతము ఒకటిగా వెలిగేదేవా

1. మధురాతి మధురం – నీదివ్య నామం
నను నడిపించెడి – నిర్మలనామం ॥2॥
నాఆత్మ దీపం – వెలిగించు నామం ॥2॥
నీ నామగానం – నిరతము చేతున్ ॥నిను॥

2. నీ సన్నిధిని - వీడినగాని
   నను వెంటాడ - నీవిపుల ప్రేమ ॥2॥
   నీ చరణములే - కోరితినయ్యా ॥2॥
   నీ శరణమునే - చేరితినయ్యా ॥నిను॥

## Song No.9

పల్లవి : నా ప్రియమైన యేసుప్రభు వేలాది స్తోత్రములు
నీవిచ్చినా రక్షణకై దేవా స్తోత్రము స్తోత్రములు
నీవు చేసిన ఉపకారముకై దేవా స్తోత్రము స్తోత్రములు ॥నా ప్రియ॥

1. ఒక క్షణ సమయములో నశియించు నా జీవితం
   నా హృదయంమార్చితివి దేవా కృపతో నే జీవించుటకై ॥నా ప్రియ॥
2. ఈదినము నే పాడుట నీవలనే యేసు ప్రభు
   ఎల్లప్పుడు నేపాడెదన్ దేవా నాయందు వశియించుము ॥నా ప్రియ॥
3. లోకపు పాపములో నేపాపిగా జీవించితిని
   శుద్ధా హృదయమిచ్చావు దేవా నీయందే జీవించుటకై ॥నా ప్రియ॥
4. ఆపద దినములలో నా ప్రభువుని తలంచితిని
   దేవా నీదయతోడనే నాదా ఆశీర్వాదం నొందితిని ॥నా ప్రియ॥

## Song No.10

పల్లవి : నాకెన్నో మేలులు చేసితివి - నా ఆశలన్ని నెరవేర్చితివి
నను నీతిమంతునిగా చేసితివి - నీ సేవకునిగా ఇలమార్చితివి
ఎలా తీర్చుదును నీ రుణము - ఇంకెలా తీర్చుదును నీ రుణము
నా జీవిత మర్పింతు ప్రభువా ॥2॥

1. దుర్వ్యసనములలో పడిపోతిని - దుర్మానిగా తిరిగితిని
   దుమ్మును ధూళిని దోషుండనో ప్రభూ
   దురితము బాపి బల పరిచినావు ॥నాకెన్నో॥
2. నీదరి నేను చేరితిని - నీదయతో నన్ను కరుణించుము
   బోగభాగ్యాలు నేకోరలేదు
   నీ కృప నాకున్న అదియే చాలు ॥నాకెన్నో॥

## Song No.11

పల్లవి : నీటి వాగుల కొరకు దుప్పి ఆశించునట్లు
నీకొరకు నాప్రాణము దప్పిగొనుచున్నది
నాప్రాణమా నాసమస్తమా - ప్రభుని స్తుతియించుమా
నా యేసు చేసిన మేళ్ళను నీవు మరవకుమా ॥నాప్రాణ॥

1. పనికి రాని నన్ను నీవు పైకి లేపితివి
క్రీస్తనే బండపైన నన్ను నిలిపితివి ॥2॥
నా అడుగులు స్థిరపరచి బలము నిచ్చితివి
నీదు అడుగు జాడలనే వెంబడింతు ప్రభు
నె వెంబడింతు ప్రభు ॥నాప్రాణ॥
2. అంధకారపు లోయలలో నేను నడిచితినీ
ఏ అపాయము రాకుండా నన్ను నడిపితివీ ॥2॥
కంటి పాపగ నీవు నన్ను కాచితివీ
కన్న తండ్రివి నీవనీ నిన్నుకొలిచెదను
ఇలలో నిన్నే కొలిచెదను ॥నాప్రాణ॥
3. నీదు ఆత్మతో నిండుగా నన్ను నింపు ప్రభు
ఆత్మఫలములు దండిగా నీకై ఫలియింతును ॥2॥
నీవు చేసిన మేళ్ళను నేనెట్లు మరతు ప్రభు
నీ కొరకు నే సాక్షిగా ఇలలో జీవింతును
నే ఇలలో జీవింతును ॥నాప్రాణ॥

## Song No.12

పల్లవి : నాధనము నాఘనము ప్రభు యేసుదే నీ దశమ భాగము
నీయ వెనుదీతువా
1. ధరలోన ధనధాన్యముల నీయగా కరుణించికాపాడి రక్షింపగా
పరలోక నాదుండ నీకీయగా మరి యేసు కొరకీయ వెనుదీతువా
॥నా ధనము॥
2. పాడి పంటలు ప్రభువు నీకీయగా కూడుగుడ్డలు నీకు దయచేయగా
వేడంగ ప్రభుయేసు నామంబును గడవేల ప్రభుకీయనో క్రైస్తవా
॥నా ధనము॥
3. వెలుగు నీడలు గాలివర్షంబులు కలిగించే ప్రభు నీకు ఉచితంబుగా
వెలిగించ ధరపైన ప్రభునామము కలిమికొలది ప్రభునకర్పింపగా
॥నా ధనము॥
4. కలిగించె సకలంబు సమృద్ధిగా తొలగించె పలుబాధ భరితంబులు
బలియాయె నాపాపముల కేసువే చెలువంగ ప్రభుకీయ చింతింతువా
॥నా ధనము॥

## Song No.13

పల్లవి : నీ రూపము చాటు చేయకుము పరముననాకు చోటియ్యుము
నే నీచుడను ఘోరపాపినని నేనోప్పుకొందును నాదేవా
నన్ను మన్నించుమో నాదేవా ॥నీ రూప॥

1. నా పాపానికై సిలువమోసి నీవిలువైన రక్తాన్నిచిందించి
నా కొరకేగా మరణించావు నను కరుణించిశ్రమలో నీవు ॥నీరూప॥
2. నాకింకేలా ఈలోక సౌక్యం నాకుచూపించుమా మోక్షమార్గం
నాకింకేలా ఈ పాడు బ్రతుకు నరకాగ్నిలోన స్థావరమెందుకు ॥నీరూప॥
3. నా జీవితమర్పింతు ప్రభువా నీఆత్మతో నను నింపుదేవా
నీ సేవకొరకే నాజీవితంబు నీసాక్షిగా నన్ను వాడుకో ప్రభువా ॥నీరూప॥

## Song No.14

పల్లవి: నే సాగెద యేసునితో – నాజీవిత కాలమంతా
యేసుతో నడిచెద – యేసుతో గడిపెద
పరమున చేరెగ నేవెళ్ళెదా – హానోకు వలె సాగెదా ॥నేసాగెద॥
1. వెనుక శత్రువు వెంటాడినను – ముందు సముద్రము
ఎదురొచ్చినా మోషెవలె సాగెదా ॥నేసాగెద॥
2. లోకపు శ్రమలు నన్నెదిరించినా – కటినులు రాళ్ళతో హింసించినా
స్తెఫను వలె సాగెదా ॥నేసాగెద॥
3. తల్లిమరచిన తండ్రి విడచిన – బంధువులే నను
వెలివేసిన బలవంతుడితో సాగెద ॥నేసాగెద॥
4. బ్రతుకుట క్రీస్తే చావైతే మేలే – క్రీస్తుకు హతసాక్షిగా
మారెదా పౌలు వలె సాగెదా ॥నేసాగెద॥

## Song No.15

పల్లవి : నీవు చేసిన ఉపకారములకు నేనేమి చెల్లింతును
ఏడాది దూడలనా వేలాది పొట్టేళ్ళనా ॥నీవు॥
1. వేలాది నదులంతా – విస్తార తైలము నీకిచ్చినా చాలునా
గర్భఫలమైనా నా జ్యేష్ఠ పుత్రుని – నీకిచ్చిన చాలునా ॥నీవు॥
2. మరణ పాత్రుడునై యున్న నాకై – మరణించితివి సిలువలో
కరుణజూపి నీ జీవ మార్గాన నడిపించుమా యేసువా ॥నీవు॥
3. విరిగి నలిగిన బలియాగముగను – నాహృదయ మర్పింతును
రక్షణ పాత్రను చేబూని నిరతం – నిను వెంబడించెదనూ ॥నీవు॥

## Song No.16

అపరాధిని యేసయ్య – కృపజూపి బ్రోవుమయ్యా
నెపమెంచకయె నీ కృపలో – నపరాధములను క్షమించు ॥అప॥
1. సిలువకు నిను గొట్టితిని – తులువలతో జేరితిని
కలుషంబులను మోపితిని – దోషుండనేను ప్రభువా ॥అప॥

2. ప్రక్కలో బల్లెపుపోటు – గ్రక్కున పొడిచితి నేనే
మిక్కిలి బాధించితిని – మక్కువ జూపితివయ్యా ॥అప॥
3. ముళ్లతో కిరీటంబు – నల్లి నీ శిరమున నిడితి
నా వల్ల నేరమాయె – చల్లని దయగల తండ్రీ ॥అప॥
4. దాహంబు గనగా చేదు – చిరకను ద్రావనిడితి
ద్రోహుండనై జేసితిని – దేహంబుగాయంబులను ॥అప॥
5. ఘోరంబుగా మారితిని – నేరంబులను జేసితిని
క్రూరుండనై గొట్టితిని – ఘోరంపు పాపిని దేవా ॥అప॥
6. చిందితి రక్తము నాకై – పొందిన దెబ్బలచేత
నిందలు పెట్టితినయ్యా – సందేహమేలనయ్యా ॥అప॥
7. శిక్షకు పాత్రుడనయ్యా – రక్షణ దెచ్చితివయ్యా
అక్షయ భాగ్యమునియ్యా – మోక్షంబు జూపితివయ్యా ॥అప॥

## Song No.17

1. ఆశీరవంబు ల్మామీద – వర్షింపజేయు మీశ
యాశతో నమ్మియున్నాము – నీ సత్య వాగ్దత్తము
ఇమ్మహి మీద – క్రుమ్మరించుము దేవా
క్రమ్మర ప్రేమవర్షంబున్ – గ్రుమ్మరించుము దేవా
2. ఓ దేవ పంపింపవయ్యా – నీ దీవెన ధారలన్
మా దాహ మెల్లను బాపు – మాదుర్యమౌ వర్షమున్ ॥ఇమ్మహి॥
3. మా మీద కురియించు మీశ – ప్రేమ ప్రవాహంబులన్
సమస్త దేశంబుమీద – క్షామంబు పోనట్లుగన్ ॥ఇమ్మహి॥
4. ఈనాడె వర్షింపు మీశ – నీ నిండు దీవెనలన్
నీ నామమందున వేడీ – సన్నుతిం బ్రార్థింతుము ॥ఇమ్మహి॥

## Song No.18

1. అంత్య దినమందు దూత బూర నూదుచుండగా
నిత్యవాసరంబు తెల్లవారగా
రక్షణందుకొన్నవారి – పేళ్లు పిల్చుచుండగా
నేను కూడ చేరియుందునచ్చటన్
నేను కూడ చేరియుందున్ ॥3 సార్లు॥
నేను కూడ చేరియుందు నచ్చటన్
2. క్రీస్తునందు మృతులైన – వారి లేచి క్రీస్తుతో
పాలుపొందునట్టి యుదయుంబునన్

భక్తులార కూడిరండి - యంచు బిల్చుచుండగా
నేను కూడ చేరియుందు నచ్చుటన్

3. కాన యేసుసేవ ప్రత్యహంబు చేయుచుండి నే
క్రీస్తునద్భుతంపు ప్రేమ చాటుచు
కృపనొందు వారి పేళ్లు - యేసు పిల్చుచుండగా
నేను కూడ చేరియుందు నచ్చుటన్

## Song No.19

అన్నికాలంబుల నున్న యెహోవా నిన్నెన్నదరంబయో - కన్న తండ్రి
వన్నె కెక్కిన మోక్ష వాసాళి సన్నుతు లున్నతమై యుండ మున్నె నీకు ॥నన్ని॥

1. నిన్ను బ్రకటన సేయ నిఖిల లోకములను - బన్నుగ జేసిన -
బలుడవీవె - ఉన్న లోకంబుల - నుడుగక కరుణాసం -
పన్నతతో నేలు - ప్రభుడవీవె - అన్ని జీవుల నెరిగి -
యాహార మిచ్చుచు - నున్న సర్వజ్ఞుండవు నీవే - ఎన్న శక్యముగాక
ఉన్న లక్షణముల - సన్నుతించుటకు నే - జాలుదునా ॥నన్ని॥

2. పుట్టింప నీవంచు - బోషింప నీవంచు - గిట్టింపనీవంచు- గీర్తింతును-
వట్టి పనికి మాలి - నట్టి మానవలచే - పట్టిరక్షింప బా -
ధ్యుండ వంచు - దట్టమైన కృపను - దరిజేర్చ నాకిచ్చి - పట్టయి
నిలచియుండు - ప్రభుడవంచు = గట్టడచే గడ -
ముట్టుదనుక నా - పట్టుకొలది నిన్ను బ్రస్తుతింతు ॥నన్ని॥

3. కారుణ్య నిధి నీవు - కఠినాత్ముడను నేను - భూరిశుద్ధుడవీవు -
పాపి నేను-సార భాగ్యుడ వీవు - జగతిలో నాకన్న - దారిద్రుడే లేడు -
తరచిచూడ = సార సద్గుణముల - సంపన్నుడవు నీవు ఘోర దుర్గుణ సం -
చారి నేను = ఏ రీతి స్తుతియింతు - నేరీతి సేవింతు - నేర మెన్నక ప్రోవ -
నెర నమ్మితి ॥నన్ని॥

## Song No.20

ఈలాటిదా యేసు ప్రేమ - నన్ను = తూలనాడక తనదు
- జాలిజూపినదా ॥ఈలాటిదా॥

1. ఎనలేని పాపకూపమున-నేను-తనికి మినుకుచును నే - దరిగానకుడన్=
కనికరము బెంచి నాయందు-వేగగొని పోవ నా మేలు-కొరకిందు వచ్చె
॥ఈలాటిదా॥

2. పెనుగొన్న దుఃఖాబ్ధిలోన-నేను మునిగి కుములుచు నేడు-పునగుందు నపుడు
= నను నీచుడని త్రోయలేక తనదు-నెనరు నా కగుపరచి-
నీతి జూపించె ॥ఈలాటిదా॥

3. నెమ్మి రవ్వంతైన లేక–చింత క్రమ్మి పొగలుచు నుండగా నన్నుజూచి =
సమ్మతిని నను బ్రోవదలచి కరము జాచి నా–చేయిపట్టి చక్కగా బిలిచె
॥ఈలాటిదా॥
4. పనికి మాలిన వాడనైన – నేను కనపరచు నాదోష – కపట వర్తనము =
మనసు నుంచక తాప పడక యింత – ఘనమైన రక్షణమును నాకు జూపె
॥ఈలాటిదా॥
5. నా కోర్కె లెల్ల సమయములన్ – క్రిందిలోక వాంఛల భ్రమసి –
లొంగెడు వేళన్ = చేకూర్చి దృఢము చిత్తమునన్ – శుభము నా కొసగె
జీవింప – నా రక్షకుండు ॥ఈలాటిదా॥
6. శోధనలు నను జుట్టినపుడు – నీతి బోధ నా మనసులో –
బుట్టించి పెంచి = బాధలెల్లను బాపిమాపి – యిట్టి
యాదరణ జూపెనా యహహ యేమందు ॥ఈలాటిదా॥

## Song No.21

1. ఇమ్మానుయేలు రక్తము – ఇంపైన యూటగు
ఓ పాపి! యందు మున్గుము – పాపంబు పోవును

యేసుండు నాకు మారుగా – ఆ సిల్వ జావగా
శ్రీ యేసు రక్త మెప్పుడు – స్రవించు నాకుగా

2. ఆ యూట మున్గి దొంగయు – హా! శుద్ధుడాయెను
నేనట్టి పాపి నిప్పుడు – నేనందు మున్గుదు
3. నీ యొక్క పాప మట్టిదే – నిర్మూల మౌటకు
రక్షించు గొఱెపిల్ల! నీ – రక్తంబె చాలును
4. నా నాదు రక్తమందున – నేనమ్మియుండినన్
నా దేవుని నిండు ప్రేమ నేనిందు జూచెదన్
5. నా యాయుష్కాల మంతట – నా సంతసంబదే
నా క్రీస్తు యొక్క రొమ్మునన్ – నా గాన మిద్దియే

## Song No.22

1. ఆలయంలో ప్రవేశించండి అందరు స్వాగతం – సుస్వాగతం
యేసు నామంలో
మీ బ్రతుకులో పాపమా, కలతలా
మీ హృదయంలో బాధలా, కన్నీళ్ళా,
మీ కన్నీరంతా తుడిచివేయు రాజు యేసుకోసం ॥ఆలయం॥

1. దీక్ష స్వభావంతో త్యాగ స్వభావమై వెతికేవారికంతా
కనబడు దీపమై యేసురాజు మాటలే వినుట ధన్యము
వినుట వలన విశ్వాసం అధికమధికమై
ఆత్మలో దాహము తీరును రారండి
ఆనందం ...... ఆనందం..... హల్లేలూయా ॥ఆలయం॥
2. ప్రభు యేసు మాటలే పెదవిలో మాటలై
జీవ వృక్షంబుగా ఫలియించాలని పెదవితో
పలికెదం మంచి మాటలే హృదయమంత
యేసుప్రభుని జీవమాటలే నింపెదం నిండెదం కోరెదం పొందెదం
ఆనందం ...... ఆనందం.... హల్లెలూయా ॥ఆలయం॥

## Song No.23

ఆశ్చర్యమైన ప్రేమ - అక్షయమైన ప్రేమా
సత్యమై జీవమార్గము చూపిన ప్రేమా

సిలువ ప్రేమ కలువరి ప్రేమా
మారని ప్రేమ - నా కాపరి ప్రేమా

1. నన్ను ప్రేమించిన ప్రేమా - నన్ను నమ్మించిన ప్రేమా
నన్ను మన్నించిన ప్రేమా - ప్రేమా నేర్పించిన ప్రేమా
ఆశ్చర్యమైన ప్రేమా - శాశ్వతమైన ప్రేమా
2. నన్ను ప్రేమించిన ప్రేమా - నన్ను కదిలించిన ప్రేమా
నన్ను బ్రతికించిన ప్రేమా - ప్రేమ నేర్పించిన ప్రేమా
ఆశ్చర్యమైన ప్రేమా - దయచూపించు ప్రేమా
3. నన్ను ప్రేమించిన ప్రేమా - నన్ను ఓడించిన ప్రేమా
నన్ను గెలిపించిన ప్రేమా - ప్రేమ నేర్పించిన ప్రేమా
ఆశ్చర్యమైన ప్రేమా - దంబములేని ప్రేమా
4. నా యేసు ప్రేమే ప్రేమా - నన్ను ప్రేమించిన ప్రేమా
ఆ ప్రేమను ప్రేమించిన ప్రేమా- ప్రేమ నేర్పించిన ప్రేమా
ఆశ్చర్యమైన ప్రేమా - అవధులులేని ప్రేమా ॥సత్య॥

## Song No.24

ఆశ్యర్యమైన ప్రేమ - కల్వరిలోని ప్రేమ
మరణంకంటె - బలమైన ప్రేమ నన్ను జయించే నీ ప్రేమ

1. పరమును వీడిన ప్రేమ, ధరలో పాపిని వెతికిన ప్రేమ
నన్ను కరుణించి, ఆదరించి, సేదదీర్చి నిత్య జీవమిచ్చే ॥ఆశ్చర్య॥

2. పావని యేసుని ప్రేమ – సిలువలో పాపిని
మోసిన ప్రేమ – నాకై మరణించి, జీవమిచ్చి,
జయమిచ్చి, తన మహిమ నిచ్చే ॥ఆశ్చర్య॥
3. శ్రమలు సహించిన ప్రేమ – నాకై శాపము
నొర్చిన ప్రేమ – విడనాడని ప్రేమది
ఎన్నడు ఎడబాయదు ॥ఆశ్చర్య॥
4. నాస్థితి చూచిన ప్రేమ – నాపై జాలిని చూపిన
ప్రేమ – నాకై పరుగెత్తి, కౌగిలించి
ముద్దాడి, కన్నీటిని తుడిచే ॥ఆశ్చర్య॥

## Song No.25

ఇలపై ప్రభుయేసు – ఇమ్మానుయేలై జన్మించె ॥2॥
హల్లెలూయా మహిమ రాజు – లోకానికి వెలుగాయె – మనకోసం ॥ఇల॥

1. ఆ కాంతి పుంజములకు మన హృదయం వెలగాలి
ఆ క్రీస్తు ప్రేమతోనే మన బ్రతుకులు పండాలి
ఆ దైవ సుతుని నీడ మనకు గమ్యం కావాలి
ఆ ప్రేమ మధురిమలే మనమంతా చాటాలి ॥హల్లె॥
2. గొల్లలు జ్ఞానులు చేరి దైవ సుతుని కొలిచారు
బంగారు సాంబ్రాణి బోళములర్పించారు
నీ వేమి అర్పించి నీ క్రీస్తును కొలిచెదవు
నీ హృదయ మర్పించిన అది యేసుకు చాలన్నా ॥హల్లె॥
3. లోకాశలన్ని నిన్ను ఊరించిన భ్రమపడకు
వ్యాధి బాధలయందు శోధనలకు భయపడకు
నమ్మికతో ప్రార్థించిన యే కొదువయు లేదన్నా
ఆ నిరీక్షణతోనే పరమ పురికి చేరాలి ॥హల్లె॥

## Song No.26

ఉన్నావు దేవా యుగయుగములు – ఉన్నవాడ నీవే తరతరములు
ఉందునన్నావు సదాకాలము
యుగ సమాప్తి వరకు – మా తోడై నీడై ॥ఉన్నావు॥
1. మోషేకు తోడై ఉన్నవాడనీవే
నీ జనుల నడిసంద్రాన నడిపించినావే ॥2॥
అరణ్య యాత్రలో అద్భుతములు చేసితివే
ఆకాశమునుండి ఆహార మిచ్చితివే
బండ చీల్చి దాహము తీర్చిన అండవైన దేవుడ నీవే ॥ఉన్నావు॥

2. సింహాల బోనులో దానియేలుతో
ఆ అగ్నిగుండములో ఆబెద్నగోలతో ॥2॥
ఐగుప్తునందున యోసేపుకు తోడై
ఆశీర్వదించి అధిపతిగ చేసితివే
శ్రమలలో నాతోడై వుందునన్నావే ॥ఉన్నావు॥
3. కన్నీటి లోయలోకష్టాల కడలిలో
అద్దరికి చేర్చి నన్నాదు కొందువే ॥2॥
నా కన్న తండ్రివలె కన్నీరు తుడిచితివే
నీ కంటి పాపలా కాపాడు దేవుడవే
ఇమ్మానుయేలువై నీవు నాకున్నావే ॥ఉన్నావు॥

## Song No.27

ఇదిగో కలువరి సిలువ ప్రేమ
మరపురాని మధుర ప్రేమ – యేసు ప్రేమా
నా యేసు ప్రేమా, యేసు ప్రేమా శ్రీ యేసు ప్రేమా

1. ఏసుని సిలువకు పంపిన ప్రేమా
దోషిని కరుణతో పిలిచిన ప్రేమా
మరువజాలని ప్రేమా – నన్ను మరువని ప్రేమా ॥ఇదిగో॥
2. మహిమైశ్వర్యము బాపిన ప్రేమా
నా దోషములను మోసిన ప్రేమా
విడువజాలని ప్రేమా – నన్ను విడువని ప్రేమా ॥ఇదిగో॥
3. చెడిన నన్ను కడిగిన ప్రేమా
పడిన నన్ను లేపిన ప్రేమా
మరువలేని ప్రేమా – మారనీ యేసు ప్రేమా ॥ఇదిగో॥

## Song No.28

ఆరాధన ఆరాధన ఆరాధన ప్రభుకే ॥2॥
యేసు నా రాజు యేసు నా ప్రభువు
జీవము గల దేవుడు

స్తుతులతోను స్తోత్రాలతోను సుత్తించెద నిత్యము
ఆరాధన యేసుకే – సుత్తి ఆరాధన యేసుకే ॥2॥

1. సమాధానాధిపతి – సర్వలోక పూజ్యుడు
నిత్యుడైన మన తండ్రి – నిత్యమైన తన సుతుడు
పరిశుద్ధ ఆత్మ – త్రీయేక నామం
యుగయుగాలకు ఆరాధన ॥ఆరాధన॥

2. పాపికి ఆశ్రయుడు యేసు – రోగులకు వైద్యుడు
పరలోక మందుండి దిగివచ్చిన జీవము
ప్రభు శక్తి గలవాడు – ముక్తి నిచ్చువాడు
శ్రేష్టమైన ఉన్నత నామము ॥ఆరాధన॥

## Song No.29

అందమె రూపు దాల్చె – దైవ వాక్కునకే ॥2॥
ఇలలోన – స్త్రీలలోన సాటిలేని మేటియైన
కన్య మరియ గర్భమందు – బాలునిగ ఇల
జననమొందె – ఇదుగో శుభవార్త ॥ఇలలోన॥
ఇలలోన పాపభారం – తొలగింప
దైవసుతుడు – పరలోక ప్రభుని ఆజ్ఞ
నెరవేర సమయమాయె – ఇదిగో శుభవార్త ॥అందమె॥

## Song No.30

పల్లవి: యేసురాజుగా వచ్చుచున్నాడు
భూలోకమంతా తెలుసుకుంటారు
రవికోటితేజుడు రమ్యమైన దేవుడు ॥2॥
రారాజుగా వచ్చు చున్నాడు యేసు ॥2॥

1. మేఘాల మీద యేసు వచ్చుచున్నాడు
పరిశుద్ధులందరిని తీసుకు పోతాడు ॥2॥
లోకమంతా శ్రమకాల విడువబడుట బహుఘోరం ॥2॥ ॥యేసు॥
2. ఏడేళ్ళ పరిశుద్ధులకు విందౌ బోతుంది
ఏడేళ్ళ లోకము మీదకి శ్రమరాబోతుంది ॥2॥
ఈ సువార్త మూయబడున్ వాక్యమే కరువగును ॥2॥ ॥యేసు॥
3. వెయ్యేళ్ళ ఇలపై యేసురాజ్యమేలును
ఈ లోక రాజ్యాలన్నీ ఆయన ఏలును ॥2॥
నీతి శాంతి వర్ధిల్లున్ న్యాయమే కనబడును ॥2॥ ॥యేసు॥
4. ఈ లోక దేవతలన్నీ ఆయన ముందర
సాగిలపడి నమస్కరించున్ గడగడలాడును ॥2॥
వంగని మోకాళ్ళన్ని యేసయ్యా ఎదుట వంగిపోవును॥2॥ ॥యేసు॥
5. సోదరుడా మరువద్దు ఆయన రాకడ
కనిపెట్టి ప్రార్థన చేయుము సిద్ధముగా నుండి ॥2॥
రెప్పపాటులో మారాలి యేసయ్య చెంతకు చేరాలి ॥2॥ ॥యేసు॥

## Song No.31

పల్లవి: వివరింపగలనా నీ ప్రేమను
శాశ్వతమైనది నీ ప్రేమా
యేసయ్యా నీవు చూపించుప్రేమ
ఎన్నడు నను మరువదు ॥2॥

1. తల్లి ప్రేమ నీ ప్రేమకు
ఎన్నటెన్నటికి సరితూగదు ॥2॥
తల్లి ప్రేమ నన్ను మరచును ॥2॥
నీ ప్రేమ నన్ను మరువదు ॥వివరింప॥

2. మనుష్యుల చేత వెలివేయబడిన
నీవే నన్ను కోరు కుంటివా ॥2॥
నీ గుణములనే ప్రచురించుటకే ॥2॥
ఎన్నికలేని నన్ను ఎన్నుకొంటివా ॥వివరింప॥

3. ఆరోగ్యము ఆనందము
నాకుఇస్తున్న నా దేవుడవు ॥2॥
అనుక్షణము నన్ను కాపాడే ॥2॥
నీ ప్రేమ ఎంతో గొప్పదో ॥వివరింప॥

## Song No.32

పల్లవి: సమీపింపరాని తేజస్సులోనీవు – వశియించు వాడవయ్యా
మా సమీపమునకు దిగివచ్చినావు – నీ ప్రేమ వర్ణింప తరమా
అ॥ప॥ యేసయ్యా... నీ ప్రేమెంత బలమైనది
యేసయ్యా... నీ కృప యెంత విలువైనది

1. మితిలేని నీ ప్రేమ – గతిలేని ననుచూచి
నా స్థితి మార్చినది – నన్నే శృతిగా చేసినది ॥2॥
తులువకు విలువను ఒసగినది ॥2॥ ॥యేసయ్యా॥

2. ధరయందు నేనుండి – చెరయందు పడియుండ
పరమందు చూచితివే నన్నే నీదరి చేర్చితివే ॥2॥
ఖలునకు కరుణను ఒసగితివే ॥2॥ ॥యేసయ్యా॥

## Song No.33

పల్లవి: మరువలేను మరువలేను మరువలేనయ్యా
నీ ప్రేమ చరితం ఆ ఘోరమరణం
యేసయ్యా–యేసయ్యా–యేసయ్యా–దయామయ్యా ఓ.ఓ..ఓ... ॥2॥

1. బలిపశువుగనా పాపము కొరకై బలియైపోతివయా ॥2॥
నోరు తెరువక భారపు శిలువను బరియించి ఓర్చితివా
నాకై భారము మోసితివా ॥2॥
యేసయ్యా-యేసయ్యా-యేసయ్యా-దయామయ్యా ఓ.ఓ..ఓ.... ॥2॥
॥మరువలేను॥

2. పంచగాయమలలో కారుతున్న రుధిరం నినుముంచివేసెనయ్యా ॥2॥
దోషరహితుడా హేతువులేక నిను ద్వేషించిరయ్యా
పగపట్టి చంపిరయ్యా ॥2॥
యేసయ్యా-యేసయ్యా-యేసయ్యా-దయామయ్యా ఓ.ఓ..ఓ... ॥2॥
॥మరువలేను॥

3. ఏ దరికానక తిరిగిన నన్ను నీదరి చేర్చితివే ॥2॥
మార్గము నీవై సత్యము నీవై జీవము నీవైతివే
నా సర్వము నీవైతివే ॥2॥
యేసయ్యా-యేసయ్యా-యేసయ్యా- ప్రేమామయ్యా ఓ.ఓ..ఓ... ॥2॥
॥మరులేను॥

## Song No.34

పల్లవి: సర్వోన్నతుడా నీవేనాకు – ఆశ్రయదుర్గము
ఎవరులేరు – నాకు ఇలలో
ఆదరణ నీవేగా – ఆనందం నీవేగా ॥2॥

1. నీ దినములన్నిట ఎవ్వరు నీయెదుట
నిలువ లేరని యెహోషువాతో ॥2॥
వాగ్దానము చేసినావు
వాగ్ధాన భూమిలో చెర్చినావు ॥2॥ ॥సర్వోన్న॥

2. నిందలపాలై నిత్యనిబంధన
నీతో చేసిన – దానియేలుకు ॥2॥
సింహాసన మిచ్చినావు
సింహాల నోళ్ళను మూసినావు ॥2॥ ॥సర్వోన్న॥

3. నీతి కిరీటం దర్శనముగా
దర్శించిన పరిశుద్ధ పౌలుకు ॥2॥
విశ్వాసము కాచినావు
జయ జీవితము నిచ్చినావు ॥2॥ ॥సర్వోన్న॥

## Song No.35

పల్లవి: జాలిగల దైవమా యేసయ్యా
మనసార స్తుతింతును స్తోత్రింతున్ ॥2॥

అ॥ప॥ నీవు దేవుడవు సర్వశక్తుడవు ॥2॥
నీ జాలికి హద్దులు లేవు
నీ ప్రేమకు కొలతలు లేవు ॥2॥
అవి అనుదినము కొత్తగా నుండున్ ॥2॥

1. నిజముగా మాయొక్క – పాపములన్ మోసికొని
దుఃఖములన్ బరియించితివే ॥2॥
అయ్యా! దుఖములన్ బరియించితివే ॥2॥ ॥నీవు దేవుడవు॥

2. మా కొరకు సమాదానం – ఇచ్చుటకై దండనంత
నీపైనే పడినే ప్రభూ ॥2॥
అయ్యా! నీపైనే పడినే ప్రభు ॥2॥ ॥నీవు దేవుడవు॥

3. మాదు అతిక్రమములచే
గాయపడి నలిగివివే
గాయములచే స్వస్థమైతివి ॥2॥
అయ్యా! నీదు గాయములచే స్వస్థమైతిమి ॥నీవు దేవుడు॥

## Song No.36

పల్లవి: ఆనందయాత్ర ఇది ఆత్మీయయాత్ర
యేసుతో నూతన యెరుషలేము యాత్ర

1. యేసుని రక్తము పాపముల నుండి విడిపించెను ॥2॥
వేయినోళ్ళతో స్తుతించినను తీర్చలేము ఆ ఋణమును ॥2॥ ॥ఆనంద॥

2. రాత్రియు పగలును పాదములకు రాయి తగులకుండ
మనకు పరిచర్య చేయుట కొరకై
దేవదూతలు మనకుండగా ॥ఆనంద॥

3. కృతజ్ఞత లేనివారు వేలకొలదిగా కూలినను
కృపావాక్యమునకు సాక్షులమై
కృపవెంబడి కృప పొందెదము ॥ఆనంద॥

4. ఆనందం ఆనందం యేసుని చూచే క్షణం ఆసన్నం
ఆత్మనంద బరితులమై
ఆగమన కాంక్షతో సాగెదం ॥ఆనంద॥

**Song No.37**

పల్లవి: ఏ పాటివాడను దేవా
ఏ యోగ్యత లేనివాడను
నిన్ను ఘన పరచటకు
నేనేపాటివాడను నా యేసయ్యా ॥2॥

1. నిందలు హింసలు చెలరేగినావేళ
సుడిగాలివలె ఎగసినా గడియలో... ॥॥2॥
ఆయినను నన్ను విడువక ॥2॥
నీ చేతిలో నన్ను స్థిర పరచితివే ॥2॥ ॥ఏ పాటివాడను॥

2. శ్రమలు కన్నీరు దరిచేరినవేళ
తుఫానువోలె సమీపించెను ॥2॥
యెహోవా నిస్సివై జయధ్వజముగా ॥2॥
నాయందు నిలిచి నను నడిపించితివే ॥2॥ ॥ఏ పాటివాడను॥

**Song No.38**

కృపామయుడా – నీలోన
నివశింపజేసినందు నా
ఇదిగో నా స్తుతుల సింహాసం – నీలో

1. ఏ అపాయము నా గుడారము సమీపింపనియ్యక
నా మార్గములన్నిటిలో నీవే
నా ఆశ్రయమైనందున ॥2॥ ॥కృపా॥

2. చీకటి నుండి వెలుగులోనికి
నన్ను పిలిచిన తేజోమయా
రాజవంశములలో – యాజకత్వము చేసెదను ॥2॥ ॥కృపా॥

3. నీలో నిలచి ఆత్మఫలములు
ఫలించుట కొరకు
నాపైనా నిండుగా – ఆత్మ వర్షము కుమ్మరించు ॥కృపా॥

4. ఏ యోగ్యతా లేని నాకు
జీవ కిరీట మిచ్చుటకు
నీ కృప నను వీడక శాశ్వత కృపగా మారెను ॥కృపా॥

**Song No.39**

పల్లవి: నిష్కల్మష నిష్కల్మష క్రీస్తు యేసురాజా
దీనులకై దిగివచ్చిన నీతి సూర్యుడా
జగద్రక్షకుడ నీవు జగమేలువాడవు
జగదీశ పరమేశా పాపులపాలిట దేవా

1. నశియించిన పాపులను వెదకి రక్షించావు
పాపభారమంత తీసి ధన్యులుగా చేశావు ॥2॥
విలువలేని నా బ్రతుకును విలువైనదిగా చేసి
విలువైన నీరుధిరం శిలువలో కార్చావు ॥2॥ ॥నిశ్కల్మష॥
2. సిలువలో నా కొరకై శిక్షననుభవించావు
విలువైన నీ ప్రాణం నాకొరకు కర్పించావు ॥2॥
మరణమున్ జయించినావు మరల తిరిగివస్తావని
ఎదురు చూచుచున్నాను మహిమ మేఘమెక్కాలని ॥2॥ ॥నిశ్కల్మష॥

## Song No.40

పల్లవి: ప్రేమించే యేసయ్యా – నీవుంటే చాలయ్యా ॥2॥
ఎవరున్నా లేకున్నా జీవించగలనయ్యా ॥2॥
జీవము నీవే ॥2॥ నా ప్రాణము నీవే – నా ప్రాణమునీవే ॥2॥
1. కలుషాలు కడిగితివయ్యా – కన్నీరు తుడిచితివయ్యా ॥2॥
కలనైనా మరువలేని – విలువైన ప్రేమను చూపి ॥2॥
నా మంచి కోరిన వాడా నన్నెంతో చేసినవాడా ॥2॥
ఏమిచ్చి నీ ఋణము నే తీర్చగలను ॥2॥ ॥ప్రేమించే॥
2. ఎందుకింత ప్రేమ నాపై ఏమున్నది నాలో నీకై ॥2॥
దూతల కందని సేవ దూళినైన నాకిచ్చినావా ॥2॥
జ్ఞానుల మనుకున్నవారు – అతిశయించి – అలజడిరేప ॥2॥
దీనుడనగు నాకు కృప చూసినావా ॥2॥ ॥ప్రేమించే॥

## Song No.41

ఓ మానవా నీ మనస్సు మీద అదికారం ఎవరికిచ్చావు?
క్రీస్తుకా మరి సాతానుకా .... ॥2॥
1. సృష్టికర్త నిన్నుచేసి జీవాన్ని ఊదాడు – జీవించమన్నాడు
సృష్టికర్త క్రీస్తు నీకు – సృష్టినప్పగించాడు
అనుభవించమన్నాడు – ఆశీర్వదించాడు ॥2॥
సాతాను మాటవిని సృష్టిని కోల్పోయావు ॥2॥ ॥ఓ మానవా॥
2. సాతానుకు మనసిస్తే త్రాగుబోతువవుతావు – తిరుగుబోతువవుతావు
సాతానికి మనసిస్తే-వ్యభిచారివి అవుతావు – దొంగవు నీవు అవుతావు ॥2॥
జీవించలేక నీవు జీవం కోల్పోతావు ॥2॥ ॥ఓ మానవా॥
3. క్రీస్తుకు నీవు మనసిస్తే మనిషిగ మారిపోతావు-నూతన సృష్టివవుతావు
క్రీస్తుకు నీవు మనసిస్తే దైవ పుత్రుడవవుతావు-నిత్యజీవంపొందుతావు ॥2॥
నరకానికి వెళ్లకుండా పరలోకం వెళతావు ॥ఓ మానవా॥

## Song No.42

పల్లవి: నాతో మాట్లాడు ప్రభువా
నీవే మాట్లాడుమయ్యా ॥2॥
నీవు పలికితే నాకు మేలయ్యా ॥2॥
నీ దర్శనమే నాకు చాలయ్యా ॥2॥

1. నీ వాక్యమే నన్ను బ్రతికించేది
నా బాధలలో నెమ్మది నిచ్చేది ॥2॥
నీవు పలికితే నాకు మేలయ్యా
నీ ధర్శనమే నాకు చాలయ్యా ॥2॥ ॥నాతో మాట్లాడు॥

2. నీ వాక్యమే స్వస్థత కలిగించేది
నా బాధలలో ఆదరణ నిచ్చేది ॥2॥
నీవు పలికితే నాకు మేలయా
నీ దర్శనమే నాకు చాలయ్యా ॥2॥ ॥నాతో మాట్లాడు॥

3. నీ వాక్యమే నన్ను నడిపించేది
నా మార్గములో వెలుతురునిచ్చేది ॥2॥
నీవు పలికితే నాకుమేలయ్యా
నీ దర్శనమే నాకు చాలయ్యా ॥2॥ ॥నాతో మాట్లాడు॥

## Song No.43

పల్లవి: నీ కృప చాలును దేవా
నీ కృప చాలును దేవా
అనుక్షణం నీ ఆదరణ నాకు చాలయ్యా ॥2॥

1. నిందలు మోపి నను వెలివేసిన విడువలేదయ్యా ॥2॥
వేదనలో నీ ప్రేమ చూపి ఆదరించితివే-ఆనందమిచ్చితివే ॥2॥ ॥నీకృప॥

2. శ్రమలపాలై కృంగిన వేళలలో మరువలేదయ్యా ॥2॥
శోధనలో నా చేయి పట్టి నన్ను నడిపితివే-నీ దరిచేర్చితివే ॥2॥ ॥ నీకృప॥

## Song No.44

పల్లవి: అత్యున్నత సింహాసనముపై
ఆశీనుడవైన నా దేవా ॥2॥
అత్యంత ప్రేమ స్వరూపివి నీవు
ఆరాధింతును నిన్నే ॥2॥

అ॥ప॥ ఆహాహా ..... హల్లెలూయా
ఆహాహా.... ..హల్లెలూయా ॥2॥
ఆ..... ఆ..... ఆ...... ఆమేన్

1. ఆశ్చర్యకరుడా స్తోత్రం
ఆలోచన కర్తా స్తోత్రం ॥2॥
బలమైన దేవా నిత్యుడగు తండ్రి
సామాధాన అధిపతి స్తోత్రం ॥2॥ ॥ఆహాహా.. హల్లెలూయా॥

2. కృపా సత్య సపంపూర్ణుడా స్తోత్రం
కృపతో రక్షించితివి స్తోత్రం ॥2॥
నీ రక్త మిచ్చి విమోచించినావే
నా రక్షణ కర్తా స్తోత్రం ॥2॥ ॥ ఆహాహా... హల్లెలూయా॥

3. స్తుతులపై ఆసీనుడా స్తోత్రం
సంపూర్ణుడా నీకే స్తోత్రం
మా ప్రార్థనలను ఆలకించువాడా
మా ప్రధాన యాజకుడా స్తోత్రం ॥2॥ ॥ఆహాహా... హల్లెలూయా॥

## Song No.45

ఇశ్రాయేలు కాపరీ ... నీకు స్తోత్రం
నా కాపరి నీకు స్తోత్రం
ఆ....... ఆ.......

పల్లవి: ఇనాళ్ళుతోడుగా మాతోనడిచావు
ఇమ్మానుయేలుగా వెన్నటినిలిచావు
ఇశ్రాయేలు కాపరి నీకు స్తోత్రము
నిన్నే అనుసరింతుము జీవితాంతము

1. ఘనులైన వారె గతియించగా
ధనమున్నవారె మరణించగా
ఎన్నతగని వారమైన మమ్ము కనికరించావు
మా దినములు పొడిగించి సజీవులుగా ఉంచావు ॥ఇశ్రాయేలు॥

2. మా కంట కన్నీరు జారకుండగా
ఏ కీడు మా దరికి చేరకుండగా ॥2॥
కంటిరెప్పలాగ కాచి బద్రపరచియున్నావు
దుష్టుల ఆలోచనలు బంగపరచియున్నావు ॥2॥ ॥ఇశ్రాయేలు॥

3. ఈ లోకయాత్రలో సాక్షులుగా నీ రాజ్యవ్యాప్తిలో పాత్రలుగా ॥2॥
ఎట్టియోగ్యతా లేని మమ్ము ఎన్నుకున్నావు
నీదు ఆత్మశక్తితో నింపి నడుపుచున్నావు ॥2॥ ॥ఇశ్రాయేలు॥

## Song No.46

పల్లవి: లెక్క పెట్టలేనయ్యా నీవు నాకు చేసిన
మేలులను మేలులను లెక్కపెట్టలేనయ్యా ॥2॥

అ॥ప॥ వందనాలు యేసు వందనాలు
స్తోత్రాలు యేసు స్తోత్రాలు ॥2॥
హల్లెలూయా ఆమెన్ హల్లెలూయా ॥2॥

1. ఘోరపాపినై నేనుండగా
సేదతీర్చావు నన్ను చేర్చుకొన్నావు ॥2॥
నీ బిడ్డగా మార్చుకున్నావు
సొంత బిడ్డగా చేర్చుకున్నావు ॥2॥ ॥వందనాలు॥

2. ఒంటరి నయ్యా ఓదార్పులేదయ్యా
నీ ఆత్మచేత నన్ను ఆదరించయ్యా ॥2॥
నా ప్రాణాత్మ శరీరమును
నీ మందిరముగా మార్చుయేసయ్యా ॥2॥ ॥వందనాలు॥

## Song No.47

పల్లవి: కరుణామయుడా పరలోకరాజా
నిత్యనివాసీ నిర్మల హృదయుడా

అ॥ప॥ నీకే స్తోత్రములు నీకే స్తోత్రములు
నీకే స్తోత్రములు దేవా నీకే స్తోత్రములు యేసయ్యా ॥2॥

1. గడిచిన దినములన్ని కాపాడినావు
కృపాక్షేమములే నా వెంటనుంచావు ॥2॥
విడువక నాయడల కృప చూపినావు ॥2॥
విడువను యేసయ్యా మరువను నీ ప్రేమ ॥2॥ ॥నీకే॥

2. శోధనలెన్నో నా చుట్టు క్రమ్మిన
వేదనలెన్నో కలిగిన వేళలో ॥2॥
సహించే శక్తి నాకిచ్చినావు ॥2॥
నీ సేవలో నన్ను నడిపించినావు ॥2॥ ॥నీకే॥

3. నూతన యుగములోన నన్ను నిలిపినావు
నూతన ఆత్మతో నన్ను నింపుదేవా ॥2॥
నిత్యము సేవలో పౌలువలె పరుగెత్తి ॥2॥
ప్రాణము పోయేవరకు ప్రకటింతునీ ప్రేమ ॥2॥ ॥నీకే॥

## Song No.48

పల్లవి: కృపలను తలంచుచూ ॥2॥
ఆయుష్కాల మంతా ప్రభుని
కృతజ్ఞతతో స్తుతింతిన్ ॥2॥

1. కన్నీటి లోయలలో – నే కృంగిన వేళలలో ॥2॥
నింగిని చీల్చి వర్షము పంపి
నింపెను నా హృదయం – యేసు ॥2॥ ॥నీ కృప॥
2. రూపింపబడుచున్న – యే ఆయుధముండిననూ ॥2॥
నాకు విరోధమై వర్ధిల్లదుయని
చెప్పిన మాట సత్యం – యేసు ॥2॥ ॥నీ కృప॥
3. సర్వోన్నతుడైనా నా దేవునితో చేరి ॥2॥
సతతము తనకృప వెల్లడి చేయ
శుద్ధులతో నిల్పెను – యిహలో ॥2॥ ॥నీ కృప॥
4. హల్లెలూయా ఆమెన్.... హో... నాకెంతో ఆనందమే ॥2॥
సియోన్ నివాసము నాకెంతో ఆనందం
ఆనంద మానందమే – ఆమెన్ ॥2॥ ॥నీ కృప॥

## Song No.49

పల్లవి: జీవిత మంటే మాటలుకాదు చెల్లెమ్మా
ఇవి మనిషి మనిషిని నమ్మే రోజులు కావమ్మా

1. నమ్ముకున్నాడు యోసేపు అమ్ముకున్నారు అన్నలు
నమ్ముకున్నాడు యేశావు మోసగించాడు యాకోబు ॥2॥
ఈ అన్నల నమ్మేకంటే ॥2॥
అన్న యేసుని నమ్ముకో – రాజ్యము నీది ఏలుకో
పరలోకం నీదే ఏలుకో ॥2॥ ॥జీవిత॥
2. నమ్ముకున్నాడు యేసయ్యా అమ్ముకున్నాడు శిష్యుడు
పాపుల కొరకై వచ్చాడమ్మా ప్రాణాలే తీశారమ్మా ॥2॥
ఈ మనుషులలోనే ॥2॥
మమతలు లేవు మంచితనానికి రోజులు లేవు
సమయం నీకు లేదమ్మా ఇక త్వరపడి యేసుని చేరమ్మ ॥జీవిత॥
3. నమ్మకమైనవాడు ఉన్నాడు మనదేవుడు
నమ్మదగినవాడు వస్తాడు త్వరలోనే ॥2॥
యేసుని రాకకు ముందే ॥2॥
మారు మనస్సు పొందుమా
ప్రభుని చెంతకు చేరుమా – రక్షణ భాగ్యము పొందుమా ॥2॥ ॥జీవిత॥

**Song No.50**

పల్లవి: జైజై యేసురాజ ॥6॥
ఎల్లపుడు నిన్ను స్తుతియింతును ॥2॥

1. పరమున వీడి భువికి వచ్చినావు
మానవుడిగా మా మధ్య ఉన్నావు ॥2॥
పాపిని రక్షించావు పాపము తొలగించావు
అందుకనే నిన్ను స్తుతియింతును ॥2॥ ॥జైజై యేసు॥

2. ఎవరు రక్తమును చిందించ లేదు
ఎవరు మా కొరకు ప్రాణమియ్యలేదు ॥2॥
రక్తము చిందించావు – ప్రాణము బలిచేశావు
మరణమును నీవు గెలిచినావయ్యా–
మరణపు ముల్లు విరిచినా వయ్యా ॥2॥ ॥జైజై యేసు॥

3. గెరసీను దేశము వెళ్ళినావయ్యా
సమాధి ఒక వ్యక్తి తిరుగుచుండెను ॥2॥
సేనా దయ్యముపట్టి – మిక్కిలి బాధనొందెను
దయ్యమును నీవు వదలించావు –
అద్భుతము అచ్చట చేశావయ్యా ॥2॥ ॥జైజై యేసు॥

**Song No.51**

పల్లవి: కృప కనికరముల నీడలోన
వాత్సల్య బాహుళ్యముతో
మహోన్నతుడా నీ మాటులో మమ్ముదాచితివే
మా తండ్రివై మా అండవై మమ్ముకాచితివే ॥2॥

అ॥ప॥ ఏ రీతి నిన్ను స్తుతింతున్
నీకేమి చెల్లింతున్
స్తుతిమహిమా – స్తుతిఘనతా నిరతం నీకే ప్రభూ

1. మా యడల నీవు ఎంతైన నమ్మదగినవాడవు దేవా
మాపై నీ మధుర ప్రేమ అనుదినం నూతనం ॥2॥
నీ గుప్పిలి విప్పి మా కోరికలన్ తృప్తి పరచిన దైవమా
నీ కరముల చుపి మా కన్నీరు తుడచిన తండ్రివి నీవేగా ॥ఏ రీతి॥

2. అబ్రాహాము ఇస్సాకులదేవా ఆశీర్వదించువాడా
మా కొసగిన నీ వాగ్దానములన్ నెరవేర్చి దీవించువాడా ॥2॥
మా సహాయకుడ యాకోబు దేవా మా ఆశలు తీర్చువాడా
మా రక్షణ నిరీక్షణా నీయందే కదా దేవా ॥ఏ రీతి॥

## Song No.52

పల్లవి: శుభవేళ మీకు శుభవేళ – ఇల మాకు సంతోషము
కళ్యాన గడియలలో – ప్రభుయేసు దీవెనలు ॥2॥
శుభవేళ మీకు శుభవేళ

1. కానాలో పెళ్ళివిందు – అలరారే ప్రభు కృపలో
......లబందం ఫలియించె రసగజమై ॥2॥
మీ జంట వెయ్యేళ్ళ పంటై శోబిల్లు నవవరమై ॥2॥ ॥శుభవేళ॥

2. ప్రమాభి మానదునులై మెలగాలి ఒక హృదిగా
రాగానుబంధు లతలై – ఎదగండి ఒక జతగా ॥2॥
మీలోనే వర్ధిల్లు సిరులు కనరాని సంపదగా ॥2॥ ॥శుభవేళ॥

3. రారాజు యేసువేచె – పరిశుద్ధ కన్యకకై
మురిపించె మీ చిన్న స్నేహం – ఆదర్శ సంఘముగా ॥2॥
వెలగొంది కలకాలమిలలో పొందండి దీవెనలు ॥2॥ ॥శుభవేళ॥

## Song No.53

పల్లవి: ఎంత మధురము యేసుని ప్రేమ
ఎంత మధురము నా యేసుని ప్రేమ ॥2॥
ప్రేమా ప్రేమా ప్రేమా ప్రేమా ॥2॥

అ॥ప॥ బంధము తెంచెను బ్రతికించెను నన్ను

1. అంధకార బంధము నన్నావరించగా
అంధుడనై యేసయ్యను ఎరుగకుంటిని ॥బంధము॥

2. రక్షించువారు లేక పక్షినైతిని
భక్షకుడు బాణము గురిపెట్టియుండెను ॥బంధము॥

3. ఎన్నో పాపములు చేసి మూట గడితిని
ఏన్నో మోసాలు చేసి దోషినైతిని ॥బంధము॥

4. కుష్ఠుబ్రతుకులో నేను కృంగియుండగా
భ్రష్ఠుడనైనా నన్ను బ్రతికించెనుగా ॥బంధము॥

## Song No.54

శ్లోకం: పరలోక నామం పరిశుద్ధనామం
త్రియేక నామం జగదైక నామం
కలుషము బాపిన కలువరి నామం
శిలువలో రక్తము కార్చిన త్యాగం ॥2॥

పల్లవి: ఎంత మంచివాడవయ్యా యేసయ్యా
నన్ను ఎంత ఆదరించినావా మెసయ్యా
ఓ..... మంచి గొఱ్ఱెల మేపు కాపరివి
నేనెంచలేనిద నీదయానిధి .... ॥2॥ ॥ఎంత॥

1. కొండలలో లోయలలో ఒంటరినై నేనుండగా
బండలలో ఎండలలో సొమ్మసిల్లి నేసోలగా ॥2॥
కాచితివి నీ కన్నుల జూచి
బ్రోచితివి నా ముళ్ళను తీసి ॥2॥
మృధువైన హస్తాలతో నన్ను తాకిన ॥2॥ ॥ఎంత॥

2. గాయముతో భారముతో చీకటిలో నేనడవగా
శోకముతో శోధనలో వ్యాకులతతో నుండగా ॥2॥
చాచితివి నీ చల్లని చేయి
చూపితివి నీ వెలుగుల దారి ॥2॥
ఉదయించు నీ కాంతి కిరణాల రూపమై ॥2॥ ॥ఎంత॥

## Song No.55

ఎంత దీనాతి దీనమో ఓ యేసయ్యా ॥2॥
నీ జనన మెంత దయనీయమో
తలచుకుంటె నా గుండె తడబడి
కరిగి కరిగి నీరగుచున్నది

1. నీ సృష్టిలో ఈ లోకమే నీవు మాకు ఇచ్చినా సత్రమయ్యా ॥2॥
ఆ సత్రములో ఓ యేసయ్యా నీకు స్థలమే దొరకలేదయ్యా ॥2॥ ॥ఎంత॥

2. నిండు చూలాలు మరియమ్మ తల్లి నడువలేక సుడివడి పోయేనయ్యా ॥2॥
దిక్కుతోచక ఓయేసయ్యా పశువులపాకలో ప్రసవించెనయ్యా ॥2॥ ॥ఎంత॥

3. చల్లగాలిలో చాటులేక నలుమూలలా చలిపుట్టెనయ్యా ॥2॥
పసికందువై ఓయేసయ్యా తల్లి ఒడిలో ఒదిగినావయ్యా ॥2॥ ॥ఎంత॥

## Song No.56

పల్లవి: ఎంత మంచి దేవుడవయ్యా యేసయ్యా
చింతలన్ని తీరెనయ్యా నిన్ను చేరా
నా చింతలన్ని తీరెనయ్యా నిన్నుచేరా

1. సంతోషం ఎక్కడ ఉందని
సమాధానం ఎచ్చట నాకు దొరికేనని ॥2॥
జగమంతా వెతికాను జనులందరినడిగాను
చివరి కది నీలోనే కనుగొన్నాను ॥2॥ ॥ఎంత॥

2. ప్రేమనేది ఎక్కడ ఉందని
క్షేమమనేది ఎచ్చట నాకు దొరికేనని ॥2॥
బంధువలలో వెతికాను స్నేహితులను అడిగాను
చివరి కది నీలోనే కనుగొన్నాను ॥2॥ ॥ఎంత॥

3. సత్యమనేది ఎక్కడ ఉందని
నిత్యజీవమనేది ఎచ్చటనాకు దొరికేనని ॥2॥
ఎందరినో మ్రొక్కాను ఏమేమో చేశాను
చివరికది నిలోనే కనుగొన్నాను ॥2॥ ॥ఎంత॥

## Song No.57

పల్లవి: ఎంతకాలం యేసుని త్రోసివేతువునీవు
మోసపోయి మోక్షమునకు దూరమోదువు ॥2॥
అయ్యయో ఆరని అగ్నిలో అలమటింతువా
తీరని తీర్పును తప్పించుకొందువా ॥2॥

1. వేద వాక్యమును ఎరిగినా
వేషదారునిగా నీవు తిరిగినా ॥2॥
వేశ్యలకైన మోక్ష రాజ్యమున్నది
వేషదారులకు నిత్య నరకము ॥2॥ ॥ఎంతకాలం॥

2. మనుషులు విమర్శనా చేతువా
నిన్ను నీవే విమర్శ చేసుకొనవా ॥2॥
నీకంటిలో దూలముండగా
ఇతరుల కంటిలో నలుసునెంతువా ॥2॥ ॥ఎంతకాలం॥

3. ఎదురు ఆడుతున్న తన ప్రజలవైపున
దినమంతయు తన చేతులు చాపుచుండెను ॥2॥
ఆయన చేతుల నిన్ను చేసేను
ఆయనకు నీ హృదయ మియ్యవా ॥2॥ ॥ఎంతకాలం॥

4. చర్మ మనుష్యులు ఏమి విత్తుచుందురో
తనపంటతానే తప్పకుండ కోయును ॥2॥
ఎంత మాత్రము తప్పిపోదని
తీర్పుతప్ప వల్ల పడదు సోదరా ॥2॥ ॥ఎంతకాలం॥

## Song No.58

పల్లవి: ఏమని వర్ణింతును నీమహిమను
ఏరీతి వివరింతును నీఘనతను
వెనోళ్ళ పొగడినా ఎన్నేళ్ళు పాడినా
నిను కొనియాడను నాతరమా ....

1. ఏడు నక్షత్రములు చేతబట్టినవాడా
వాడియైన ఖడ్గం నోటకలిగినావాడా ॥2॥
సువర్ణద్వీప స్థంబముల మధ్య ॥2॥
సంచరించుచున్న పరిశుద్ధుడా .... ॥ఏమని॥

2. మొదటివాడా కడపటవాడా
మృతుడై మరలా బ్రతికినవాడా ॥2॥
మరణము యొక్క తాళపు చెవులు ॥2॥
స్వాధీన మందున స్తుతిపాత్రుడా ॥ఏమని॥

3. ఆమెన్ అనువాడా సత్యస్వరూపుడా
అగ్నిజ్వాలలవంటి కన్నులు గలవాడా ॥2॥
విస్తార జలముల ధ్వనిని పోలిన ॥2॥
కంఠస్వరమును కలిగిన దేవుడా ... ॥ఏమని॥

## Song No.59

పల్లవి: ఏమని పాడెదనయ్యా నీజననము యేసయ్యా ॥2॥
ఎక్కడ స్థలములేదా జనియింపగ నీకయ్యా

1. నక్కలన్ని నివశింపగా బొరియలున్నవయ్యా
ఆకాశపక్షులకు గూళ్ళున్నవయ్యా ॥2॥
మనుషకుమారికెక్కడ స్థలమన్నది లేదయ్యా ॥2॥
పశువులపాకలో జన్మించినావు మెసయ్యగా ॥ఏమని పాడెద॥

2. తల్లియైన మరియమ్మకు పరశుతిని వైతివయ్యా
ఆ పరము వీడి నీవే ఇలనరుడివైతివయ్యా ॥2॥
నవమాసాలె నిన్ను మోసి మరియమ్మ నిన్ను కనెను ॥2॥
పశువుల పాకలో పవళించినావు ఉయ్యాలలో ॥ఏమని పాడెద॥

## Song No.60

పల్లవి: జుంటి తేనే దారలకన్నా నీదు వాక్యం మధురము
పాపినైన నన్ను నీదు ధరికి చేర్చె వాక్యము ॥2॥

1. హానీకరుడన్ దూషకుడను ఘోరమైన పాపిని ॥2॥
నీ సువార్త నన్ను మార్చగా మనిషినైతి నేనిల ॥2॥ ॥జుంటి॥

2. వేలకొలది వెండియున్న బండెడంత బంగారమున్నా ॥2॥
మధురమైన నీదువాక్యం మేలుచేయునో ప్రభు ॥2॥ ॥జుంటి॥

3. నమ్మదగినది వ్యాకంనీది – నమ్మదగిన వాడవు ॥2॥
నీతిగల నీవాక్యమే నా – నోటపాట పాడెద ॥2॥ ॥జుంటి॥

## Song No.61

పల్లవి: నీ కిష్టమైన సేవకునిగా ఉండగోరెదా
ఏ కష్టనష్టమొచ్చినా – బరించి తీరెదా ॥2॥

1. సేవలో నిచిత్తమును ఎరుగనైతిని
నా కిష్టమైన సేవనే – చేయుచుంటిని ॥2॥
సేవలోని ఆనందము – అనుభవింపక
లేవలేని స్థితిలో దిగజారిపోతినే ॥2॥
ఇకనైనా లోబడి నీ చిత్తము నెరిగి
శేష జీవితము నీలో గడిపెద దేవా ॥2॥ ॥నీ కిష్టమైన॥

2. వాక్య పరిచర్యలో – ఘనుడననుకొని
పులువురి పొగడ్తలకు మోసపోతిని ॥2॥
పరిశుద్ధాత్మ దేవునికే స్థానమియ్యక
ఫలితమేమి పొందక నిష్ఫలుడనైతిని ॥2॥
ఇకనైనా ఆత్మ దేవుని అనుసరించుచూ
శేష జీవితము నిలో గడిపెద దేవా ॥2॥ ॥నీ కిష్టమైన॥

3. కొంచెమె తన సమయమని – దుష్టుడెరిగెనె
నీకివ్వబడిన సమయము నీ నెరుగనైతిని ॥2॥
తరుణమున్న సేవా సమయములను విడచి
ఆత్మల సంపాదనలో – శూన్యమైతిని ॥2॥
సమయమనక అసమయమనక సేవ చేయుచూ
శేషజీవితమును నీలో గడిపెద దేవా ॥2॥ ॥నీ కిష్టమైన॥

## Song No.62

పల్లవి: నాపేరే తెలియని ప్రజలు ఎందరో ఉన్నారు
నా ప్రేమను వారికి ప్రకటింపన్ కొందరే వున్నారు ॥2॥
ఎవరైనా ... మీలో ఎవరైనా ... ఎవరైనా
మీలో .. ఒకరైనా వెళతారా నా ప్రేమను చెబుతారా ॥2॥

1. నేను నమ్మిన వారిలో కొందరు మోసం చేశారు
వెళతానని చెప్పి వెనుకకు తిరిగారు! ఎవరై.... ॥నా పేరే॥
2. వెళ్ళగలిగితే మీరు తప్పక వెళ్ళండి
వెళ్ళలేక పోతే వెళ్ళేవారిని పపండి! ఎవరైనా... ॥నా పేరే॥
3. రక్షణ పొందని ప్రజలు లక్షల కొలదిగా ఉన్నారు
మారుమూల గ్రామములో ఊరివెలుపల వీధులలో! ఎవరైనా.. ॥నా పేరే॥

## Song No.63

పల్లవి: ధన్యుడు – ధన్యుడు – ధన్యుడు
యేసయ్యను నమ్మువాడు ధన్యుడు ॥2॥

1. మనుషుల మీద – ఆధారపడక
మనుషుల మమతపై – మనస్సుంచుకొనక ॥2॥
మాయమగు ఈ లోకమునే నమ్మక
యేసయ్యను నమ్మువాడు ధన్యుడు ॥2॥ ॥ధన్యుడు॥
2. ఆస్తిని చూచి – అతిశయము చెందక
హంగునుచూచి అర్భటించక ॥2॥
ఆత్మలో కపటము లేక
యేసయ్యను నమ్మువాడు ధన్యుడు ॥2॥ ॥ధన్యుడు॥
3. ప్రభువైన యేసుని వెంబడించుచు
ప్రభుని సేవలో సాగిపోవుచు
ప్రభుని నామం భజయించుకొనుచూ
యేసయ్యను నమ్మువాడు ధన్యుడు ॥2॥ ॥ధన్యుడు॥

## Song No.64

పల్లవి: నా యేసురాజ్యం అందమైన రాజ్యం
అందులో నేను నివశింతును
ఆ......ఆ.... ఆ.... ఆ... ఆ.... ఆ......
సూర్యచంద్రులు అక్కరలేని రాజ్యం
ప్రభుక్రీస్తే వెలుగై యున్న రాజ్యం ॥2॥ ॥నా యేసు॥

1. చర్చి అవినీతియే ఉండని రాజ్యం
ఆకలి దప్పికలు లేని నిత్యరాజ్యం ॥2॥
ఇక కరువు కష్టం లేని వ్యాధి బాధ లేని రాజ్యం
ఇక లంచం మోసం మోహం, ద్వేషం లేని రాజ్యం ॥2॥ ॥నా యేసు॥
2. హల్లెలూయ స్తుతులున్న రాజ్యం
యేసే సర్వాధిపతియైన సత్యరాజ్యం ॥2॥
ప్రేమ శాంతి సమాధానం నిత్యం ఉన్న రాజ్యం
నీతి న్యాయం ధర్మం సంతోషం ఉన్న రాజ్యం ॥2॥ ॥నా యేసు॥

## Song No.65

పల్లవి: నా యేసు నాతో ఉండ
నాకు బయము లేదులే
నా రక్షణ కర్తతో నేనానందింతును ॥2॥
అ॥ప॥ బలవంతుడా నా బలమా
బహుప్రియుడా నా ధైర్యమా ॥2॥
1. సింహాల బోనైనా సంతోషముగ వెళ్ళి
సజీవ సాక్షిగా - నేను బయట కొచ్చెద ॥2॥ ॥బలవంతు॥
2. రోషాగ్ని గుండమైన నన్ను కాల్చలేవులే
నా యేసునాలో ఉండ నేను కదలిపోనులే ॥2॥ ॥బలవంతు॥
3. నలుబది యేళ్ళయినా చెప్పువారు తెగిపోలేదు
యేసయ్య తోడుంటే వస్త్రాలు మాయలేదు ॥2॥ ॥బలవంతు॥
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా ॥2॥

## Song No.66

పల్లవి: నా చిన్న దోనెలో ఉన్నావు యేసయ్యా
నీవున్న దోనెలో నాకన్నీ నీవేనయ్యా ॥2॥
1. గాలి తుఫానొచ్చినా - ఆటుపోటులు ఎదురైనా ॥2॥
ఆలలే చెలరేగినా - ఆగిపోదు నా పయనం ॥2॥
2. చీకటి చుట్టేసినా - సైతాను వలవేసినా
సుడిగుండాల చిక్కెనా ॥2॥
సాగిపోవు నా పయనం ॥2॥
3. వధకు తెచ్చిన గొర్రియలా
నిన్ను మోసే గాడిదలా ॥2॥
హోసన్న పాటలతో చేరిపోవు నీతీరం ॥2॥

## Song No.67

పల్లవి: ఓ శిలువదారి – ఓ త్యాగశీలి
కలువరిగిరి శిలువపై తులువలకై
బలియైన దేవ నీకు స్తోత్రముల్ ॥2॥

1. భారమైన శిలువను నీ వీపున మోపి
కొండలులోయలు ముళ్ళత్రోవలో నడిపిస్తే ॥2॥
కారింది రక్తం – పాపముల క్షమకోసం
పారింది అబలల కన్నీటి ప్రవాహం ॥2॥ ॥ఓ శిలువదారి॥

2. కాళ్ళు చేతులందున సీలలునాటి
హింసించి బాధించి రోదన కలిగించినా ॥2॥
తండ్రీ వీరేమి చేయుచున్నారో
వీరెరుగరు వీరిని మన్నించుమన్నావు ॥2॥ ॥ఓ శిలువదారి॥

## Song No.68

పల్లవి: ఒకసారి కనవా శిలువలో యేసు ప్రేమను
ఒకసారి వినవా కలువరి నాథుని స్వరము
ఆ.... ఆ..... ఆ.... ఆ..... ఆ.... ॥2॥

1. సర్వసృష్టికి కర్త ఆయనే
పరలోక మహిమకురాజాయనే ॥2॥
దీనుడై నీ కొరకు దిగివచ్చెను
దివ్య సింహాసము తాను వీడెను ॥2॥ ॥ఒకసారి॥

2. శిలువపై నలిగెను ప్రభు తనువే
విలువైన రక్తమున చిందించెను ॥2॥
ఆ రక్తము కడుగును ప్రతి పాపమును
నిత్యాగ్ని నుండి విడిపించెను ॥2॥ ॥ఒకసారి॥

3. పాపులకు స్నేహితుడు ఆయనే
సర్వలోకానికి రక్షకుడు ఆయనే ॥2॥
బలియాగము చేయగ అరుదెంచెను
బహు ప్రియముగ అర్పించె తన దేహమును ॥2॥ ॥ఒకసారి॥

## Song No.69

పల్లవి: పరిశుద్ధ – పరిశుద్ధ – పరిశుద్ధ ప్రభువా
వరదూతలైన నిన్ – వర్ణింపగలరా ॥పరిశుద్ధ॥

1. పరిశుద్ధ జనకుడ – పరమాత్మరూపుడా
నిరుపమ బలబుద్ధి – నీతి ప్రభావా ॥పరిశుద్ధ॥

2. పరిశుద్ధ తనయుడా నరరూపదారుడా
నరులను రక్షించు కరుణా సముద్రా ||పరిశుద్ధ||
3. పరిశుద్ధ మగునాత్మ - వరము లిడునాత్మ
పరమానంద ప్రేమ - భక్తులకిడుమా ||పరిశుద్ధ||
4. జనకా కుమారాత్మలను నేక దేవా
ఘన మహిమ చెల్లును - దనరా నిత్యముగా ||పరిశుద్ధ||

## Song No.70

పల్లవి: భజన చేయుచు భక్తపాలక ప్రస్తుతింతునీ నామమును
వృజనములపై జయమునిచ్చిన విజయుడా నిను వేడుకొందు ||భజన||
1. దివ్యపదవిని విడచి నీవు దీనుడవై పుట్టినావు
భవ్యమైన భోదలెన్నో బాగుగా ధర నేర్పినావు ||భజన||
2. నరులగావను పరమునుండి - ధరకు నీవు వచ్చినావు
పరుడనైన నా కొరకు నీ ప్రాణము నర్పించినావు ||భజన||
3. చెడినవాడ నైన నన్ను - జేరదీసి బ్రోచినావు
పడిన నాదు గోతి నుండి పైకి లేవనెత్తినావు ||భజన||
4. ఎంత ప్రేమ ఎంత దయ యెంత కృప యేసయ్యనీకు
ఇంతయని వర్ణింపనిలలో - నెవనికిది సాధ్యంబు కాదు ||భజన||

## Song No.71

పల్లవి: పరదేశీ - ఎటు చూసినా ఎడారులే
ఎందుపోయినా ఎండమావులే
ఏనాటికయినా ఈ కాయము మాయమగుటే ఖాయము
ఏనాటికైనా యేసయ్యాను చెరుకొనుటే న్యాయము
1. కట్టుకున్న భార్య నీపై కుప్పలా కూలినా
కన్నబిడ్డల కన్నీరు ఏరులై పారినా
అన్నదమ్ములే నీకై కలవరించినా అలమటించినా
బంధువులంతా బ్రతిమాలినా ఆత్మీయులే అడ్డగించినా ||ఏనాటి||
2. ఫ్యాక్టరీలు ఉన్నా మోటారు కారులెన్ని ఉన్నా
పోలాలెన్ని ఉన్నా ఇళ్ళస్థలాలెన్ని వున్నా
అందగాడివైనా, ఆటగాడివైనా అందని మాటకారివైన
సిపాయివైనా కసాయివైనా బికారివైన ఏకాకివైన ||ఏనాటి||
3. తెల్లవాడివైన తెలిసిన నల్లవాడివైన
నాయకత్వమున్న ఎంతటి ప్రేమతత్వమున్న
విద్యావేత్తయినా తత్వవేత్తయినా ఎంతటి శాస్త్రవేత్తవయిన
దీయిష్టువైనా ఎథిష్టువయినా మార్క్సిస్టువయినా కోపిష్టివయినా ||ఏనాటి||

## Song No.72

పల్లవి: మన్నించుమయ్య అపరాధములను కరుణించుమయ్యా అపరాధిని

1. ఓపలేని పాపములను చేసినాను దేవా
శాపమునకు పాత్రుడనై - చావకుండ నేను ॥2॥
బ్రతికించుమయ్యా- ఆత్మ మరణ మంట కుండ
కుడి పార్శ్వమందు చేరి - స్తుతి యాగ మర్పింప ॥మన్నించు॥

2. పరలోకవాసము ప్రతి ఆత్మ పాశము
ప్రతిప్రాణి భువిలో చచ్చి మొలకెత్తునటులా ॥2॥
అపవాది క్రియలను లొంగి మోసమెందకుండా
ప్రభు యేసు నామమందు ఫలములందు చున్నా ॥మన్నించు॥

3. ఇసులోక ఇల్లుకట్టి వెలసినానుదేవ
గాలిలోన దీపమెట్టి పిలిచినాను దేవా
వానవచ్చి వరదలు వచ్చి కూల ద్రోసే నాదు ఇల్లు
ఇహలోకమే ఇల్లనుకొని భ్రమసినాను దేవా ॥మన్నించు॥

4. బండమీద ఇల్లు కట్టి వెలసినాను దేవా
బండలోన జీవజలము మరచినాను దేవా
బండలోన నీరు త్రాగి బ్రతికినారు నీదు ప్రియులు
బండంటే ఏమౌకాదు ప్రభువైన యేసుక్రీస్తు ॥మన్నించు॥

## Song No.73

శ్లోకం: పరలోక పురము ప్రభుక్రీస్తు వసించు నగరము
ప్రభావ మహిమలు ప్రస్తుతింతురు దూత గణములు
మహిమా - మహిమాన్విత రూపునకు
మహిమా, మన క్రీస్తు రాజుకు

పల్లవి: పరలోక పురమును చేరుటకు ఇదియే సమయము
పట్టణ ప్రాకారము వర్ణింప శక్యము కానిది
సర్వాధికారియగు క్రీస్తుడు తానే రాజ్యము యేలును
రాగతాళ ధ్వని వాయిద్యములతో గానస్తోత్ర స్వరమండలములతో॥2॥
మ్రోగుడు తాళములతో దూత గణములతో ॥2॥
ఆ పరిశుద్ధునితో ఆ పరిశుద్ధునితో ॥2॥

1. గొర్రెపిల్లయే కాపరిగా ఉండును
జీవ జలములు యొద్దకు మము నడుపును
ఆకలి ఇక ఉండదు దాహము అసలుండదు ॥2॥
జీవ వృక్షఫలములు భుజియింప నిత్తును ॥2॥

2. చర్రిధవళ వర్ణుడు సింహాసనం యేలును
రత్నవర్ణుడి రారాజుగా ఉండును ॥2॥
సూర్యుడు ఇక ఉండడు చంద్రుడు అసలుండదు
దివ్యతేజుడు మన ప్రభువు మనకుండును ॥2॥
సుద్ద సువర్ణవివిధ రత్నముల తోడ సూర్యకాంతపు వైడూర్యమ్ముల
తోడ, సునీయము, సువర్ణము, పద్మారాగము పన్నెండు రత్నములు
యమున, కెంపు, పచ్చ, స్పటిక
స్తుతి గణమహిమ నగరము ॥2॥
పన్నెండు గుమ్మములు, బంగారు వీధులలో ॥2॥
ఆ పరిశుద్ధునితో ఆ పరిశుద్ధునితో ॥2॥ ॥పరలోక॥

## Song No.74

పల్లవి: ప్రభువా నిను నమ్మితిని – నీవే నా నిరీక్షణ
నీవే నా ఆశ్రమము – నా కెవరున్నారని నా అన్నవారు
నీవే నా స్వరము నీవే నాజీవము ॥ప్రభువా॥

1. తల్లి గర్భములో రూపింపక మునుపే – నన్నెరిగిన దేవుడవు నీవు
నిను ఎరుగక తిరిగిన నన్ను – వెదకి వెంటాడి రక్షించినావు
నా అడుగులు స్థిరపరిచి – నీ బండపై నను నిలిపి
నీ రూపులో నను మార్చు దేవా ॥ప్రభువా॥

2. శ్రమలు సుడిగాలులై నన్ను చుట్టముట్టినను – నా తోడై ఉన్నవాడ నీవు
సాతానే నాకు ఎదురు వచ్చినను – నీ కంచెలో నను దాచు కొంటివే
ప్రళయమే ప్రవహించిన బయమొందక నిలిచెదను
నీ కృపలో నే సాగి వెళ్ళెదను ॥ప్రభువా॥

## Song No.75

ప్రార్థన వినెడి పావనుడా – ప్రార్థన మాకు నేర్పుమయా ॥ప్రార్థన॥

1. శ్రేష్ఠమైన భావము గూర్చి – శిష్య బృందమునకు నేర్పితివి – పరముడ నిన్ను
– ప్రణుతించెదము – పరలోక ప్రార్థన నేర్పుమయ్యా ॥ప్రార్థన॥
2. పరమ దేవుడవని తెలిసి – కరములెత్తి జంటగ మోడ్చి – శిరమును వంచి
సరిగను వేడిన – సుంకరి ప్రార్థన నేర్పుమయ్యా ॥ప్రార్థన॥
3. దినదినంబు చేసిన సేవ – దైవ చిత్తముకు సరిపోవ – దీనుడవయ్యా–
దిటముగ కొండను – చేసిన ప్రార్థన నేర్పుమయ్యా ॥ప్రార్థన॥
4. శత్రుమూక నిను చుట్టుకొని – సిలువపైని నిను జంపగను – శాంతముతో నీ
– శత్రుల బ్రోవగ – సలిపిన ప్రార్థన నేర్పుమయ్యా ॥ప్రార్థన॥

## Song No.76

పల్లవి: ఏమని వివరింతు నీ ప్రేమ – ఏమని వర్ణింతు నీ మహిమ

అ.ప: హల్లెలూయా – ఆమెన్ హల్లేలూయ
యేసయ్యా – యేసయ్యా

1. యేసు జననమే వసంతము యేసులో వేదాంతము ॥2॥
   వేదాంతము – వసంతము॥2॥ ॥హల్లె॥
2. యేసు మరణమే నిశాంతమూ – యేసులో ప్రశాంతము ॥2॥
   ప్రశాంతము – నిశాంతము ॥2॥ హల్లె॥
3. కలువరి యాగమె లోక కళ్యాణమూ
   సిలువ రుధిరమే పాప పరిహారము
   పరిహారము – కళ్యాణము ॥హల్లె॥
4. పునరుద్ధానమే ముక్తికి సోపానము
   పశ్చాత్తాపమే భక్తికి శ్రీకారము
   శ్రీకారము – సోపానము ॥2॥ ॥హల్లె॥

## Song No.77

పల్లవి: ఏ రీతి స్తుతియింతునో – ఏ రీతి సేవింతునో
నేరములెంచనివాడా – నాదు నజరేయుడా
తీరము దాటినవాడా – నాదు గలలీయుడా
నా ప్రాణనాధుండా – నీదు ప్రాణమిచ్చితివి
నేను నీ వాడనో యేసువా ॥ఏ రీతి॥

1. వెదకి నన్ను ఇల చేర్చితివి – వెంబడింపగ పిలచితివి
   రోత బ్రతుకును మార్చితివి – నీదు సుతునిగా చేసితివి ॥నా ప్రాణ॥
2. మహిమ నగరిని విడచితివి – మంటి దేహము దాల్చితివి
   సకల సంపద విడచితివి – సేవకునిగా మారితివి ॥నా ప్రాణ॥
3. ఇంత ప్రేమకు కారణము – ఎరుగనైతిని నా ప్రభువా
   ఎన్న తరమా నీ ప్రేమా – సన్నుతించుచు పాడెదను ॥నా ప్రాణ॥

## Song No.78

పల్లవి: ఎంతో సుందరుడు నా యేసు స్వామి
పాపినైనా నా కొరకు సొగసులేక స్వరూపములేక
పాపశాప ఫలముపొంది
శిలువమ్రానుపై మరణించినావా

1. పలువిధాల పడిపోతినయ్యా పాప జగతియందునా
   పాపరహిత పరమపావన
   పాపిని నను బ్రోవరావా ॥ఎంతో॥

2. చరి ఎంత ఘోరపాపినైన దాపుజేరి రమ్మనటంచు
కరముచాచి పిలిచి రమ్మని
కరుణ కృపా సాగరా ॥ఎంతో॥
3. సర్వ పాప పరిహారముకై సకలమును విడిచినావు
దైవ యజ్ఞమును గాంచిన సర్వలోక రక్షకా ॥2॥ ॥ఎంతో॥

## Song No.79

ఏ పాపమెరుగని – యో పావనమూర్తి – పాపవిమోచకుండ– నాపాలి
దైవమా నాపాపములుకొఱ–కీపాట్లు నొందినావా ॥ఏ పాప॥
1. ముళ్ళతోఁగిరీట –మల్లి నీ శిరముపై – జల్లాటమున మొత్తిరా – ముళ్ళపోట్లకు
శిరము – తల్లడిల్లగ సొమ్మ– సిల్లిపోతివ రక్షకా ॥ఏపాప॥
2. కలువరి గిరి దనుక – సిలువ మోయలేక – కలువరము నొందినావా –
సిలువ నీతో మోయ–తులువలు వేఱొకని–దోడుగా నిచ్చినారా ॥ఏపాప॥
3. చెడుగు యూదులు బెట్టు – పడరాని పాట్లకు – సుడివడి నడిచినావా –
కడకు కల్వరిగిరి – కడకేగి సిల్వను – గ్రక్కున దించినావా ॥ఏ పాప॥
4. ఆ కాలకర్ములు – భీకరంబుగ నిన్ను ఆ కొయ్యపైనుంచిరా – నీకాలు సేతులు
ఆ కొయ్యకే సూది – మేకులతో గ్రుచ్చినారా ॥ఏ పాప॥
5. పలువిధంబుల శ్రమలు – చెలరేగ దండ్రికి – నెలుగెత్తి మొఱలిడితివా
సిలువపై బలుమాఱు – కలుగుచుండెడి బాధ– వలన దాహము నాయెనా
॥ఏ పాప॥
6. బల్లిదుండగ బంటు – బల్లెమున నీ ప్రక్క – జల్లిబడ బొడిచినాడా
ఉల్లోలములవలె – నల్ల నీరుబుకంగ – జల్లారెగద కోపము ॥ఏ పాప॥
7. కటాకటా పాప సం– కటము బాపుటకింత – పటుబాధనొందినావా
ఎటువంటి దీప్రేమ –యెటువంటి దీ శాంత– మెటుల వర్ణింతు స్వామి
॥ఏ పాప॥

## Song No.80

పల్లవి: ఓ యేసు నీ ప్రేమ ఎంతో మహనీయము
ఆకాశతార పర్వత సముద్రముల కన్న గొప్పది
1. ఆగమ్య ఆనందమే – హృదయము నిండెను
ప్రభుని కార్యములు గంభీరమైనవి ప్రతి
ఉదయ సాయింత్రములు స్తుతికి యోగ్యములు ॥ఓ యేసు॥
2. సంకట సమయములో సాగలేకున్నాను – దయచూపు
నా మీద అని నేను మొరపెట్టగా – వింటినంటివి
నా మొర్రకుముందె – తోడనుందునంటివీ ॥ఓ యేసు॥

3. చరి మరణాంధకారపు – లోయనే సంచరించిన
నిరంతరమేసు – నాదు కాపరియై – కరములిచ్చి
నన్ను గాయుచు నడుపు– కరుణగల ప్రభువు ॥ఓ యేసు॥
4. కొదువలెన్నియున్న – భయపడ నేనిపుడు – పచ్చిక
బయలులో పరుండ జేయును – భోజన జలములతో
తృప్తి పరచుచు – నాతో నుండు నేను ॥ఓ యేసు॥
5. దేవుని గృహములో – సదా స్తుతించెదను – సంపూర్ణ
హృదయముతో సదా భజించెదను – స్తుతి ప్రశంసలకు
యోగ్యుడేసు – హల్లెలూయా ఆమెన్ ॥ఓ యేసు॥

## Song No.81

పల్లవి: గీతం గీతం జయజయ గీతం చేయితట్టి పాడెదను
అ.ప : యేసురాజులేచెను హల్లెలూయా జయమార్భటించదము
1. చూడు సమాధిని మూసినరాయి దొరలింపబడెను – అందు
వేసిన ముద్ర, కావలినిచ్చెను నా – దైవ సుతునిముందు ॥గీతం॥
2. వలదు వలదు యేడువవలదు – వెళ్ళుడి గలిలయకు – తాను
చెప్పిన విదముగ తిరిగి లేచెను – పరుగిడి ప్రకటించుడి ॥గీతం॥
3. అన్న – కయపవారల సభయు అదురుచు పరుగిడిరి – ఇంక
దూతగణముల ధ్వనిని వినుచు – వణకుచు భయపడిరి ॥గీతం॥
4. గుమ్మముల్ తెరచి చక్కగ నడువుడి – జయవీరుడు రాగా
మీ మేళతాళ వాద్యముల్ – బూరలెత్తి ధ్వనించుడి ॥గీతం॥

## Song No.82

పల్లవి: కలువరి సిలువలో కార్చిన నీ రుదిరం
కటినాత్ముడను కరుణించు ప్రభువా
సురూపమైనను సొగసైనలేక
కురూపిగా మారిన ప్రభువా! ॥కలువరి॥

1. నా అతిక్రమములే నినుగాయపరచే –నాదోషములే నిను నలుగగొట్టె
నీవు పొందిన దెబ్బలచేత స్వస్థత నేను పొందితి ప్రభువా ॥కలువరి॥
2. దుర్మార్గుడును, దుష్టుడనైతి – నీ కాళ్ళు చేతులలో చీలలు నాటితి
నీ ప్రక్కలో బల్లెము పొడిచితి
తలపై ముండ్ల కిరీటము గ్రుచ్చితి ॥కలువరి॥
3. మందిరమే నా హృదయము నీకు
నీ దాసుడును నా యజమానుడవు

చర్ణి సి చిత్తము నెరవేర్చుటయే
నా కానందం హల్లెలూయ పాడెద ॥కలువరి॥

## Song No.83

గాఢాంద కారములో – నేను తిరిగినను
నేనేల భయపడదు – నా తోడు నీవుండగా

1. ఎన్నెన్నో ఆపదలు నన్ను చుట్టినను
నిన్ను తలచగనే నన్ను విడనాడు
అన్ని కాలముల ఉన్న దేవుడవు
ఎన్న రానివయ్యా నీకున్న సుగుణములు ॥గాఢాంద॥

2. నాకున్న మనుజలెల్ల నన్ను విడచినను
నాదేవా ఎపుడైనా నన్ను విడచితివా
నా హృదయ కమలముల నాదేవా స్తుతియింతు
నీ పాద కమలముల నా దేవా కొలిచెదను ॥గాఢాంద॥

3. ఎన్నో శోధనలు నాకు కలిగినను
నాకున్న విశ్వాసం నేను విడువనుగా
నా ప్రభువా నాదేవా నన్ను మరువకుము
నా జీవిత కాలమంతా నీ సేవ చేసెదను ॥గాఢాంద॥

## Song No.84

పల్లవి: ఎందుకో నన్నింతగా నీవు – ప్రేమించితివో దేవా
అందుకో నా దీన స్తుతిపాత్ర హల్లెలూయ ఏసయ్యా ॥ఎందుకో॥

1. నా పాపము బాప – నరరూపివైనావు
నా శాపము మాప నలిగి వ్రేలాడితివి
నాకు చాలిన దేవుడవు నీవే నా స్థానములో నీవే ॥హల్లె॥

2. నీ రూపము నాలో నిర్మించియున్నావు
నీ పోలికలోనే నివశించుచున్నాను
నీవు నన్ను ఎన్నుకొంటివి – నీ కొఱకే నీ కృపలో ॥హల్లె॥

3. నా శ్రమలు సహించి నా ఆశ్రయమైనావు
నా వ్యధలు భరించి – నన్నాదుకొన్నావు
నన్ను నీలో చూసుకొన్నావు – నను దాచియుంచావు ॥హల్లె॥

4. నీ సన్నిధి నాలో – నా సర్వమును నీలో
నీ సంపద నాలో – నా సంతసము నీలో
నీవు నేను ఏకమగువరకు – నను విడువనంటివే ॥హల్లె॥

5. చర్చి నా మనవులు ముందే నీ మనస్సులో నెరవేరున్
నా మనుగడ ముందే నీ గ్రంథములో నుండెన్
ఏమి అద్భుత ప్రేమ సంకల్పం నేనేమి చెల్లింతున్ ॥హల్లె॥

## Song No.85

పల్లవి: ఎన్ని తలచినా – ఏది అడిగినా జరిగేది నీ చిత్తమే
ప్రభువా – జరిగేది నీ చిత్తమే – నీవాక్కుకై వేచియుంటిని
నా ప్రార్థన ఆలకించుమా ప్రభువా

1. నీ తోడులేక, నీ ప్రేమలేక ఇలలోన ఏ ప్రాణీ బ్రతుకలేదు
అడవి పువ్వులే, నీ ప్రేమ పొందగా
నా ప్రార్థన ఆలకించుమా – ప్రభువా ॥ఎన్ని॥

2. నా యింటి దీపం, నీవేయని తెలిసి
నా హృదయం నీ కొరకు పదిలపరిచితీ ఆరిపోయిన
నా వెలుగు దీపము వెలిగించుము నీ ప్రేమతో ప్రభువా ॥ఎన్ని॥

3. ఆపదలు నన్ను వెన్నంటియున్న
నా కాపరి నీవై నన్నాదుకొంటివి లోకమంతయు
నన్ను విడిచినా నీ నుండి వేరుజేయవు ప్రభువా ॥ఎన్ని॥

## Song No.86

పల్లవి: యెహోవా నా దుర్గము యేసయ్య నా గానము
ఆయనే నా రక్షణ ఆయనే నా ఆధారము
నేనాయన నాశ్రయించెదను సజీవుడనై స్తుతియించెదన్ ॥యెహోవా॥

1. శ్రమలు దుఃఖం కలిగినప్పుడు నాతో నడిచిన
దేవుడు మరణవేదన వుండినప్పుడు నాతోవున్న
దేవుడు – రాజుల నమ్ముటకంటే – నరులను నమ్ముటకంటే
నిన్నాశ్రయించుట మేలు నీ కృపయే చాలును నాకు ॥యెహోవా॥

2. జలములలోనే దాటినప్పుడు అవిపొర్లి పారలేదు
అగ్ని మధ్యన నడిచినప్పుడు జ్వాలలు ననుకాల్చలేదు
అడివిలో త్రోవను చూపి ఎడారిలో నీళ్ళను చేసిన
మహిమ గల దేవుడు నమ్మదగిన దేవుడు ॥యెహోవా॥

## Song No.87

పల్లవి: దేవరనీ – దీవెనలు – ధారాళముగను వీరలపై
బాగుగ వేగమె దిగనిమ్ము – పావన యేసుని ద్వారగను ॥దేవర॥

1. దంపతులు దండిగనీ – ధాత్రిలో వెలయుచు సంపదలన్
సొంపుగ నింపుగ పెంపగుచు – సహింపున వీరు సుఖించుటకై ॥దేవ॥

2. ఈ కవను నీకరుణన్ – ఆ కరువరకును లోకములో
శోకము లేకయె యేకముగా – బ్రాకటముగను జేకొనుము ॥దేవ॥
3. ఇప్పుగిది నెప్పుడును – గొప్పగు ప్రేమతో నొప్పుచు – దా
మొప్పిన చొప్పున దప్పకను – మెప్పుగబ్రతుకగ బంపుకృపన్ ॥దేవ॥
4. సాధులుగన్ జేయుటకై – శోధనలచే నీవు శోధింపగా
కదలక వదలక ముదమున నీ పాదము దాపున బాదుకోనన్ ॥దేవ॥
5. మెండుగ భూమండలపు – గండములలో వీరుండగను
తంద్రిగ దండిగనండ నుండి – వెండియువానిని ఖండించవే ॥దేవ॥
6. ఇద్దర వీద్దరను – శుద్ధులై నిన్ను సేవించుటకై
శ్రద్ధతో బుద్ధిగ సిద్ధపడన్ – దిద్దుము నీ ప్రియబిడ్డలగన్ ॥దేవ॥
7. వాసిగ నీ దాసులము – చేసిన యా–మొఅల్ దీసికొని
మా సకలేశ్వర నీ సుతుడౌ – యేసుని పేరిట బ్రోవు ఆమేన్ ॥దేవ॥

## Song No.88

పల్లవి: తంబుర సితారతో – మా ప్రభుని ఆరాధించెదమూ ॥2॥
తన నివాసముగా మము సృష్టించినా – నాధుని పొగడెదము ॥2॥
స్థుతి గానము చేసెదము ॥2॥

1. పాపము నుండి చీకటినుండి – ఆశ్చర్యకరమగు – వెలుగులో నడిపి
తన ఆలయముగా చేసిన ప్రభుకు
స్థుతి మహిమా ఘనత సీయోనులో అర్పించెదనిపుడు ॥తంబుర॥
2. ఆది ఆదాము మరణా శాసనము – మా శరీరమునే – ఎలుచుండగా
అమరుడవై ప్రభు – భువికేతెంచి – మరణపుముల్లు విరచి
మరణమునే గెలిచినా మా ప్రభువా ॥తంబుర॥
3. ఆత్మీయ ఇంటికి క్రీస్తుపునాది – సజీవమైన రాళ్ళై ప్రజలు
ఆత్మీయ గృహముకు ప్రభువే శిల్పి
ఆద్యంత రహితుడై నడుపునూ మోక్షపురికి మమ్ము ॥తంబుర॥

## Song No.89

పల్లవి: నూతన గీతము పాడెదను – నా ప్రియుడేసునిలో
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయా ఆమెన్

1. ఆత్మలోనె పాడెదను – అర్భటించి పాడెదను
అభినయించి పాడెదను – అనుభవించి పాడెదను
అనుదినము నేపాడెదను – అందరిలోనే పాడెదను ॥నూతన॥

2. చర్చి యేసే నా మంచి కాపరి - యేసే నా గొప్పకాపరి
యేసే నా ప్రధాన కాపరి - యేసే నా ఆత్మకాపరి
యేసే నన్నుకొన్న కాపరి - యేసే నాలో వున్న కాపరి ॥నూతన॥
3. శత్రుసేనలు ఎదురైనా - దుష్టులంతా ఒక్కటైనా
అజయడేసుని చేరెదను - విజయగీతము పాడెదను
ధ్వజమునెత్తి సాగెదను భజనచేయుచు పాడెదను ॥నూతన॥

## Song No.90

1 పరమ జీవము నాకునివ్వ - తిరిగి లేచెను నాతో నుండ -
నిరంతరము నడిపించును - మరల వచ్చి యేసు కొనిపోవును

యేసు చాలును, యేసు చాలును ఏ సమయమైన
ఏ స్థితికైన - నా జీవితములో యేసు చాలును

2. సాతాను శోధన అధికమైన - సొమ్మసిల్లక సాగి వెళ్ళెదను
లోకము శరీరము లాగినను - లోబడక నేను వెళ్ళెదను ॥యేసు॥
3. పచ్చిక బయలులో పరుండజేయున్ - శాంతి జలము చెంత
నడిపించును అనిశము ప్రాణము తృప్తిపరచున్ మరణ లోయలో
నన్ను కాపాడును ॥యేసు॥
4. నరులెల్లరు నన్ను విడచినను - శరీరము క్రుళ్ళి కృశించినను
హరించినన్ నా ఐశ్వర్యము - విరోధివలె నన్ను విడచినను ॥యేసు॥

## Song No.91

పల్లవి: నడిపించు నా నావ - నడి సాంద్రమున దేవా
నవజీవన మార్గమున - నా జన్మ తరియింప

1. నా జీవిత తీరమున - నా యపజయ భారమున - నలిగిన
నా హృదయమును-నడిపించుము లోతునకు = నా యాత్మ విరబూయ - నా
దీక్ష ఫలియింప నా నావలో కాలిడుము నా సేవ జేకోనుము ॥నడి॥
2. రాత్రంతయు శ్రమపడినా - రాలేదు ప్రభూ జయము- రాహదారులు -
వెదకినను రాదాయెను ప్రతి ఫలము = రక్షించు నీ సిలువ - రమణీయ
లోతులలో రతనాలను వెదకుటలో - రాజిల్లు నా పడవ ॥నడి॥
3. ఆత్మార్పణ చేయకయే - ఆశించితి నీ చెలిమి - అహమును ప్రేమించుచునే
అలసితి ప్రభు నీ కలిమి = ఆశ నీరాశయె ఆవేద నెదురాయె ఆధ్యాత్మిక
లేమగని - అల్లాడె నా వలలు ॥నడి॥

4. ప్రభు మార్గము విడచితిని - ప్రార్థించుట మానితిని - ప్రభు వాక్యము
వదలితిని - పరమార్థము మరచితిని = ప్రపంచ నటనలలో ప్రావీణ్యమును
బొంది - ఫలహీనుడనై యిపుడు పాటింతు నీ మాట ॥నడి॥

5. చర్చి లోతైన జలములలో లోతున వినబడు స్వరమా లోబడుటను
నేర్పించి లోపంబులు సవరించి = లోనున్న యీావులలో లోతైన
నా బ్రతుకు లోపించని యర్పణంగా – లోకేశ చేయమయా ॥నడి॥

6. ప్రభు యేసుని శిష్యుడనై – ప్రభు ప్రేమలో పాదుకొని ప్రకటింతును
లోకములో – పరిశుద్ధుని ప్రేమకథ = పరమాత్మ ప్రోక్షణతో పరిపూర్ణ
సమర్పణతో ప్రాణంబును ప్రభుకొరకు – ప్రానార్పణమే జేతు ॥నడి॥

## Song No.92

పల్లవి: దేవుని స్తుతియించుడి – మన ప్రభువును స్తుతియించుడి ॥2॥
యేసుని స్తుతియించుడి – క్రీస్తేసుని స్తుతియించుడి
ఆ... ఆనందం – పరమానందం–పరలోక దేవుని ఆనందము ॥2॥

1. ఐగుప్తుచరనుండి విడిపించి – సముద్రము నడిపించి ॥2॥
శత్రుసమూహము అణచివేసి – నిత్యరక్షణ అనుగ్రహించి ॥2॥ ॥దేవుని॥
2. పగటి వేళ మేఘస్థంభములో – రాత్రివేళ అగ్ని స్తంభముతో ॥2॥
తానే జీవపు వెలుగై యుండి – కనుపాపవలె నడిపించును ॥2॥ ॥దేవుని॥
3. మన్నాను దేవుడు కురిపించి – బండనుండి నీళ్ళు దయచేసి ఆకలి తీర్చి
తృప్తిపరచి మన ప్రాణములను సేద తీర్చి ॥2॥ ॥దేవుని॥

## Song No.93

పల్లవి: దేవునికి స్తోత్రము గానము చేయుటయే మంచిది
మన మందరము స్తుతిగానము చేయుటయే మంచిది

1. యెరుషలేము యెహోవాయే కట్టుచున్న వాడని
ఇశ్రాయేలీయులను పోగుచేయు వాడని ॥దేవుని॥
2. గుండె చెదరిన వారిని బాగు చేయువాడని
వారి గాయములన్నియు కట్టుచున్న వాడని ॥దేవుని॥
3. నక్షత్రముల సంఖ్యను ఆయనే నియమించును
వాటికన్నియు పేరులు పెట్టుచున్న వాడని ॥దేవుని॥
4. ప్రభువు గొప్పవాడను అధిక శక్తి సంపన్నుడు
జ్ఞానమునకు ఆయనే మితియు లేని వాడని ॥దేవుని॥
5. దీనులకు అండాయనే భక్తిహీనుల కూల్చును
సితారాతో దేవుని స్తుతులతో కీర్తించుడి ॥దేవుని॥
6. ఆయన ఆకాశమున్ మేఘములతో కప్పును
భూమి కొరకు వర్షము సిద్ధపర్చువాడని ॥దేవుని॥

7. యెరుషలేము యెహోవాను నీయోను నీ దేవుని
కీర్తించుము కొనియాడుము – ఆనందించు వాడని ॥దేవుని॥
8. వాక్యమును యాకోబుకు తెలియ జేసిన వాడని
ఏ జనముకీలాగున చేసియుండలేదని ॥దేవుని॥

## Song No.94

1. దూత పాట పాడుఁడీ రక్షకున్ స్తుతించుఁడీ
ఆ ప్రభుండు పుట్టెను బెత్లేహేము నందునన్
భూజనంబు కెల్లను సౌఖ్యసంభ్రమాయెను
ఆకసంబునందున మ్రోగు పాట చాటుఁడీ
దూత పాట పాడుఁడీ రక్షకున్ స్తుతించుడీ

2. ఊర్ధ్వలోకమందునఁ గొల్వఁగాను శుద్ధులు
అంత్యకాలముందున కన్యగర్భమందున
బుట్టినట్టిరక్షకా ఓ యిమ్మానుయేల్ ప్రభో
ఓ నరావతారుఁడా నిన్ను నెన్న శక్యమా
దూత పాట పాడుఁడీ రక్షకున్ స్తుతించుఁడీ

3 రావె నీతీ సూర్యుఁడా రావె దేవ పుత్రుఁడా
నీదు రాకవల్లను లోక సౌఖ్యమాయెను
భూనివాసు లందఱు మృత్యుభీతి గెల్తురు
నిన్ను నమ్మువారికి ఆత్మశుద్ధి కల్గును
దూతపాట పాడుఁడీ రక్షకున్ స్తుతించుఁడీ

## Song No.95

పల్లవి: యేసుకే వందనం
ప్రభు యేసుకే వందనం

1. ప్రేమ సందేశమిచ్చి
ప్రేమ స్వరూపిగా వెలసి
ప్రేమనే జగతికి చూపిన
ప్రేమమూర్తి – పరమమూర్తి యేసు నీకె వందనం ॥యేసు॥

2. సర్వలోక మానవ కళ్యాణమై
సిలువపై బలియాగమై
మరణించి తిరిగి లేచిన
మహిమ దేవ – మహాదేవ యేసు నీకే వందనం ॥యేసు॥

## Song No.96

పల్లవి: యెహోవాయే నా కాపరిగా - నా కేమి కొదువగును

1. పచ్చికగల చోట్లలో నన్నాయనే పరుండజేయును
   శాంతికరమైన జలములలో నన్నాయనే నడిపించును ॥యెహో॥
2. గాడాంధకార లోయలలో నడచిననేను భయపడను
   నీదుదుడ్డుకర్రయు నీ దండమును నన్నాయనే ఆదరించును ॥యెహో॥
3. నాశత్రువు ఎదుట నీవు నాకు భోజనము సిద్ధపరతువు
   నూనెతో నాతల అంటియున్నావు నాగిన్నెనిండి పొర్లుచున్నది ॥యెహో॥
4. నేబ్రతుకు దినములన్నియు కృపాక్షేమములె నావెంటవచ్చును
   నే చిరకాలం యెహోవాయే మందిరములో నివసింతును ॥యెహో॥

## Song No.97

శ్లోకం: సర్వసృష్టికి కారణభూతుడైన యెహోవా
సర్వపాప పరిహార క్రీస్తు ప్రభువు - సర్వసత్యపాలక
పరిశుద్ధాత్మ దేవా ఇదే మా వందనము ॥2॥

పల్లవి: దేవుని మందిరం - ఇది ప్రార్థన మందిరం
పరలోకపు గవిని - యాకోబు దర్శన బేతేలు మందిరం
దీనికి పునాది క్రీస్తు ప్రభువు ॥2॥

అ.ప : ఆనందముతో స్తుతిగీతాలతో ఏకమనస్సుతో అర్పించెదము ॥2॥

1. ఆదాము దోషము - అవనిలో వెలిసే
   పాపము శాపమై మరణముగా మారె
   కృపయు సత్యము నెరవేర్చుటకై
   సిలువలో మనకై మరణించెనా ॥దేవుని॥
2. మా దేహములు దేవుని అనుగ్రహము
   పరిశుద్ధాత్మకు ఆలయమైతిమి
   విలువ పెట్టి కొనబడినాము
   క్రీస్తు మహిమకై జీవించెదము ॥దేవుని॥

## Song No.98

పల్లవి: చాలునయ్యా చాలునయ్యా - నీ కృప నాకు చాలునయ్యా ॥2॥
ప్రేమామయుడివై - ప్రేమించావు -
కరుణామయుడవై కరుణించావు

తల్లిగా లాలించి - తండ్రిగా ప్రేమించే ॥2॥
ప్రేమా, కరుణ - నీ కృప చాలు ॥2॥

1. జిగట గల ఊబిలో పడియుండగా–నా అడుగులు స్థిరపరచి నిలిపితివయ్యా
హిస్సోపుతో నన్నుకడుగుము యేసయ్యా–హిమము కంటేను తెల్లగ
మార్చుమయ్యా నీకేమి చెల్లింతు నా మంచి యేసయ్యా–నా జీవితమంత
అర్పింతు నీకయ్యా ప్రేమా, కరుణ నీ కృప చాలు ॥చాలునయ్యా॥
2. బంధువులు స్నేహితులు త్రోసివేసిన– తల్లిదండ్రులే నన్ను వెలివేసిన ॥2॥
నన్ను నీవు విడువనే లేదయ్యా– మిన్నగా ప్రేమించి రక్షించి నావయ్యా
నీకేమి చెల్లింతు నామంచి యేసయ్యా–నీ సాక్షిగా నేను ఇల జీవింతునయ్యా
ప్రేమా కరుణ నీ కృప చాలు ॥చాలునయ్యా॥

## Song No.99

పల్లవి: యమ్మాయి దారులలో కృంగిన వేళలలో నా యేసు
నడిచెనుగా నా కన్నులు తెరచెనుగా ॥2॥

అ.ప : యేసే అజేయుడు నా యేసే సజీవుడు హల్లెలూయా యేసే ఆరాధ్యుడు
నా యేసే ప్రాణప్రియుడు ॥2॥

1. ఆకోర లోయలలోన గాడాంధకారములోన; నడచెను వంటిరిగాను
నా యేసు నాలో నుండును; చల్లని నీడలలోన జలదారు తావులలోన
నా యేసుపై ఆనుకొని నే సాగిపోయెదను ॥యేసే॥
2. శోధన వేధనలోన గాలి తుఫానులలోన నా యేసు నానావలోన;
నిదురించిన చాలును; సాగర కెరటాలైన సాతాను పోరాటమైన
నా యేసుని ఆనుకొని హాయిగ పయనించెదన్ ॥యేసే॥
3. గుడార యానములోన నా జీవితయాత్రలోన; అరణ్యదారులలోన
నా జీవితా నావలోన; ఇరులు తరులే ఒరిగిన పర్వతాలులే
తొలగిన అభయమిచ్చి నా వాడు మారడు నా యేసుడు ॥యేసే॥

## Song No.100

పల్లవి: యెహోవా నీ కృపాతిశయమును నిత్యము కీర్తింతున్

1. తరతరములకు నీ విశ్వాశత తెలియపరచెదను, తెలియ పరచెదను
కలువరి సిలువా రక్తముతో నిబంధన
స్థిరపరచి పాపము క్షమియించి ॥2॥ ॥యెహోవా॥
2. ప్రతి శోధన పై నీవు నాకు విజయము నిచ్చెదవు
నన్ను నడిపించుటకు నీవు నమ్మదగినవాడవు నమ్మదగినవాడవు ॥2॥
॥యెహోవా॥

3. నీదు రాకడ వరకు నన్ను నిందారహితునిగా, నిందారహితునిగా
నమ్మకమయున్నా నా ప్రభువా
నన్నుగాచెదవు నన్ను గాచెదవు ॥2॥ ॥యెహోవా॥

4. మంచి పోరాటము పోరాడి-జయమును పొందెదను, జయమును పొందెదను
మహిమ మకుటము నిచ్చెదు ప్రభువుకు
హల్లెలూయా పాడెదన్ ॥2॥ ॥యెహోవా॥

## Song No.101

పల్లవి: దూతగణములెల్ల ఆరాధించిరిగా
పరిశుద్ధుడు సైన్యముల యెహోవని
ఇహపరములలో ఆయన మహిమా
నిండియున్నదని గానము చేసిరి

1. నిష్కళంకమైనది నీ కనుదృష్టి
నీవు చూడలేవుగా దుష్టత్వమును
దూరస్థులమైన మమ్మ నీ రక్తముతో
చేరదీసి చేర్చుకున్న స్వామి స్తోత్రము ॥దూత॥

2. నా హృదయము నందు శుద్ధి కలిగించితివి
నిన్ను చూచె నిరీక్షణ నా కొసగితివి
పెన్నుగాను పరిశుద్ధత నొసగిన దేవా
ఘనముగాను పొగడెదను పావన ప్రభువ ॥దూత॥

3. పాపముతో పతనమైన నా దేహమును
పరిశుద్ధాలయముగాను చేసుకొంటివి
పరిశుద్ధస్వాస్థ్యమునకు నన్ను పిలచినా
సర్వోన్నతుడా నిన్నే స్తుతియించెదను. ॥దూత॥

4. నీ రక్తము చేత నాకు కలిగించితివి
నిర్భయంబుగాను పరిశుద్ధస్థలములో
ప్రవేశింపచేసియున్న ప్రియయేసువా
పూజించెద నిన్ను నాదు జీవితమంతా ॥దూత॥

5. పరలోకపు తండ్రి నీవు పరిపూర్ణుడవు
పరిపూర్ణత యందు నన్ను నడిపించితివి
సమస్థమును చేయుటకు బలపరిచితివి
సమాధాన కర్తనీకే వందనస్తుతులు ॥దూత॥

## Song No.102

పల్లవి: దేవా నీదివ్య వాక్యము ఈవిగ మాకు దొరికెను
హల్లెలూయా – హల్లెలూయా – హల్లెలూయా

1. పాపముతో నిండినమమ్ము దీపము వంటి వాక్యము
కల్వరికి నడిపించి కలుషములను తొలగించి
మా హృదయము వెలిగించెను ఆ.... ఆ..... ఆ ॥దేవా॥
2. వానవంటి వాక్యము తేనేకంటే మధురము
వెండి బంగారములు వెలయంతయైనను
తులతూగవు నీ వాక్యముతో ఆ..... ఆ...... ఆ ॥దేవా॥
3. నీ వాక్యము నీరైయుండే మా దాహము
తీర్చుచుండే ఆ నీరే మాకు స్నానము పానము
నీ వాక్యము మా కీయ్యుమా ఆ..... ఆ.... ఆ ॥దేవా॥
4. నిర్మల క్షీరము వంటిది నిత్యాహారము వంటిది
నీ పాలతో మమ్ము పెంచి నీతోటలో మమువుంచి
నీ బలమును మాకీయుమా ఆ...... ఆ......ఆ ॥దేవా॥
5. సుత్తెఅయి మెత్తన చేయు విత్తనమై ఫలించుమా
ఖడ్గము వలె దూయుచూ కలుషములను కోయుచు
నీ మహిమను మాకీయుమా ఆ...... ఆ.... ఆ ॥దేవా॥

## Song No.103

పల్లవి: యెహోవా నీ నామము ఎంతో బలమైనది ఎంతో ఘనమైనది ॥2॥

1. మోషే ప్రార్థింపగా – ఆహారము కురిపించితివి
యెహోషువ – ప్రార్థింపగా సూర్యచంద్రులనాపితివి ॥యెహోవ॥
2. నీ ప్రజల పక్షమునా – యుద్ధమును చేసిన దేవా
ప్రార్థించినా వెంటనే రక్షించే నీ హస్తము ॥యెహోవ॥
3. సింహముల బోనుకైనా – సంతోషముగా వెళ్ళిరి
అగ్నిలో పడవేసినా భయమేమి లేకుండిరి ॥యెహోవ॥
4. చెరసాలలో వేసినా సంకెళ్లు బిగియించిన
సంఘము ప్రార్థించగా – సంకెళ్ళు విడిపోయెను ॥యెహోవ॥
5. పౌలు శీలలు బంధించి – చెరశాలలో వేసినా
పాటలతో ప్రార్థింపగా – చెరసాల బ్రద్ధలాయె ॥యెహోవ॥
6. నీ ప్రజల రక్షణకొరకై – నీ ప్రియ కుమారుని
లోకమునకు పంపగా – ప్రకటించే నీ వాక్యము ॥యెహోవ॥

## Song No.104

పల్లవి: యేసయ్యా నీ నామ గానం - నేపాడెద జీవితాంతం
శోదన వేదన బాధలు కలిగిన - నేపాడెద శాంతి గీతం ॥2॥
హల్లెలూయా - ఆమెన్ - హల్లెలూయ ॥3॥

1. జీవాదిపతియైన దేవా నిత్యజీవం నా కొసగినావా ॥2॥
జీవజలమై జీవాహారముగా - పరమునే విడచినావా ॥2॥ ॥హల్లె॥

2. నీ మాటే నానోట పాడగా - ప్రభు నీమాటే నా బ్రతుకు బాటగా
ప్రకటింతునయ్యా నీ సిలువ వార్త ప్రాణమున్నంత వరకు ॥2॥ ॥హల్లె॥

## Song No.105

పల్లవి: దేవా సహాయము నిమ్మా-నిత్య- జీవంపు టూటలు ద్రావుట కిమ్మా ॥దేవా॥

1. గడియ గడియకు నెగసెc నమ్ము - లెంతో - వడిగా నాపై వచ్చె నరక బాణములు - ఎడతెగని శోధనములు నీవు - పడcగొట్టి వేగమె- దృఢభక్తి నిమ్మా ॥దేవా॥
2. కోటాన కోటి కష్టములు - నాకు- మాటి మాటికి వచ్చె మరి నికృష్ట ములు - సాతాను శోధనములు - నేను- దాcటి నీ రెక్కల - చాటున నుండ ॥దేవా॥
3. దార పుత్రులపైన భ్రమలు - నన్ను - సారె సారెకు నీడ్చు లోక భాగ్యములు - ఘోరమగు నాత్మకములు - న-న్నీ రీతి భ్రమ పెట్టు - ధారుణిలోన ॥దేవా॥
4. మాయాయువుదినములు-చెట్టు- చాయవలెc దరుగుచు మంటి పాలౌను-చాలు ఈ లోకంబు మేలు - నేను -పరలోకరాజ్యము- చేరుట మేలు ॥దేవా॥
5. మంచి మరణం బిమ్ము దేవ - మమ్ము- వంచించు-సాతాను వలనుండి కావ నెంచి దూతల నంపినావ - మాకై పంచగాయములొంద- ప్రభు వచ్చినావా ॥దేవా॥

## Song No.106

పల్లవి: యెహోవ గద్దె ముందట జనంబులార మ్రొక్కుcడి
యెహోవ దేవుcడే సుమీ సృజింపc జంపc గర్తయే

1. స్వశక్తిచేత నాయనే మమున్ సృజించె మట్టిచే
భ్రమించు గొఱ్ఱె రీతిగాc దప్పంగ మళ్లి చేర్చెను ॥యెహోవ॥

2. సుకీర్తి పాడి గుంపులై ప్రసిద్ధి చేతు మాయనన్
జగత్తు వేయి నోళ్లతో స్తుతించు దివ్యమౌ ధ్వనిన్ ॥యెహోవ॥
3. ప్రభుత్వ ముండు నంతకున్ అగున్ నీ ప్రేమ నిత్యము
చిరంబు నీదు సత్యము వసించు నెల్ల కాలము ॥యెహోవ॥

## Song No.107

పల్లవి: దేవుని ప్రేమ యిదిగో - జనులార - భావంబునం దెలియరే
కేవలము నమ్ముకొనిన- పరలోక- జీవంబు మన కబ్బును ॥దేవు॥
1. సర్వలోకము మనలను - తన వాక్య- సత్యంబుతోఁ జేసెను
సర్వోపకారు డుండే - మన మీద - జాలిపరుడై యుండెను ॥దేవు॥
2. యేసుక్రీస్తను పేరున - రక్షకుండు వెలసి నాఁడిలలోపల
దోసకారి జనులతో- నెంతో సు-భాషలను బల్లినాఁడు ॥దేవు॥
3. పాపభారంబు తోడ- నే ప్రొద్దు - ప్రయాసములఁ బెందెడి
పాపులందుఱు నమ్మిన - విశ్రాంతి- పరిపూర్ణమిత్తు ననెను ॥దేవు॥
4. సతులైన పురుషులైనన్ - యా కర్త సర్వ జనుల యెడలను
సత్ప్రేమగ నడిచెను - పరలోక సద్బోధలిక జేసెను ॥దేవు॥
5. చావు నొందిన కొందఱిన్ - యేసుండు- చక్కఁగా బ్రతికించెను
సకల వ్యాధుల రోగులు - ప్రభునంటి - స్వస్థంబు తా మొందిరి
॥దేవు॥
6. గాలి సంద్రపు పొంగులన్ - సద్దణపి - నీళ్లపై నడచినాడే
మేలు గల యద్భుతములు - ఈలాగు - వేల కొలదిగ జేసెను ॥దేవ॥
7. చేతుల కాళ్ళలోను - రా రాజు - చేర మేకులు బొందెను
పాతకులు గొట్టినారే - పరిశుద్ధ- నీతి తా మోర్వలేకన్ ॥దేవు॥
8. ఒడలు రక్తము గారఁగ బెట్టుచుఁ దనుఁజంపు- చున్న పాప నరులను
వడిముల్లు తలమీఁదను - బెట్టిరి ఓర్చెనో రక్షకుండు ॥దేవు॥
9. ఇన్ని బాధలు బెట్టుచుఁ - దనుఁ జంపు- చున్న పాప నరులను
మన్నించు మని తండ్రిని - యేసుండు - సన్నుతితో వేఁడెను ॥దేవు॥
10. రక్షకుడు శ్రమఁ బొందఁగా - దేశంబు- తత్క్షణము చీఁక టయ్యెన్
రక్షఁకుడు మృతి నొందఁగఁ- తెర చినిఁగి- రాతి కొండలు పగిలెను
॥దేవు॥

## Song No.108

పల్లవి: యెహోవ నామొఱ లాలించెను-తన-మహా దయను నను గణించెను
అహర్నిశల దీ-నహీనుఁడగు నా-దు హాయనెడు ధ్వని - గ్రహించి
మనిపెను ॥యెహోవ॥

1. పిశాచి గడిమి బడగొట్టెను -దన-వశాన నను నిలువ బెట్టెను
ప్రశాంత మధుర సు-విశేష వాక్ఫల -నిశాంతమున జే-ర్చి సేద దీర్చెను
॥యెహోవ॥
2. మదావళము బోలు నామదిన్ -తన-ప్రదీప్త వాక్యం కుశాహతిన్
యధేచ్ఛలన్నిటి గుదించి పాపపు - మొదల్ తుదల్ నరి-కి దరికి జేర్చెను
॥యెహోవ॥
3. అనీతి వస్త్ర మెడలించెను - యే-సునాథు రక్తమున ముంచెను
వినూత్న యత్నమె-ద నూని యెన్నడు-గనన్ వినన్ ప్రే-మ నాకు జూపెను
॥యెహోవ॥
4. విలాపములకు జెవి నిచ్చెను-శ్రమ- కలాపములకు సెలవిచ్చెను
శిలానగము పై-కి లాగి నను సుఖ-కళావళుల్ మన-సులోన నిలపెను
॥యెహోవ॥
5. అగణ్య పాపియన్ త్రోయక - న-న్ను గూర్చి తన సుతుని దాచక
తెగించి మృతి కొ-ప్పగించి పాపపు-నెగుల్ దిగుల్ సొగ-సుగా నణించెను
॥యెహోవ॥

## Song No.109

పల్లవి: యెహోవా నా బలమా యదార్థమైనది నీ మార్గం-
పరిపూర్ణమైనది నీ మార్గం ॥యెహోవా॥

1. నా శత్రువులు నను చుట్టినను- నరకపు పాశములరికట్టినను
వరదవలె భక్తిహీనులు పొర్లిన - విడువక నను
ఎడబాయని దేవా ॥యెహోవా॥
2. మరణపుటురులలు మరువక మొరలిడ - ఉన్నత దుర్గమై
రక్షణ శృంగమై తన ఆలయములో నా మొరవినెను-
అదరెను ధరణి భయకంపముచే ॥యెహోవా॥
3. నా దీపమును వెలిగించువాడు - నా చీకటిని వెలుగుగ
చేయున్ జలరాసులనుండి బలమైన చేతితో - వెలుపల
జేర్చిన బలమైన దేవుడు ॥యెహోవా॥
4. పౌరుషముగల ప్రభు కోపింపగ పర్వతముల పునాదులు
వణకెను తన నోటి నుండి వచ్చిన అగ్ని - దహించివేసెను
వైరుల నెల్లను ॥యెహోవా॥
5. మేఘములపై ఆయన వచ్చును - మేఘములను
తన మాటుగ జేయును ఉరుముల మెరుపులు మెండుగజేసి-
అపజయమిచ్చును అపవాదికిని ॥యెహోవా॥

6. దయగలవారిపై దయచూపించును- కఠినుల యెడల
వికటము చూపును గర్విష్టుల యొక్క గర్వము నణచును-
సర్వము నెరిగిన సర్వాధికారి ॥యెహోవా॥
7. నా కాళ్ళను లేడికాళ్ళగ జేయును - యెత్తైన స్థలములో
శక్తితో నిలిపి రక్షణకేడెము నాకందించి - అక్షయముగ
తన పక్షము జేర్చిన ॥యెహోవా॥
8. యెహోవా జీవముగల దేవా - బహుగా స్తుతులకు
అర్హుడ నీవు అన్యజనులలో ధన్యతజూపును - హల్లెలూయ
స్తుతిగానము జేసెద ॥యెహోవా॥

## Song No.110

1. యేసుసామి నీకు నేను నా సమస్త మిత్తును
నీ సన్నిధిలో వసించి ఆశతో సేవింతును

॥ నా సమస్తము-నా సమస్తము-నా సురక్షకా నీ కీత్తు-నా సమస్తము॥

2. యేసుసామి నీకె నేను దోసి లొగ్గి మ్రొక్కెదన్
తీసివేతు లోకయాశల్ యేసు చేర్చుమిప్పుడే ॥నా సమస్తము॥
3. నేను నీవాడను యేసు నీవును నావాడవు
నీవు నేను నేకమాయె నీ శుద్ధాత్మ సాక్ష్యము ॥నా సమస్తము॥
4. నీకు నన్ను యేసు ప్రభూ ఈయనేనే యేగితి
నీదు ప్రేమశక్తి నింపు నీదుదీవె నియ్యవే ॥నా సమస్తము॥
5. యేసు నీదె నా సర్వాస్తి హా సుజ్వాలన్ బొందితి
హా సురక్షణానందమా హెల్లెలూయా స్తోత్రము ॥నా సమస్తము॥

## Song No.111

పల్లవి: యేసూ నన్ను ప్రేమించినావా- పాపినైన - నన్ను ప్రేమించినావా॥

1. నన్ను ప్రేమింపమా-నవరూప మెత్తి దా-నముగా జీవము సిల్వపై- నిచ్చి కన్న
తలిదండ్రుల-యన్నదమ్ముల ప్రేమ-కన్న మించన ప్రేమతో
॥యేసూ॥
2. తల్లి గర్భమున నే-ధరియింపబడి నపుడే-దురితుండవై యుంటిని -
నా వల్లజేయబడెడు-నెల్ల కార్యము లెప్పు-డేహ్యంబులై యుండగ
॥యేసూ॥
3. మంచి నాలో పుట్ట-దంచు నీ వెరిగి నన్-మించ బ్రేమించి నావు
ఆహా యెంచ శక్యముగాని-మంచి నాలో బెంచ-నెంచి ప్రేమించినావు
॥యేసూ॥

4. చర నిన్ను బ్రేమించి నీ–కున్న కష్టము లన్ని–మున్నె తెలిసియుంటివి– తెలిసి
నన్ను బ్రేమింప నీ–కున్న కారణ మేమో–యన్నా తెలయదు చిత్రము
॥యేసూ॥

5. నా వంటి నరు డొకడు–నన్ను ప్రేమించిన–నావలన ఫలము గోరు– ఆహా
నీ వంటి పుణ్యునికి–నా వంటి పాపితో–కేవలంబేమి లేక ॥యేసూ

## Song No.112

పల్లవి: పరలోక తండ్రి ప్రేమ కరుణించు యేసు ప్రేమ
మరువలేని ప్రేమా మార్పులేని ప్రేమా ॥పరలోక॥

1. ఆ ఘోర కల్వారి శిఖిరాలపై స్రవియించే రుధిరధారలు
నా యేసు ప్రేమకు ఏమిత్తును నా యేసు సిలువ ప్రేమా
మరువలేను దేవా నీ దివ్య కల్వారి ప్రేమా ॥పరలోక॥

2. నీ సేవా భారంబు నా కియ్యుమా నీ ఆత్మతో నన్ను నడిపించుమా
వాక్యాను సారంబు జీవించగా నీశక్తి నాకిమ్ము నా యేసువా
మరవలేను దేవా నీ దివ్య కల్వారి ప్రేమా ॥పరలోక॥

3. ఏమియ్య గలనయ్య నీ ప్రేమకు విలువైన నీరక్త ధారలకు
నా దేహమే నీ ఆలయం రావయ్య నివసించుమయ్యా
మరువలేను దేవా నీ దివ్య కల్వారి ప్రేమా ॥పరలోక॥

## Song No.113

పల్లవి: నా ప్రియ యేసురాజా – ఆదుకో నన్నిప్పుడే
శోధనలో వేదనలో – నను వీడిపోనియ్యక

1. కలుషితమగు యీ లోకం। కదిలెనుగా కన్నులలో
మరణ శరీరపు మరులె –మెదలెను నా హృదయములో
కల్వరిలో ఆదరించు ఆదరించు ॥నా ప్రియ॥

2. మరచి నీ వాగ్దానం – సడలెను నా విశ్వాసం
శ్రమల ప్రవాహపు – సుడిలో – వడిగా నను పెనుగొనగా
కల్వరిలో ఆదరించు ఆదరించు ॥నా ప్రియ॥

3. నేరము లెన్నో నాపై – మోపెను ఆ అపవాది
తీరని పోరాటములే – దూరముగా పరుగిడితి,
కల్వరిలో ఆదరించు – ఆదరించు ॥నా ప్రియ॥

4. చాలిన నిన్ను విడిచి కోరితి దీవెనలెన్నో
బావన లేవో అరసి సడలితి వాక్యాధానం
కల్వరిలో ఆదరించు – ఆదరించు ॥నా ప్రియ॥

## Song No.114

పల్లవి: నిన్నేనయ్యో యేసయ్య పిలిచినాడు
నిన్నేనయ్యో యేసయ్య పిలిచినాడు

1. తాగుబోతువైనోడ – తగాదాలు పడినోడ
అటుఇటు తిరిగినోడ – అల్లరిపాలైనోడ
చీట్లపేకలాడి నీవు చెల్లకుండ పోయావా ॥నిన్నే॥

2. ఇంటర్ మీడియట్ తప్పినోడ – ఎటుగాక పోయినోడ
10th క్లాసు పోయినోడ – చదువురాక తిరిగినోడ
B.A. లు చదివేవ బతకలేక పోయావ ॥నిన్నే॥

3. పార్టీలో తిరిగినోడ పనికిరాక పోయినోడ
ఉద్యోగం ఊడినోడ ఎలక్షన్‌లో ఓడినోడ
అప్పుల పాలయ్యావ తిప్పలు పడుతున్నావా ॥నిన్నే॥

4. డబ్బులెక్కువైనోడ – నిదరపట్టకున్నవాడ
వడ్డీలకు తిప్పేటోడ – వ(గీలో పడ్డవాడ
కులము కులము అన్నావ కూడులేకచచ్చావ ॥నిన్నే॥

## Song No.115

పల్లవి: నీదు నామ స్మరణయే నాకు జీవము నీవెగాక నాకు
ఇలలో ఎవ్వరు లేరు
నిను గాక వేరేమినే (పేమింపనీయకు
నీ (పేమ నేనేను చాటాలని – నీబాటలో నేను నడవాలని
అదే బాటగా అదేపాటగా
కడవరకు నీతోనేను నడవాలని – నిన్ను చూదాలని

అ.ప : రమ్మి యేసయ్యా రారమ్మి యేసయ్యా మారనాథ
త్వరగా రానైయున్న యేసయ్యా

1. ఈ లోక స్నేహం వైరమని తెలిసి పలుమార్లు
నేను పడనైతిని – నీ సిలువ (పేమ నను స్థిరపరచి
నీ చెంత చేర్చి నన్ను ఆదరించితివే ॥రమ్మి॥

2. ఆకాశమందు నీవేగాక నాకెవ్వరున్నారని
నీవుండగా నాకేమి కొదువ– నీకృపలో నేను నిలవాలని
నీలో నిలచి ఫలియించాలని ॥రమ్మి॥

**Song No.116**

పల్లవి: పల్లెపల్లెల్లోన వాడవాడల్లోన యేసుమాట
చాటుదామురన్నో - మన ప్రభువు మాట చెప్పుదామురన్నా

1. ఇంజినీరువైనా నీవు డాకటేరువైనా
న్యాయవాదివైనా భలె మంత్రగాడివైనా
నీలో యేసు లేకపోతే నీకు నరకమేరన్నా ॥పల్లె॥

2. కండక్టరువైనా కలకటేరువైనా
టీచరమ్మవైనా టీచరయ్యవైనా
నీలో యేసు లేకపోతే నీకు నరకమేరన్నా ॥పల్లె॥

3. ఏ కులము లేదన్నా ఏ భేదము లేదన్నా
ఏ జాతి లేదన్నా ఏ మతము లేదన్నా
అందరు ప్రభు దృష్టిలో ఒక్కటేరన్నా ॥పల్లె॥

**Song No.117**

పల్లవి: నావన్ని అంగీకరించుమీ- దేవా- నన్నెపుడు నీవు కరుణించుమీ
నావన్ని కృపచేత-నీ వలన నొందిన-భావంబునను నేను-బహు
ధైర్య మొందెద ॥నావన్ని॥

1. నీకు నా ప్రాణము- నిజముగా నర్పించి
నీకు మీదుగట్టి - నీ కొరకు నిల్చెద ॥నావన్ని॥

2. సత్యంబు నీ ప్రేమ - చక్కఁగా మదిఁబూని
నిత్యంబు గరముల - నీ సేవ జేసెద ॥నావన్ని॥

3. నీ సేవ జరిగెడు - నీయాలయమునకు-
నాసచే నడిపించు- మరల నా పదములు ॥నావన్ని॥

4. పెదవులతో నేను - బెంపుగ నీ వార్త
గదలక ప్రకటింప - గలిగించు దృఢ భక్తి ॥నావన్ని॥

5. హృదయంబు నీకిత్తు - సదనంబుగావించి
పదిలంబుగా దానిఁ - బట్టి కాపాడుము ॥నావన్ని॥

**Song No.118**

పల్లవి: నీవే ప్రభుడవు నీకంటే నాకు క్షేమాధారం లేదిలలో
నీవే విభుడవు నా ప్రాణ ప్రియుడవు
నా రక్షణాదారము యేసయ్యా .... నా జీవనాధారము

అ.పల్లవి: ఆ... హల్లెలూయా - నా యేసయ్యా
హోసన్నా హోసన్నా - హల్లేలూయా ॥2॥

1. నీవే నా స్వాస్థ్యము యేసయ్యా నీకే నే సొంతము
నీవే నా దైవం నీవే నా జీవం నీవే నాగమ్యము
యేసయ్యా నీవే నా భాగ్యము

2. నీవే నా అతిశయం యేసయ్యా నీవే నా ఔన్నత్యము
నీవే నా సంగీతము నీవే నా సామర్థ్యం నీవే నా సంతోషము
యేసయ్య నీకే ఈ స్తుతి గానము

3. నీవే నా ఆశ్రయం యేసయ్యా నీవే నా ప్రాకారము
నీవే నా దుర్గము నీవే నా శైలం నీవే నా శృంగము
యేసయ్యా నీవే నా కేడము

## Song No.119

పల్లవి: ప్రేమా-యేసుని ప్రేమా అది ఎవ్వరు కొలువలేనిది
నిజము దానిని నమ్ము - ఇది భువి అందించలేనిది
అ.ప : ఎన్నడెన్నడు మారనిది - నా యేసుని దివ్య ప్రేమ
ఎన్నడెన్నడు వీడనిది- నా యేసుని నిత్య ప్రేమా ॥ప్రేమా॥

1. తల్లిదండ్రుల ప్రేమ - నీడవలె గతియించును
కన్నబిడ్డల ప్రేమ - కలలా కరిగిపోవును

2. భార్యభర్తల మధ్య - వికసించిన ప్రేమ పుష్పము
వాడిపోవురాలును త్వరలో - మోడులా మిగిలిపోవును ॥ఎన్నడెన్న॥

3. బంధుమిత్రులయందు - వెలుగుతున్న ప్రేమదీపము
నూనెవున్నంతకాలమే - వెలుగునిచ్చి ఆరిపోవును ॥ఎన్నడెన్న॥

4. ధరలోని ప్రేమలన్నియు - స్థిరముగావు కరిగిపోవును
క్రీస్తు యేసు కల్వరిప్రేమ - కడవరకు ఆదరించును ॥ఎన్నడెన్న॥

## Song No.120

పల్లవి: ప్రేమా ప్రేమా నా యేసు ప్రేమా ॥2॥
నన్నుగన్న వారి కన్నా మిన్నయైన ప్రేమా
ఎంతగనో జాలిచూపి నను వెదకిని ప్రేమా

1. నా పాపాలకు శిక్షయే సిలువ
నా అవిధేయతే గాయములాయె
మరణాని కన్నా భలమైన ప్రేమ
మరణము దాటి నరకముబాపి
నిత్యజీవ దాత ప్రేమా... ॥ప్రేమా॥

2. చరణ: నన్ను జయించి ఏలిన ప్రేమ
నీచురాలని వీడని ప్రేమ
ఆశ్చర్యమే ఈ ప్రభుకల్వరి ప్రేమ
అంతము లేని అవధులు లేని
అలసిపోనీ ప్రేమ ॥ప్రేమా॥

## Song No.121

పల్లవి: నిన్ను విడచి నీ ప్రేమ మరచి నేనెటు పోగలను దేవా
ఎవ్వరు నీ ప్రేమ నాకిల చూపగలరు
నా దేవా ...... నా దేవా ॥2॥

1. దారితొలగి – తీరముకానని ఘోరసుడిగాలిలో
నాయకుడా నా ఆర్తధ్వని విని నావను నడిపించినావే
తీరము చూపించినావే–
యేసయ్యా–యేసయ్యా–యేసయ్యా–యేసయ్యా–నా యేసయ్యా ॥2॥
॥నేనెటు॥

2. శ్రమలపాలైతి సొమ్మసిల్లితి సిలువకు నే చేరితీ
శ్రీకరుడా నా సిలువను మోసి
ఆదరణే చూపినావే – నూతన బలమిచ్చినావే
యేసయ్యా–యేసయ్యా–యేసయ్యా–యేసయ్యా–నాయేసయ్యా ॥2॥
॥నేనెటు॥

3. విరిగినలిగిన – నా హృదయాన నీకే సింహాసనం
శ్రీమంతుడా నా షాలేమురాజా – బ్రతికెద నీకోసమే నే
చావైన లాభమే–
యేసయ్యా–యేసయ్యా–యేసయ్యా–యేసయ్యా–నా యేసయ్యా ॥2॥
॥నేనెటు॥

## Song No.122

పల్లవి: నీతో సమమెవరు నీలా ప్రేమించేదెవరు
నీలా క్షమించేదెవరు యేసయ్యా
నీలా పాపికై ప్రాణం పెట్టిన వారెవరు ॥2॥

1. వెండి బంగారము ధనధాన్యాదులు
ఒక్క పోగేసినా నీతో సరితూగునా ॥2॥
జీవ నదులన్నియు సర్వ సంద్రాములు
ఒక్కటై ఎగసినా నిను తాకగలవా ॥2॥
లోక సౌఖ్యాలన్నీ ఒక్కచోట క్రుమ్మరించినా నీవేగా మంచి దేవుడవు ॥నీతో॥

2. చరిత్ర వేదాలలో మత గ్రంథాలలో
పాపమే సోకని పరిశుద్ధుడెవరు
పాప పరిహార్థం సిలువ మరణమొంది
తిరిగి లేచిన దైవ నరుడెవ్వరు
నీలా పరిశుద్ధ దేవుడెవరున్నారయ్యా- నీవేగా మంచిదేవుడవు ॥నీతో॥
3. నేను వెదకాకున్న నాకు దొరికితివి
నే ప్రేమించకున్న నన్ను ప్రేమించితివి
పలుగాయాలు చేసి తరుచు రేపితిని
అయినను సహించి నన్ను క్షమించితివి
నీలా జాలిగల ప్రేమ గల దేవుడేడి – నీవేగా మంచి దేవుడవు ॥నీతో॥

## Song No.123

పల్లవి: స్తుతి చేసి నేపాడనా–స్తోత్రగీతం–భజియించి నేపొగడనా స్వామి ॥2॥
హల్లెలూయా–హల్లెలూయా–హల్లెలూయా, హల్లెలూయా, హల్లెలూయా ॥2॥

1. దానియేలును సింహపుబోనులో కాపాడినది నీవెకదా ॥2॥
జలప్రళయములో నోవాను కాచినా బలవంతుడవు నీవెకదా ॥2॥
నీవెకదా – నీవేకదా – నీవెకదా ॥2॥ ॥హల్లె॥
2. సమరయ స్త్రీని కరుణతో బ్రోచిన సచ్చరితుడవు నీవే కదా ॥2॥
పాపుల కొరకై ప్రాణము నిచ్చిన – కరుణామయుడవు నీవేకదా ॥2॥
నీవేకదా – నీవెకదా – నీవెకదా ॥2॥ ॥హల్లె॥
3. యూదా సింహమై రాజాధిరాజుగా రానున్నవాడవు నీవే కదా
ఆరాధ్యదైవమై సకలయుగంబుల స్తోత్రార్హుడవు నీవే కదా ॥2॥ ॥హల్లె॥

## Song No.124

పల్లవి: స్తుతి పాడెదనే ప్రతిదినము – స్తుతి పాడుటెనా అతిశయము
దవళ వర్ణుడా మనోహరుడా రత్నవర్ణుడా నా ప్రియుడా ॥స్తుతి॥

1. ఆరాధించెద అరుణోదయమున – అమరుడ నిన్నే ఆశతీర
ఆశ్రిత జనపాలక అందుకో నా స్తుతి మాలికా ॥దవళ॥
2. గురిలేని నన్ను ఉరినుండి లాగి – దరి చేర్చినావే పరిశుద్ధుడా
ఏమని పాడెద దేవా ఏమని పొగడెద ప్రభువా ॥దవళ॥
3. మతిలేని నన్ను శృతి చేసినావే – మృతి నుండి నన్ను బ్రతికించి నావే
నీ లతనై పాడెద దేవా నా పతివని పొగడెద ప్రభువా ॥దవళ॥

## Song No.125

పల్లవి: సరిరారు నీకిల ఎవరు – సరిరారు నా యేసు
శరణం శరణం యేసే శరణం – శరణం శరణం సిలువే శరణం

1. మహా ఘనుడా మహిమోన్నతమైన స్థలములలో నివశించు వాడా
వినయము గల వారు నలిగిన నరులు దీనులు
చెంత నివశించి బలపరచు దేవా ॥శరణం॥
2. నా దోషములే నీకునూ నాకునూ అడ్డముగా నిలచుండెనయ్యా
విననేర కుండుటకు మందము కాలేదు నీ చెవులు
నన్ను మన్నించి నామనవి వినవా ॥శరణం॥
3. నాపాపములే నీ ముఖమునకు నాకు కనబడకుండ కప్పెనయ్యా
రక్షించ నేరక యుండుట కెన్నడు నీచేతులు
కురచ కాలేదు కరుణా కిరీటి ॥శరణం॥

## Song No.126

పల్లవి: స్తోత్రం చెల్లింతుము – స్తుతి స్తోత్రం చెల్లింతుము
యేసు నాధుని మేలులు తలంచి ॥స్తోత్రం॥

1. దీవా రాత్రములు కంటి పాపవలె కాచి –
దయగల హస్తముతో బ్రోచి నడిపించితివి ॥స్తోత్రం॥
2. గాడాంధ కారములో కన్నీటి లోయలలో –
కృశించి పోనియక కృపలతో బలపరచితివి ॥స్తోత్రం॥
3. సజీవ యాగముగ మన శరీరము సమర్పించి –
సంపూర్ణ శుద్ధి నొంద శుద్ధాత్మను నొసగితివి ॥స్తోత్రం॥
4. సీయోను మార్గములో పలుశోధనలే రాగా
సాతాన్ని జయించుటకు విశ్వాసము నిచ్చితివి ॥స్తోత్రం॥
5. సిలువను మోసుకుని సువార్తను చేపట్టి –
యేసుని వెంబడింప ఎంత భాగ్యము నిచ్చితివి ॥స్తోత్రం॥
6. పాడెద హల్లెలూయా మరణాతా హల్లెలూయా ।
సద పాడెద హల్లెలూయా ప్రభు యేసుకు హల్లెలూయా ॥స్తోత్రం॥

## Song No.127

పల్లవి: స్తుతి సింహాసనా సీనుడా – యేసు రాజా దివ్యతేజా

1. అద్వితీయుడవు – పరిశుద్ధుడవు – అతి సుందరుడవు నీవే ప్రభూ
నీతి న్యాయములు నీ సింహాసనా దారం – కృప సత్యములు నీ సన్నిదాన
వాక్కులు ॥స్తుతి॥

2. బలియు అర్పణ కోరవు నీవు – బలియైతివి నా దోషముకై
నాహృదయమే నీ ప్రియమగు ఆలయం– స్తుతి యాగమునే చేసెద నిరతం
॥స్తుతి॥

3. భూరధ్వనులే నింగిలో మ్రోగగా – రాజాది రాజా నీవే వచ్చువేళా
సంసిద్ధతతో వెలిగే సిద్దెతో – పెండ్లి కుమారుడా నిన్నెదొర్కొందును
॥స్తుతి॥

## Song No.128

పల్లవి: సర్వచిత్తంబు నీదేనయ్యా – స్వరూప మిచ్చు కుమ్మరివే
సారెపై నున్న మంటినయ్యా – సరియైన పాత్రన్ చేయుమయ్యా
సర్వేశ్వరా నేరిక్తుండను సర్వదా నిన్నే సేవింతును ॥సర్వ॥

1. ప్రభూ సిద్ధించు నీ చిత్తమే – ప్రార్థించు చుంటి నీసన్నిధి
పరికింపు నన్నీ దివసంబున పరిశుభ్రమైన హిమము కన్న – పరిశుద్ధున్
జేసి పాలింపుమా పాపంబు బోవ నను గడుగుమా ॥సర్వ॥

2. నీ చిత్తమే సిద్ధించు ప్రభు– నిన్నే ప్రార్థింతు నారక్షకా నీచ మౌ గాయముల
చేతను నిత్యంబు కృంగి అలసియుండ నిజమైన సర్వశక్తుండవే
నీచేత బట్టినన్ రక్షింపుమా ॥సర్వ॥

3. ఆత్మ స్వరూప నీ చిత్తమే అనిశంబు చెల్లు ఇహపరమున అధికంబుగా
నన్నీయాత్మతో ఆవరింపుమో నారక్షకా అందరూ నాలో క్రీస్తుని జూడ
ఆత్మతో నన్ను నింపుము దేవా ॥సర్వ॥

## Song No.129

పల్లవి: సర్వకృపానిదియగు ప్రభువా – సకల చరాచర సంతోషమా
స్తోత్రము చేసి స్తుతించెదము– సంతోషముగా నిను పొగడెదము
॥సర్వ॥

హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా
హల్లెలూయా యని పాడెదము ఆనందముతో సాగెదను

1. ప్రేమించి నన్ను వెదకితివి – ప్రీతితో నన్ను రక్షించితివి
పరిశుద్ధముగ జీవించుటకై – పాపిని నన్ను కరుణించితివి ॥సర్వ॥

2. అల్పకాలశ్రమలనుభవింప – అనుదినము కృపనిచ్చితివి
నాదుని అడుగు జాడలలో – నడుచుటకు నను పిలిచితివి ॥సర్వ॥

3. మరణ శరీరము మార్పు నొంది – మహిమ శరీరము పొందుటకై
మహిమాత్మతో నన్ను నింపితివి – మరణ భయములను తీర్చితివి ॥సర్వ॥

## Song No.130

పల్లవి: సంతోషం పొంగెనూ–సంతోషం పొంగెనూ సంతోషం పొంగి పొర్లెనూ
యేసు నన్ను రక్షించెన్–నాపాపం కడిగెన్ సంతోషం పొంగి పొర్లెనూ
॥సంతోషం॥

1. త్రోవ తప్పి తిరుగు చుంటినీ – మరిత్రోవలోనే పడియుంటినీ
అయినా యేసూ కరుణించీ – తానే నన్ను రక్షించెన్
ఇంత వరకూ కాచినాడు మంచి యేసుడే ॥సంతోషం॥

2. మారు మనస్సు లేని ప్రజలూ – పాతాళ మందు ప్రళాపింతురు
నేను పరమందున క్రొత్త గీతము పాడెదన్ –
ఇంత మంచి యేసు నాకు సొంతమాయే ॥సంతోషం॥

## Song No.131

పల్లవి: యేసయ్య పాదాలు బంగారు పాదాలు
ఎండల్లో కందాయయ్యా అయ్యయ్యయ్యయ్యో
రాళ్ళల్లో చిట్లాయయ్యా

1. గ్రామ గ్రామాలలో నడిచిన పాదాలు
మేలులే చేసాయయ్యా అయ్యయ్యయ్యయ్యో
పాదాలు నలిగాయయ్యా ॥యేసయ్యా॥

2. మండేటి ఎండల్లో సిలువ మోసాడయ్యా
నడవలేక తూలాడయ్యా అయ్యయ్యయ్యయ్యో
నేల కూలాడయ్యా ॥యేసయ్యా॥

3. సిలువపై కాళ్ళుపెట్టి శీలను కొట్టారయ్యా
పాదాలు అదిరాయయ్యా అయ్యయ్యయ్యయ్యో
పాదాలు చితికాయయ్యా ॥యేసయ్యా॥

4. రాతిగుండెలను మాంసపు గుండెలుగా
మార్చేందుకు వచ్చాడయ్యా అయ్యయ్యయ్యయ్యో
ప్రాణము పెట్టాడయ్యా ॥యేసయ్యా॥

5. ఈ ప్రేమమూర్తి పాదాలు నమ్ముకుంటే
పాపాలు పోతాయయ్య అయ్యయ్యయ్య నీ
శాపాలు తీరుతాయయ్యా
పాపాలు పోతాయయ్య అయ్యయ్యయ్యయ్య నీ
రోగాలు పోతాయయ్యా ॥యేసయ్యా॥

## Song No.132

పల్లవి: ముసలమ్మ ముచ్చట్లు కట్టి పెట్టి
పరిశుద్ధ గ్రంధాన్ని చేతపట్టి
దీక్షతో నడుంకట్టి - ఇంటింటి తలుపు తట్టి
యేసయ్య మాట (ఊసి) చెప్పవమ్మా ఊరకునే ఉంటే తప్పమ్మా
॥ముసలమ్మా॥

1. ఆ ఇంటి సంగతులన్నీ - ఈ ఇంటికి మోసావమ్మా
పొరిగింటి విషయాలనీ - చాటింపు వేసావమ్మా
ఇక్కడ మాటలు అక్కడ చెప్పి - మంచిని చెడుగా (తిప్పి) మార్చి
కొండాలు చెప్పవద్దమ్మా - జగడాలు పెట్టకు పెద్దమ్మా ॥ముస॥

2. కల్పించిన కథలకంటే - చెవి కోసుకొంటావమ్మా
చెడుమాటల సభలంటే - నువ్వే ముందాటవమ్మా
విన్నదానికి కొసరు వేసి - ఉన్నదాన్ని మార్చివేసి
రెచ్చగొట్టే పనులు మానమ్మా- చిచ్చుబెట్టకే చిన్నమ్మా ॥ముస॥

3. మంచిగ ఉన్నాళ్ళని చూస్తే - కన్నెర్ర చేస్తావమ్మా
హెచ్చరింపబడుతూ వుంటే - అపనిందలు వేస్తావమ్మా
వ్యంగ్యపు మాటలు కత్తులు దూసి - చల్లగ గెండెను కోసి
గాయాలు చేయ్యవద్దమ్మా-నోటికి వుండాలి హద్దమ్మా ॥ముస॥

## Song No.133

పల్లవి: మనకు జీవమైన ప్రభువుకు వందనము అర్పింతము
తన జీవము మనలోన దాచిన
ప్రభువునకే స్తుతి వందనము ॥2॥
చీకటైయుండగా వెలుగులో నిలిపిన ॥2॥
పేరు పెట్టి పిలిచిన- ప్రేమమూర్తికి వందనము, అర్పితము ॥2॥
॥మనకు॥

1. మన పాపమంత తన వీపునమోపి
రుణ బాధనంత తొలగించినాడు ॥2॥
మరణ బంధకములలో చిక్కియున్న మనలను
తన ప్రాణమునిచ్చి బ్రతికించినాడు
రక్షణకే అభివందనము ॥2॥ ॥మనకు॥

2. చర్మి మచ్చలతో డాగులతో నిండిన మన దేహమును
తన రక్తధారలతో పరిశుభ్రము చేసిన ॥2॥
తండ్రియైన దేవుని పరిశుద్ధ సన్నిధిలో ॥2॥
పరిమళ వాసనగా నిలబెట్టినా
రక్షణకే అభివందనము ॥2॥ ॥మనకు॥

## Song No.134

పల్లవి: హల్లెలూయ స్తుతి మహిమ ఎల్లపుడు దేవునికిచ్చెదము
ఆ– హల్లెలూయా, హల్లెలూయా, హల్లెలూయా ॥3॥

1. అల సైన్యములకు అధిపతియైన ఆ దేవుని స్తుతించెదము
అల సాంద్రములను దాటించిన ఆ యెహోవాను స్తుతించెదను ॥హల్లె॥

2. ఆకాశము నుండి మన్నాను పంపిన దేవుని స్తుతించెదము
బండనుండి మధుర జలమును పంపిన ఆయెహోవాను స్తుతించెదము ॥హల్లె॥

## Song No.135

పల్లవి: స్తోత్రము సేయరే–సోదరులారా మనాత్మలతో తండ్రిన్
ధాత్రిని మన పర–మాత్ముని వాక్కులు స్తోత్రములో గలిపి ॥స్తోత్ర॥

1. మరల విచటం గూ–డుదుమో లేదో– మనమందర మింకను
త్వరలో మన పరలోకపు తండ్రి తోడనుందు మేమో ॥స్తోత్ర॥

2. ఇచ్చట ప్రేమల కిదియే కడవరి – వచ్చియున్నదేమో
యచ్చట మనమందరము గలిసికొని – యానందింతుముగా ॥స్తోత్ర॥

3. ఎక్కువ ప్రేమలు – చక్కని స్తోత్రము – లక్కడ మనమంత
మిక్కిలి ప్రియుండగు దేవుని కిడుదు – మొక్క మనసుతోను ॥స్తోత్ర॥

4. కన్నీరుండదు – చావు కష్టము – లెన్నిటి కండవుగా
పన్నుగ మన శృం–గారపు బ్రతుకు – లెన్న కుండవుగా ॥స్తోత్ర॥

5. మ్రోగును వీణెలు–సాగును పాటులు–సతతముగా నచట
రాగము లెంతో రమ్మమైన యుండన్ – బాగింతనలేము ॥స్తోత్ర॥

6. గొఱ్ఱెపిల్ల రక్తము – విలు వచ్చట– గొప్పది అందుముగా
గరుతరమగు మన దేవుని ప్రేమను – కూర్మితో జూతుముగా ॥స్తోత్ర॥

## Song No.136

పల్లవి: సమానులెవరు ప్రభో– నీ – సమానులెవరు ప్రభో = సమస్త మానవ–
శ్రమాను భవమున్ – సహించి వహించి– ప్రేమించగల నీ ॥సమాను॥

1. చర్చి సమాన తత్వము - సహోదరత్వము = సమంజసముగాను-
మాకు దెలుప నీ ॥సమాను॥
2. పదార్థమై భవ - శరీర మొసగిన = పరోపకారా - నరావ తార నీ
॥సమాను॥
3. దయా హృదయ యీా - దురాత్మ లెల్లరిన్ = నయాన భయాన -
దయాన బ్రోవ నీ ॥సమాను॥
4. ఓ పావనాత్ముడ - ఓ పుణ్య శీలుడ = పాపాత్ములను బ్రోవ -
పరమాత్మ సుత నీ ॥సమాను॥

## Song No.137

పల్లవి: కొనియాడతరమే నీకృపను దేవా- వర్ణింప వశమే నీ ప్రేమ దేవా

1. నీ సన్నిధికి నే పయనింప స్వామి
నీ మార్గమును నాకు కనుపరచుమయ్యా
నీత్రోవలో నన్ను నడిపించవయ్యా ॥కొని॥
2. ఓ నీతి సూర్యుడా సీయోనురాజా
ప్రసరించవయ్యా ఫలియింతు నీలో
ఫలియించి నిన్నే ప్రకటింతునయ్యా ॥కొని॥

## Song No.138

పల్లవి: ఎంతదూరమైన అది ఎంతభారమైనా
ఏసువైపు చూడు నీ భారమంత తీరు - తీరానికి చేరు ॥2॥

1. నడచి నడచి అలసిపోయినావా
నడువలేక సొమ్మసిల్లు నిలిచిపోయినావా ॥2॥
కలువరిగిరి దనుక సిలువమోసిన
నజరేయుడేసు నీముందు నడువగా ॥2॥ ॥ఏసువైపు॥
2. తెలిసి తెలిసి జారిపోయినావా
తెలియరాని చీకటిలో చిక్కుబడినావా ॥2॥
నిశీధిలో ప్రకాశించు చిరంజీవుడు
పరంజ్యోతి ఏసు నీ ముందు నడువగా ॥2॥ ॥ఏసువైపు॥

## Song No.139

పల్లవి: యేసుతో ఠీవిగాను పోదుమా! అడ్డుగా వచ్చు వైరి గెల్వను -
యుద్ధ నాదంబుతో బోదము ॥యేసుతో॥

1. రారాజు సైన్యమందు చేరను - ఆ రాజు దివ్యసేయచేయను -
యేసు రాజు ముందుగా ధ్వజముబట్టి నడువగా -
యేసుతో ఠీవిగాను వెడలను ॥యేసుతో॥

2. విశ్వాస కవచమును ధరించుచు – రారాజు ఆజ్ఞ మదిని నిల్పుచు –
అనుదినంబు శక్తిని బొందుచున్న వారమై –
యేసుతో ఠీవిగాను వెడలను ॥యేసుతో॥
3. శోధనలు మనల చుట్టివచ్చినా – సాతాను అంబులెన్ని తగిలినా –
భయములేదు మనకిక ప్రభువుచెంత నుందుము –
యేసుతో ఠీవిగాను వెడలను ॥యేసుతో॥
4. ఓ యువతి యువకులార చేరుడి – శ్రీ యేసురాజు వార్త చాటుడి –
లోకమంత ఏకమై యేసునాధు గొల్వను –
సాధనంబెవరు నీవు నేనగా ॥యేసుతో॥

## Song No.140

పల్లవి: నా ఆశలుపురము ఊహలు సౌదము నీవేనయ్యా
నా జీవన మనుగడ మాదిరి నీవై నిలిచావయ్యా
నా జీవమునకు మార్గము నీవు జీవితమునకు
అర్థమునీవు ఓత్యాగమా, ఆ శిలువ సాక్షమా
ఓ క్షేమమా నిజ క్రీస్తు నామమా

1. దీనులైన వారిని దీవించినావు
పేదలైన వారిని ప్రేమించినావు
పాదములు తాకిన పాపిని మన్నించావు ॥2॥
జీవములులికిన మాటలు భోదించావు
ఓ త్యాగమా, ఆ సిలువ సాక్షమా
ఓ క్షేమమా, నిజక్రీస్తు నామమా... ॥నా ఆశలు॥
2. మృతుడనైతిగాని ఇదిగో సజీవుడను
సదాకాలము నీతో వుందు వాడనన్నావు
సర్వలోక సామ్రాజ్య అధిపతినన్నావు ॥2॥
నిన్న నేడు రేపు ఎపుడు ఏకరీతిగున్నావు
ఓ త్యాగమా ఆ సిలువ సాక్షమా
ఓ క్షేమమా నిజక్రీస్తు నామమా ॥నా ఆశలు॥

## Song No.141

పల్లవి: మహాదేవా యేసునాధ
సదానీదు సన్నిధి సుధామధురగానమే
నేపాడగా సంగీతమై ॥2॥
1. మరవలేను నీదు ప్రేమ మరువలేను నీ సిలువ
మరపురాని త్యాగమే మరువలేనయ్యా ॥2॥

నాదు పాపభారమే నీదుప్రేమధారగా
జాలువారె నా సిలువ మ్రానుపై .... ॥2॥ ॥మహాదేవా॥

2. మనసులోని ప్రేమ వీడి
మరచిపోయి నీతిదారి –
పరము నందు ధ్యానమే నరులదారిగా ॥2॥
కరువుకాటకాలతో పతనమైన దారిలో
జనము పయనమాయే నీదురాకకై ॥2॥ ॥మహాదేవా॥

## Song No.142

పల్లవి: తెలిసి తెలియని పాపము లెన్నో
చేసిచేసి విసిగించితి
నీకు నేను దూరస్తుడనై – నీచకార్యములు చేసితి
దేవా యేసయ్యా దేవా యేసయ్యా ॥2॥

1. మూగ బొమ్మకు మ్రొక్కి మోసపోతినే
గమ్యము కానక తిరిగితిని
ఏదారి తెలియక తప్పిపోతినే ॥2॥
తిప్పలు పడిపోతినే ॥దేవా॥

2. బలియర్పణలను కోరవులే
దాహన బలులను తెమ్మనలేదు ॥2॥
విరిగినలిగిన మనస్సే దేవాలయం ॥2॥
దేవాలయం ॥దేవా॥

3. మట్టివాడనైన నన్ను త్రోసివేయక
జీవము పోసి వెలిగించితివి ॥2॥
నా గురి నీవని నమ్మితినయ్యా
రక్షించినా నాయేసునాథ ॥2॥ ॥దేవా॥

## Song No.143

పల్లవి: దాన్యా ద్రాక్షారసముల కన్నా
అధికమైన సంతోషము
నా హృదయములో నింపినావయ్యా – యేసయ్యా ॥2॥

1. అపరంజికన్నా మిన్నా – జుంటే తేనె దారలకన్నా –
మధురము అతి మధురము
నా జిహ్వాకు ఆహారము ॥2॥ ॥దాన్యాద్రాక్ష॥

2. చక్కి సీను నమ్మినా నేనే ఒంటరినైనా
   కర్జూరపు వృక్షమువలె చిగురించెదనూ ॥2॥
   చిగురించెదనూ ఆనందించెదనూ
   అనుదినము వర్థిల్లెదను ॥2॥ ॥దాన్యాద్రాక్ష॥
3. నా దాగు చోటు నీవే
   నా ఆశ్రమ దుర్గము నీవే ॥2॥
   నాకోటయు నా కొండయు
   నా నివాస్థలము నీవయ్యా ॥2॥ ॥దాన్యాద్రాక్ష॥
4. గొర్రెపిల్ల రక్తములో కడుగబడి
   కర్జూరపు మట్టలు, పట్టుకొని ॥2॥
   పాడుచూ స్తుతి చేయుచూ
   సింహాసనం యెదుట నిలుతును ॥2॥ ॥దాన్యాద్రాక్ష॥

## Song No.144

పల్లవి: దీనదయాళుడా యేసా
   నీ దాసుని ప్రార్థన వినుమా
   దేవా యేసయ్యా – నా ఆర్తధ్వని వినుమయ్యా ॥2॥
1. తల్లిగర్భమున మొదలుకొని – నన్నాదుకొన్నది నీవేగదా ॥2॥
   సహాయకులెవరు లేరిలలో – నీవేల దూరముగున్నావు ॥2॥ ॥దీన॥
2. అడుగుడి మీకియ్యబడును వెదకుడి మీకు దొరకున్ ॥2॥
   ప్రతివాడు అడిగి పొందునని – అభయమునిచ్చిన యేసయ్యా ॥2॥
3. విడువను ఎడబాయెనని వాగ్ధానమిచ్చిన యేసయ్యా ॥2॥
   స్తోత్రించెదను సమాజములో సేవించెదను నీ నామమును ॥2॥

## Song No.145

పల్లవి: స్తుతియు మహిమ ఘనతనీకే యుగయుగముల వరకు
   ఎంతో నమ్మదగిన దేవా
1. మా దేవుడవై – మాకిచ్చితివి – ఎంతో గొప్ప శుభదినము ॥2॥
   మేమందరము ఉత్సహించి–సంతోషించెదము ॥2॥
   కొనియాడెదము– మరువబడని–మేలులు చేసెనని ॥2॥ ॥స్తుతి॥
2. నీ ఒక్కడవే గొప్ప దేవుడవు – ఘనకార్యములు చేయుదువు
   నీదు కృపయే నిరంతరము – నిలిచియుండునుగా ॥2॥
   నిన్ను మేము ఆనందముతో – ఆరాధించెదము ॥2॥ ॥స్తుతి॥
3. నీవే మాకు పరమ ప్రభుడవై – నీ చిత్తము నెరవేర్చితివి ॥2॥
   జీవమునిచ్చి నడిపించెదవు – నీ ఆత్మ ద్వారా ॥2॥
   సేవించెదము సమభూమి గల ప్రదేశములో నిన్ను ॥2॥ ॥స్తుతి॥

4. చరి భరియించితివి శ్రమలు నిందలు – ఓర్చితివన్నీ మా కొరకు ॥2॥
మరణము గెల్చి ఓడించితవి – సాతాను బలమున్ ॥2॥
పరము నుండి మాకైవచ్చి – ప్రభుయేసు జయము ॥2॥ ॥స్తుతి॥

## Song No.146

పల్లవి: సందేహమేల – సంశయమదేల
ప్రభు యేసుగాయములను పరికించిచూడు
గాయాలలో నీవ్రేలు తాకించి చూడు

1. ఆ ముండ్ల మకుటము నీకై – ధరియించెనే
నీ పాప శిక్షను యేసు భరియించెనే ॥2॥
ప్రవహించె రక్తధార నీ కోసమే
కడు గోర హింసనొందె నీ కోసమే ॥2॥ ॥సందేహ॥
2. లోకాన ఎవ్వరునీకై మరణించరు
నీ శిక్షలను భరియింప సహియింపరు ॥2॥
నీ తల్లియైన గాని నిను మరచునే
ఆ ప్రేమ మూర్తి నిన్ను మరువజాలనా ॥2॥ ॥సందేహ॥
3. ఎందాక యేసుని నీవు ఎరుగకుందువు
ఎందాక హృదయము బయట నిలువ మందువు ॥2॥
యేసయ్య ప్రేమ నీకు లోకువాయెనా
యేసయ్య సిలువ సూవార్త చులకనాయెనా ॥2॥ ॥సందేహ॥
4. ఈ లోక బోగాలను వీడజాలవా
సాతాను బందకమందే సంతసింతువా ॥2॥
యేసయ్య సహనము తోడ చెలగాటమా
ఈ నాడే రక్షణ దినము గ్రహియించుమా ॥2॥ ॥సందేహ॥

## Song No.147

పల్లవి: యేసు ప్రభును స్తుతించుట – యెంతో యెంతో మంచిది ॥2॥

1. మహోన్నతుడా నీనామమును – స్తుతించుటయే బహు మంచిది
హల్లెలూయా – హల్లెలూయా– హల్లెలూయా– హల్లెలూయా ॥2॥
2. విలువైన రక్తము సిలువలో కార్చి – కలుషాత్ములను ప్రభుకడిగెను ॥హల్లె॥
3. ఎంతో గొప్ప రక్షణనిచ్చి – వింతైన జనముగా మము జేసెను ॥హల్లె॥
4. మా శైలము మాకేడము – మా కోటయు మా ప్రభువే ॥హల్లె॥
5. ఉన్నత దుర్గము రక్షణ శృంగము – రక్షించువాడు మన దేవుడు ॥హల్లె॥
6. అతి సుందరుడు అందరిలోన–అతి కాంక్షనియుడు అతి ప్రియుడు ॥హల్లె॥
7. రాత్రింబవళ్ళు వేనోళ్ళతోను స్తుతించుటయే బహుమంచిది ॥హల్లె॥

## Song No.148

పల్లవి: యేసయ్యా యేసయ్యా యేసయ్యా యేసయ్యా
నిన్నే నిన్నేనే కొలుతునయా నీవేనీవే నారాజువయ్యా

1. కొండలలో లోయలలో అడవులలో ఎడారులలో
నన్ను గమనించినావా నన్ను నడిపించినావా
యేసయ్యా యేసయ్యా యేసయ్యా యేసయ్యా ॥నిన్నే॥

2. ఆత్మీయులే నన్ను అవమానించగా అన్యులే నను అపహసించగా
అండ నీవైతివయ్యా నా కొండ నీవే యేసయ్యా.. యేసయ్యా ॥4॥

3. మరణచ్ఛాయలో మెరిసిన నీ ప్రేమ నలిగిన బ్రతుకున కురిసిన నీ కృప
నన్ను బలపరచెనయ్యా నిన్నే ఘనపరతునయ్యా యేసయ్యా..యేసయ్యా॥4॥

4. వంచెన వెంచెన ఓరిగిన భారాన్న పొసగక విసిగిన విసిరే కెరాటాన్నా
కలలా కడతేర్చినావా – నీవలలో నను మోసినావా యేసయ్యా ॥4॥

## Song No.149

పల్లవి: యేసు చావొందే సిలువపై నీకొరకే నాకొరకే
ఎంతో గొప్ప శ్రమ నోర్చెను నీ కొరకే నా కొరకే

1. నదివలె యేసురక్తము – సిలువలో నుండి ప్రవహించె ॥2॥
పాపము కడిగి మలినము తుడిచి ఆ ప్రశస్తరక్తమే ॥2॥ ॥యేసు॥

2. నేడే నీపాపము లొప్పుకో – నీపాపడాగులు తుడుచుకో ॥2॥
నీ ఆత్మ తనువు శుద్ధిపరచుకో – క్రీస్తుయేసు రక్తములో ॥2॥ ॥యేసు॥

3. పాపశిక్ష పొంద తగియుంటిమి మనశిక్ష ప్రభువే సహించెను
నలుగగొట్టబడె పొడవబడె నీకై – అంగీకరించు యేసుని” ॥యేసు॥

## Song No.150

పల్లవి: ప్రభువా నీలో జీవించుట – కృపా బాహుళ్యమే
నా యెడ కృపా బాహుళ్యమే

1. సంగీతమూలాయె – పెను తుఫానులన్నియు
సమసిపోవునే – నీ నామ స్మరణలో
సంతసమొందె – నా మది యెంతో ॥ప్రభువా॥

2. పాప నియమమును – బహుదూరముగా చేసి
పావన ఆత్మతో పరిపూర్ణమై
పాద పద్మమ్మెత్తుకొనెదను ॥ప్రభువా॥

3. నీలో దాగినది కృప సర్వోన్నతముగా
నీలో నిలచి – కృపలనుభవించి నీలోనే యుగయుగములు నిల్చెద ॥ప్రభువా॥

4. నూతన వధువునై - శుద్ధ వస్త్రములు ధరించి
నూతనమైన శుభాకాంక్షలతో
నూతన షాలేమై - సిద్ధమౌవుదు నీకై ॥ప్రభువా॥

## Song No.151

పల్లవి: ఓ యువతీ, యువకా - ఓ యవ్వనుండా
ఏసుని సిలువ గురుతుందా– ఏసుని సిలువ ఎరుకుందా

1. దన వంతుదేసు దయనెంచి నీపై - దరిద్రుడయ్యేను గురుతుందా
దాసుని రూపంబు దోషంబు నెంచక - దోసిలొగ్గెను యెరుకుందా ॥ఓ॥
2. కత్తులు గుదియలు ఎదనుంచి యూదులు - ఎదిరించిరేసుని గురుతుందా
బంధించి ఏసును దొంగనుబోలి దూషించి ఉమ్మివేసి ఎరుకుందా ॥ఓ॥
3. శిరమునందు ముండ్లను నాటి శిలువను మోపిరి గురుతుందా
వీదుల వెంట వేధించేరేసుని ఎరయాయె కొరడాలకెదురుండా ॥ఓ॥
4. మిట్ట మధ్యాహ్నము కల్వరి గుట్టపై కొట్టబడె సిలువను గురుతుందా
చట్టుబండపై యవ్వన రక్తము వరదవలె ప్రవహించె గురుతుందా ॥ఓ॥
5. ఏలీ ఏలీ లామా సబక్తాని ఎలుగెత్తి అరచెను గురుతుందా
బండలు పగులు కొండలు కదల బలియాయె ప్రభు యేసు తెలిసిందా॥ఓ॥
6. యౌవనమందె కాడిని మోయుట నరునికి మేలని యెరుకుందా
యౌవ్వనమందె ఏసుని నమ్మి సిలువను మోయుట తెలిసిందా ॥ఓ॥

## Song No.152

పల్లవి: సార్వత్రికమైన సంఘపు అంగమా వేదాయపాళెపు
సువర్ణ దీప స్థంబమా యేసు వీపును ఆనుకొని కోనసాగుమా
ఈ అరణ్యమునందు యానము చేయుమా

1. జలదారు వృక్షము క్రింద నన్నిల లేపగా
జయ క్రీస్తు నీకిల శిరస్సుగా ఉదయించెనే
పరిశుద్ధమైన ప్రవర్తనము నీశ్వాసగా
వాక్య ఉదక పవిత్ర స్నానము చేయుమా ॥సార్వ॥
2. జీవమిచ్చెడి సంఘమా నిన్నేల నిలపగా?
మలినమైనను ముడతయైనను కలుగక
మహిమగల ప్రభు సంఘమై రాజిల్లగా
వాక్యమే అధారముగా జీవించుమా ॥సార్వ॥
3. ఇన్ని నాళ్ళుగా నీ సుదీర్ఘ ప్రయాణము
క్షేమకరమై సాగెనా ప్రభు సేవలో

చత్రి
శ్వేతజాతి జనాళి సేవా త్యాగము
నీ స్వజాతికి మేలుకరమై నిలచెగా ॥సార్వ॥
4. యేసు ప్రభుని కృపాకటాక్షము చూపగా
నీదు ప్రాకారంబు స్థిరమై నిలిచెగా
ఆయనే నీయందు లేనిచో నీ గతి
గబ్బిలాయిల నిలయమై జీవించగా ॥సార్వ॥

## Song No.153

పల్లవి: ఓ పరదేశీ – ఓ ప్రవాసీ
ఎడారి జీవితవాసి – గుడారయాత్ర నివాసి ... ॥2॥
అ.ప : పయనము ఏదరికి – సాగుము క్రీస్తుతో కలసి ॥2॥
1. నిచ్చోట ఎరుగనిపువ్వ – ఇలనీటిబుడగవు నీవు
ఆవిరి వంటిదికాదా బ్రతుకు – రాదేమి నీవెంటకడకు
ధరణియేశాశ్వితమా నీపురమిదికాదు సుమా ॥2॥ ॥పయనము॥
2. అల్పకాల బోగంబుల కొరకు ఆశలు ఇంకెంత వరకు
స్వల్పకాల ఈ సుఖములు కొరకు ఆరాటమింకెంత వరకు ॥2॥
పరుగులు తియకుమా పిలుపిది నీకె సుమా ॥2॥ ॥పయనము॥
3. నశించు నిన్నే వెదకుచూ వచ్చె నాదుడు యేసు నేడు
నీ హృదయాన నివశించుటకు కోరెను ఆ యేసు నేడు ॥2॥
కొండల కోనలలో నెమ్మది లేదు సుమా ..... ॥2॥ ॥పయనము॥

## Song No.154

పల్లవి: ఏ వ్యక్తినైనా ఏస్థితియందైనా
ఎంతగానో ప్రేమించు ప్రేమా
ఎన్నడూ దాటిపోని ప్రేమ ॥2॥
ప్రేమ ప్రేమ ప్రేమ ప్రేమ ప్రేమ ప్రేమ ॥2॥
అన్ని కాలములలో ఉన్న ప్రేమ
అందరి ప్రేమించు యేసు ప్రేమ ॥ప్రేమ॥
1. తారతమ్యము చూపని ప్రేమ
తరిగిపోని యేసు దివ్యప్రేమ ॥2॥
తగని వారినెల్ల తన సొత్తుగనెంచి ॥2॥
తన సొత్తుగా చేసుకున్న ప్రేమ
తన రాజ్యమునకు పిలిచిన ప్రేమ ॥2॥ ॥ప్రేమ॥
2. దివి నుండి భువికేగిన ప్రేమ
దీనుల రక్షించిన ఘనప్రేమ ॥2॥

దోషిని క్షమియించి దోషము తొలగించి ॥2॥
సిలువలో బలియైన యేసుప్రేమ
ఏ దోషము లేని గొప్ప ప్రేమ ॥2॥ ॥ప్రేమ॥
3. శక్తివంతమైన యేసుప్రేమ
తన రక్తనిభందన ఈ ప్రేమ ॥2॥
ధరబాంధవ్యాలు తెగిపోయినగాని ॥2॥
విడిపోని బంధము ఈ ప్రేమ
కడ శాశ్వతమైనది ఈ ప్రేమ ॥2॥ ॥ప్రేమ॥

## Song No.155

పల్లవి: మాయమయ్యే లోకంలో ఓరన్నా ఓరన్నా
సోదిచెప్పి మోసం చేసే రోజుల్లో శాంతి లేక
తిరుగులాడే మాయన్నా మాయన్నా
1. జ్ఞానివి నీవని అనుకొంటావు – గ్రుడ్డివి నీవని ఎరుగకుంటివా
సృష్టికర్త యేసునీ మరచిపోతిరే – సృష్టమునకు పూజచేసి
మోసపోతిరే ఇప్పుడైనా ప్రభువుని నమ్మరా అన్న
అక్క , చెల్లే, తమ్ముడా ॥మాయమయ్యే॥
2. ధనమే లోకమని అనుకుంటావు – దినమే ముఖ్యమని ఎరుగకుంటివా
దినము గడవగానో చేరేది కాటికి – సమయముండగానే
యోచించి చూడారా – ఇప్పుడైనా ప్రభువుని నమ్మరా
అన్న, అక్క, చెల్లి, తమ్ముడా ॥మాయమయ్యే॥

## Song No.156

పల్లవి: అన్నా యేసయ్యను నమ్మన్నా – నీ జీవితములో
ఏ కొదువా రానే రాదన్న
1. పార్టీని నమ్ముకుంటే – ప్రాణాలే పోతాయన్నా
లోకాన్ని నమ్ముకుంటే – నరకానికి పోతావన్నా ॥2॥
యేసయ్యను నమ్ముకుంటే – ఎంతో సంతోషమున్నా
ఎంతో ఆనందమన్నా ॥అన్న॥
2. యాత్రలు చేసినగాని – ఏటేట పోయేనుగాని
నీ పాపం పోదురన్నా – ఈ హృదయం మారదన్నా ॥2॥
పాపిని అని ఒప్పుకుంటే ప్రభువే రక్షించునన్నా
పరలోకం చేర్చునన్న ॥అన్న॥
3. పాపిని ప్రేమించి ప్రభు యేసే వచ్చాడన్నా
పాపిని రక్షింప ప్రాణాన్నే పెట్టాడన్నా

చ॥ మరణాన్ని గెలిచాడన్నా – మరి తిరిగి లేచాడన్నా
ఆ యేసే మార్గమున్నా – సత్యమన్నా జీవమన్నా ॥అన్న॥

## Song No.157

పల్లవి: నా వేదనలో – వెదకితిని
శ్రీయేసుని – పాదాలను ॥2॥
నా మనస్సులో – కోరితిని
నీ రూపమునే – దీనుడనై ॥2॥ ॥నా వేదన॥

1. వేకుజాములో – విలపించితిని
నా పాపములో – వ్యసనములో ॥2॥
ఓదార్చుము – విసుగొందక
నీ కృపలో – నా ప్రభువా ॥2॥ ॥నా వేదన॥

2. నీ హస్తములో – నిదురింప జేయుమా
నీ ప్రేమలో – లాలించుమా ॥2॥
ఓదార్చుము – విసుగొందక
నీకృపలో – నా ప్రభువా ॥2॥ ॥నా వేదన॥

## Song No.158

పల్లవి: ప్రేమసాగరా! ఈ ధరమరణ ఎడారిలోన
దారి తప్పితిన్ నీ మధుర స్వరము వినబడి
నీ దరికి చేరితిన్ – దరికి చేరితిన్

1. శత్రువైన సాతాను యుక్తిలోన పడితినయ్యా ॥2॥
ముక్తిదాత యేసుక్రీస్తు శక్తినన్ తప్పించెనయ్యా ॥ప్రేమ॥

2. చేయరాని పనులుచేసి గాయపరచినాను నిన్ను ॥2॥
చేయకుండా కాని పనులు కాయుమయ్య కరుణజూపి ॥ప్రేమ॥

3. కన్న తండ్రి ప్రేమ యెరుగకున్న పామరుండనయ్యా ॥2॥
అన్న యేసు సిలువ నాదు కన్నులు వెలిగించెనయ్యా ॥ప్రేమ॥

4. గుండెలదిరి పోయెనాకు కొండమీద ప్రియునిగాంచి ॥2॥
చిందె యేసు రుధిరము నా బండవంటి హృదయం కరుగ ॥ప్రేమ॥

5. కాలమెల్ల గడిచిపోయె చాలునింక లోక బ్రతుకు ॥2॥
మేలుకొలుపు కలిగె నీదు జాలి గొలుపు పిలుపు వినగ ॥ప్రేమ॥

## Song No.159

పల్లవి: సిలువలో – ఆ సిలువలో – ఆ ఘోర కల్వరిలో
తులువల మధ్యన వ్రేలాడిన యేసయ్యా
వెలియైన యేసయ్యా – బలియైన యేసయ్యా
నిలువెల్ల నలిగితివా – నీవెంత అలసితివే ॥సిలువలో॥

1. నేరము చేయని నీవు - ఈ ఘోర పాపి కొరకు
భారమైన సిలువ మోయలేక మోసావు
కొరడాలు ఝుల్లున చీల్చేనే నీ సుందర దేహమునే
తడిపినే నీ తనువునే రుధిరంపు ధారలే ॥వెలి॥
2. వధకు సిద్ధమైన గొర్రె పిల్లవలె
మోమున ఉమ్మివేయ నీవు మౌనుని వైనావే
దూషించి అపహసించి హింసించిరా నిన్ను
ఊహకు అందదు నీ త్యాగమేసయ్యా ॥వెలి॥
3. నాదు ఘోరపాపం నిను సిలువకు గురిచేసెన్
నాదు దోషమే నిను అణువణున హింసించెనే
నీవుకార్చిన రక్తధారలే నా రక్షణకాధారం
సిలువను చేరేదం విరిగిన హృదయముతోను ॥వెలి॥

## Song No.160

పల్లవి: సీయోను పాటలు - సంతోషముగ
పాడుచు సీయోను వెళ్ళుదము
1. లోకాన శాశ్వతానందమేమియు - లేదని చెప్పెను ప్రియుడేసు
పొందవలె నీ లోకమునందు - కొంతకాల మెన్నో శ్రమలు ॥సీయోను॥
2. ఐగుప్తును విడిచినట్టి మీరు - అరణ్యవాసులే యీ ధరలో
నిత్య నివాసము లేదిలలోన - నేత్రాలు కానాను పై నిలుపుడి ॥సియోను॥
3. మారాను పోలిన చేదైన స్థలముల ద్వారా పోవలసియున్ననేమి
నీ రక్షకుండగను యేసే నడుపును - మారని తనదుమాటనమ్ము॥సీయోను॥
4. ఐగుప్తు ఆశలన్నియు విడిచి - రంగుగ యేసుని వెంబడించి
పాడైన కోరహు పాపంబుమాని-విధేయులై విరాజిల్లుడి ॥సీయోను॥
5. ఆనందమయ పరలోకంబు మనది - అక్కడ నుండి వచ్చునేసు
సీయోను గీతము సొంపుగ కలసి-పాడెదము ప్రభుయేసుకుజై ॥సీయోను॥

## Song No.161

పల్లవి: క్రీస్తే సర్వాధికారి - క్రీస్తే మోక్షాధికారి
క్రీస్తే మహోపకారి - క్రీస్తే ఆ సిల్వధారి
1. ముక్తి విధాతనేత - శక్తి నొసంగుదాత
భక్తి విలాపస్రోత - పరమంబు వీడె గాన ॥కీస్తే॥
2. దివ్యపథంబు రోసి - దైవంబు తోడుబాసి
దాసుని రూపుదాల్చి - ధరణి కేతెంచెగాన ॥క్రీస్తే॥

3. శాశ్వత లోకవాసి – సత్యామృతంపురాశి
శాప భారంబు మోసి – శ్రమల సహించెగాన ॥క్రీస్తే॥
4. సైతాను జనము గూల్చన్ – పాతాళమునకు పంపన్
నీతిపథంబు బెంప – రుధిరంబు గార్చెగాన ॥క్రీస్తే॥
5. మృత్యువు ముల్ల త్రుంపన్ – నిత్యజీవంబు బెంపన్
మర్త్యాళిభయము దీర్పన్ – మరణంబు గెలిచెగాన ॥క్రీస్తే॥
6. పరమందు దివిజులైన – ధరయందు మనుజులైన
ప్రతి నాలుక మోకాలు – ప్రభునే భజించుగాన ॥క్రీస్తే॥
7. ఈ నామమునకు మించు – నామంబు లేదటంచు
యెహోవ తండ్రి యేసున్ – హెచ్చించినాడుగాన ॥క్రీస్తే॥

## Song No.162

పల్లవి: యేసుని స్తుతియించువారు – నిత్యజీవము నొందెదరు
ఆనందముతో దినదినము – సంతోషముతో నుందురు
ఆ...... హల్లెలూయా ఆ..... హల్లెలూయా ॥యేసుని॥
1. వాడాబారని ఆకువలె – దినదినము ఫలమొందెదరు
జీవజలము నదిఒడ్డున – వృక్షమువలె పెరిగెదరు
ఆ....హ... హల్లెలూయా ఆహ్ హల్లెలూయా ॥యేసుని॥
2. చీకటిలో నుండి వెలుగునకు – మరణము నుండి జీవముకు
చేయి విడువక తనతో కూడా – యేసే నడిపించును
ఆ..హా.. హల్లెలూయా ఆహా... హల్లెలూయా ॥యేసుని॥
3. చీకుచింతలు కలిగినను – చెరలో దుఃఖము కలిగినను
కనురెప్పవలె కాపాడి – యేసే నడిపించును
ఆహా... హల్లెలూయా ఆహా... హల్లెలూయా ॥యేసుని॥
4. నడిసాంద్రములో పయనించినా – నట్టడవులలో నివసించినా
ఎన్నడు విడువక మరువకను – యేసే తోడుండును
ఆహా.... హల్లెలూయా ఆహా... హల్లెలూయా ॥యేసుని॥

## Song No.163

పల్లవి: స్తుతి గానములతో నేను – నా దేవునీ స్తుతించెదనూ
నీ జీవితమంతా ప్రభు కొరకై – నేయిల జీవించెదనూ
ప్రభూ కొరకై నిలచెదనూ
1. ఆది అంతము నీవే .... ఆధార భూతుడ నీవే
ప్రతి జీవిని ప్రేమించి పోషించు ప్రాణదాత నీవే
నీ ప్రేమలో... నీ నీడలో నిలుపుము నీకే స్తోత్రము ॥స్తుతి॥

2. చక్రీ లోకమంత నీరాకకై వేచి యుండెను నాప్రభూ
మేఘ వాహనంబు మీద మేటి దూత గణముల తోడా
వేవేగమే రానైయున్న రారాజా – నీకై స్తోత్రము ॥స్తుతి॥

## Song No.164

పల్లవి: తంబుర సితార నాధముతో క్రీస్తుని వేడగరారండి
ఇద్దరు ముగ్గురు కూడిన చోట ఉంటాననిన స్వామికే

1. పాపులకై దిగివచ్చెనట – రోగుల కే వైద్యుడని
పాపుల పంక్తిని కూర్చొని ఆ.......ఆ.......ఆ.....
విందులు చేసిన యేసునకే
పేదల పాలిట పెన్నిధికే ॥తంబుర॥

2. ప్రతి హృదయం ప్రభుమందిరమై
వెలుగులతో విలసిల్లె
నీశోధనలను ప్రమిదలుగా ఆ...... ఆ..... ఆ.....
నరకాగ్నిలో పడవేసి క్రీస్తును చేరగ పరుగిడరా..... ॥తంబుర॥

## Song No.165

పల్లవి: పరదేశుల మో ప్రియులారా మన పురమిదిగాదెపుడు నిజముగ ॥పర॥

1. చిత్ర వస్తువులు – చెల్లెడి యొక విచిత్రమైన సంత–లోకము ॥పర॥
2. సంత గొల్లు క్షమ–సడలిన చందం–చాతయు–సద్ధణగున్ నిజముగా ॥పర॥
3. స్థిరమని నమ్మకు – ధర యెవ్వరికిని= బరలోకమె స్థిరము నిజముగ ॥పర॥
4. మేడలు మిద్దెలు – మేలగు సరకులు= పాడై కనబడవే– నిజముగ ॥పర॥
5. ధనదాన్యంబులు – దొరగక మానవు= పనిపాటలు పోయె–నిజముగ ॥పర॥
6. ఎన్నినాళ్ళ మన మిలలో బ్రతికిన= మన్నైపోవునుగా దేహము ॥పర॥
7. వచ్చితి మిచటికి వట్టిహస్తముల = దెచ్చిన దేదియు లేదు గదా ॥పర॥
8. ఎట్లు వచ్చితిమి–యాలోకమునకు = అట్లువెళ్లవలయున్ మింటికి ॥పర॥
9. యేసు నందు విశ్వాసం బుంచిన వాసిగ నిన్ను జేర్చున్ – బరమున ॥పర॥
10. యేసే మార్గము – యేసే సత్యము = యేసే జీవముగా నిజముగ ॥పర॥

## Song No.166

పల్లవి: రండి రండి యేసుని యొద్దకు – రమ్మనుచున్నాడు
అ.ప : ప్రయాసపడి భారము మోయువారలు
ప్రభునిచెంతకు పరుగిడి వేగమె

1. యేసుని పిలుపు వినియు నింక – యోచింపరేల
అవనిలో అగచాట్లపాలైన
అబ్బురు శాంతి ఆత్మకు నిలలో ॥రండి॥

2. చరి కరువు రణము మరణము చూచి – కలుగదు మారుమనసు
ప్రవచనములు సంపూర్ణము లాయెను
యూదులు తిరిగి వచ్చుచున్నారు ॥రండి॥
3. ప్రభు యేసు నీ కొరకై తనదు – ప్రాణము నిచ్చెగదా
సిలువను రక్తము చిందించియును
బలియాయెను ఆ ఘనుడు మనకై ॥రండి॥
4. యేసుని నామమునందే పరమ– నివాసము దొరకును
ముక్తిని పాప విమోచనమును
శక్తిమంతుడు యేసే యిచ్చును ॥రండి॥
5. నేనే మార్గము నేనే సత్యము – నేనే జీవమును
నేనే గాకింకెవ్వరు లేరని
యెంచి చెప్పిన యేసుని మొద్దకు ॥రండి॥

## Song No.167

ఓ...... ఓ........ ఓ........ ఓ........ ఓ
1. మేఘాలలో బాహాటముగా
పిలిచే స్వరమును విన్నావా
ఎంత మధురమో ఎంతకదలిక
2. కన్నవారి కన్న ఎంత మృధువైనది
ఉన్నవారి కన్న ఎంతో బలమైనది
బంధువుల కన్న ఎంతో శ్రేష్టమైనది
విన్నావా ఎప్పుడైన ఆదియే యేసుపిలుపు
ఎంతమధురమో ఎంత కదలిక ఓ.... ఓ.... ఓ...
3. ఆదామును పిలిచినది ఆ సర్పమే
అబ్రహాముతో మాట్లాడినది ఆ స్వరమే
సీనాయిలో పిలిచినది మోషేను
మన పితరుల నెందరిని పిలచినది ఆస్వరమే
నిన్ను నన్ను పిలువగా ప్రభువుని కలిసుండిన
ఎంత మధురమో ఎంత కదలిక ఓ.....ఓ.....ఓ...

## Song No.168

పల్లవి: ప్రభుయేసు నా రక్షకా నొసగు కన్నులు నాకు
నిరతము నేనిన్ను చూడ
అల్ఫయు నీవే – ఓమేఘయునీవే ॥ప్రభు॥
1. ప్రియుడైన యోహాను పద్మాసులో – ప్రియమైన యేసుని స్వరూపము
ప్రియమారచూసి – బహుదన్యుడయ్యే ప్రియప్రభు నిను చూడనిమ్ము॥ప్రభు॥

2. లెక్కలేని మార్గుపడిపోతిని – దిక్కులేని వాడనైతిని
చక్కచేసి నా నేత్రాలు తెరచి – గ్రక్కున నిను చూడనిమ్ము ॥ప్రభు॥
3. ఎరిగి ఎరిగి నేను చెడిపోతిని – యేసుని గాయము రేపితిని
మోసపోతిననే దృష్టి తొలగితిని – దాసుడ నిను చూడ నిమ్ము ॥ప్రభు॥
4. కంటికి కనబడని వెన్నియో – చెవికి వినబడని వెన్నియో
హృదయ గోచరము కానివెన్నియో – సిద్ధ పరచితివా నాకై ॥ప్రభు॥
5. లోక భోగాలపై నా నేత్రాలు – సోకకుండునట్లు కృప చూపుము
నీ మహిమ దివ్య స్వరూపమును – నిండార నిను చూడనిమ్ము ॥ప్రభు॥
6. విశ్వాసకర్త ఓ యేసు ప్రభూ – కొనసాగించువాడ యేసు ప్రభూ
వినయముతో నేను నీవైపు చూచుచు– విసుగక పరుగెత్త నేర్పు ॥ప్రభు॥
7. ఎందరేసుని వైపు చూచెదరో – పొందెదరా వెల్గు ముఖమున
సందియంబులేక సంతోశించుచూ – ముందుకు పరుగెత్తెదరూ ॥ప్రభు॥

## Song No.169

పల్లవి: పరమ రాజ్యమునకు నరులు – తిరిగి పుట్టవలయు ననుచు
పరమ గురువు యేసుక్రీస్తు స్థిరము చేసెను.
1. వేదశాస్త్ర మెరిగినట్టి – యూదుల యధికారియౌ ని
కోదమనెడి పరసయుండు – మదిని దలచచున్ ॥పరమ॥
2. అతడు రాత్రి వేళ ప్రభుని – వెతకి పోయి, యెదుట
సమ్మతిని నిలిచి పిలచి పల్కె – హితవు తోడను ॥పరమ॥
3. బోదకుండ నీవు మోక్ష – నాధుడౌ యెహోవా యొక్క
వేదవార్త జెప్పెదను నీ బోధ నెఱుగుదున్ ॥పరమ॥
4. మఱియు నీవు చేయుచున్న – గురుతలెవ్వరైన దేవ
పరములేని యట్టి పాప – నరులు చేయరు ॥పరమ॥
5. అనుచు బరిసయుడు పల్కి వినుచు యేసు కనికరమున
దనకునిట్లు దెలిపె జాలి – మనసుతోడను ॥పరమ॥
6. క్రొత్త జన్మ యెవ్వడైన నెత్తకున్న మోక్షమునకు నెత్తబడ
డటంచు నిజము క్రీస్తు పల్కెను ॥పరమ॥
7. వినుచు బరిసయుడు ముసలి జనులు మరలా తల్లి గర్భ
మునను తిరుగునెట్లు బుట్టు ననుచు బల్కెను ॥పరమ॥
8. అందుకేసు తెల్పె జలము నందు నాత్మయందు జన్మ
మొందకున్న మోక్షరాజ్య – మొందరనచును ॥పరమ॥

## Song No.170

పల్లవి: భూమ్యాకాశములను సృజియించిన వాక్యం
సూర్య చంద్రులను చేసిన వాక్యం
సకల సృష్టికి జీవమిచ్చిన వాక్యం
ఆదియందు దేవుడై ఉన్న వాక్యం
అ.ప: నా నడకలు శుద్ధి పరచునది – నా నడకలు చక్కచేయునది
నీ వాక్యమే నీ వాక్యమే – దేవాయదే దేదీప్యము

1. సజీవమైనది అతి బలీయమైనదీ
రెండంచుల కత్తికంటే పదునైనదీ
ప్రాణాత్మల కీళ్ళను విభజించునట్టిది
వేవేల ఉజ్జీవం పుట్టించు నట్టిది ॥నా నడక॥
2. ఓరిమి చూపించునది – కూరిమి చేకూర్చునది
ఆకాశ విశాలములో నిలకడగా ఉన్నది
నీ వాక్యమే నను నిరతం బ్రతికించుచున్నది
నా భాదలలో వాక్యం నెమ్మది కలిగించునది ॥నా నడక॥
3. పానమిచ్చునట్టిదీ జ్ఞానమిచ్చునట్టిది
నా పాదములకు వెలుగై నడిపించుచున్నది
నా పూర్ణహృదయముతో నీ ధర్మ శాస్త్రమూ
అనుసరించి, ఆచరించి ఘనపరిచెద నీ నామం ॥నా నడక॥

## Song No.171

పల్లవి: మనసా నీవేల కృంగితివే
నీ తోడు ఎవరు లేరని....
మనసా నీవేల కుమిలితివే
నీ వెంట ఎవరు లేరనీ ॥2॥
నీవేల కుమిలితివో ఓ మనసా ॥2॥
యేసే నీ తోడు లేడా యేసే నీ వెంటరాడా..
యేసే నీ తోడు రాడా... ॥మనసా॥

1. తల్లియైన మరచునేమో, నేను మరువను
విడనాడని వాగ్దానం చేసిన ఆ తండ్రిని ॥2॥
నమ్మదగిన వాడుకాదా ఓ మనసా ॥2॥
మరి ఎందుకే మనసా, ఈ చింతా ॥2॥ ॥మనసా॥
2. అబ్రహాము నాశీర్వదించి నట్లుగా..
నిన్ను ఆశీర్వదిస్తానని ॥2॥

ఎత్తైన స్థలములలో నిను వుంచెగదా ॥2॥
మరి ఎందుకే మనసా ఈ చింతా ॥2॥
మరి ఎందుకే మనసా.. ఈ చింతా ॥మనసా॥

## Song No.172

పల్లవి: విజయ గీతముల్ పాడరే – క్రీస్తుకు జయ – విజయ గీతముల్
పాడరే – వృజిన మంతటీ మీద – విజయమిచ్చేడు దేవ –
నిజకుమారుని నామమునే – హృదయములతో –భజన
జేయుచు నిత్యమున్ ॥విజయ॥

1. మంగళముగ యేసుడే – మనకు రక్షణ – శృంగమై మరినిల్చెను
నింగిని విడచి వచ్చేను – శత్రుని యుద్ధ –రంగమందున గెల్చెను – రంగు
మీరగదన – రక్తబలము వలన – పొంగు నణగజేసెను – సాతానుని బల్
–క్రుంగ నిలిపి చీల్చెను ॥విజయ॥
2. పాపముల్ దొలగింపను – మనలను దన స్వ–రూపంబున
కు మార్చను– శాపం బంతయు నోర్చెను – దేవుని న్యాయ – కోప
మున్ భరియించెను – పాప మెరుగని యేసు – పాపమై మన
కొరకు – పాప యాగము దీర్చెను – దేవుని నీతిన్ – ధీరుడై నెర
వేర్చెను ॥విజయ॥
3. సిలువ మరణము నొందియు – మనలను దనకై – గెలువన్
లేచిన వానికి – చేలువుగన్ విమలాత్ముని – ప్రేమను మనలో –
నిలువన జేసిన వానికి – కొలువు జేతుమేగాని – ఇలను
మరువక వాని – సిలువ మోయుచు నీ కృపా – రక్షణ చాలా –
విలువ గలదని చాటుచు ॥విజయ॥

## Song No.173

పల్లవి: వినరే యో నరులారా–వీనుల కింపు మీర–మనల రక్షింప క్రీస్తు –
మనుజావతారుఁ డయ్యె – వినరే = అనుదినమును దే–వుని తనయుని
పద–వనజంబులు మన–మున నిడికొనుచును ॥వినరే॥

1. నరరూపుఁ బూని ఘోర–నరకుల రారమ్మని–దురితముఁ బాపు దొడ్డ–
దొరయౌ మరియా వరపుత్రుఁడు = కర మరు దగు క – ల్వరి గిరి దరి
కరి–గి రయంబున ప్రభు–కరుణను గనరే ॥వినరే॥
2. ఆనందమైన మోక్ష – మందరి కియ్య దీక్షఁ – బూని తనమేని సిలువ –
మ్రాను నణఁచి మృతిఁ బొందెను= దీన దయా పరుఁ – డైన మహాత్ముఁ
డు – జానుగ – యాగము సలిపిన తెరంగిది ॥వినరే॥

3. చక్కి పొందుc గోరిన వారి – విందా పరమోపకారి – యొంద రెందరిc
బరమా–నందపద మొందcగc జేసెను= అందమునన్ దన–బొంది
సురక్తము – జిందెను భక్తుల – డెందము గుందcగ ॥వినరే॥
4. ఇల మాయావాదుల మాని–యితcడే సద్గురు డని–తలపోసి చూచి
మతి ని–శ్చల భక్తిని గొలిచిన వారికి= నిల జనులకు గలు–ముల నలరెడు
ధని–కుల కందని సుఖ–ములు మరి యొసcగును ॥వినరే॥
5. దురితము లణcప వచ్చి – మరణమై తిరిగి లేచి – నిరత మోక్షానంద
సుం–దర మందిరమున కరుదుగc జనె=బిరబిర మన మం–దర మా
కరుణా–శరనిధి చరణ మె–శరణని పోదము ॥వినరే॥

## Song No.174

రండి సువార్త సునాదముతో – రంజిలు సిలువ నినాదముతో
తంబుర సితార నాదముతో – ప్రభుయేసు దయానిధి సన్నిధికి
1. యేసే మానవ జాతి వికాసం – యేసే మానవ జాతి విలాసం –
యేసే పతిత పావన నామం – భాసుల క్రైస్తవ శుభనామం ॥రండి॥
2. యేసే దేవుని ప్రేమ స్వరూపం – యేసే సర్వేశ్వర ప్రతిరూపం
యేసే ప్రజాపతి పరమేశం – ఆశ్రిత జనముల సుఖవాసం ॥రండి॥
3. యేసే సిలువను మోసిన దైవం – యేసే ఆత్మల శాశ్వత జీవం
యేసే క్షమాపన అధికారం – దాసుల ప్రార్థన సహకారం ॥రండి॥
4. యేసే సంఘములో మన శాంతి – యేసే హృదయములో ఘనశాంతి –
యేసేకుటుంబ జీవన జ్యోతి – పసిపాపల దీవెన మూర్తి ॥రండి॥
5. యేసే జీవన ముక్తికి మార్గం – యేసే భక్తుల భూతల స్వర్గం
యేసే ప్రపంచ శాంతికి సూత్రం – వాసిగ నమ్మిన జనస్తోత్రం ॥రండి॥

## Song No.175

రాజాధి రాజా రారా – రాజులకు రాజువై రారా –
రాజయేసు రాజ్యమేల రారా – రావి కోటి తేజ యేసు రారా
ఓ.... మేఘ వాహనంబు మీద వేగమే – ఓ.... మించు
వైభవంబు తోడ వేగమే ॥రాజా॥
1. ఓ.... భూజనంబు లెల్ల తేరిచూడగా = ఓ... నీజనంబు స్వాగతంబు
నీయగా – నీ రాజ్య స్థాపనంబుచేయ – భూ రాజులెల్ల గూలిపోవ –
భూమి యాకసంబు మారిపోవ – నీ మహా ప్రభావమున వేగ ॥రాజా॥
2. ఆ.... ఆకసమున దూత లార్భటింపగా – ఆ.... ఆది భక్త సంఘ
సమేతంబుగా – ఆకసంబు మధ్యవీధిలోన – యేకమై మహా సభచేయ–
యేసునాధ నీదు మహిమలోన– మాకదే మహానందమౌగ ॥రాజా॥

3. చ౹౹... పరమ యేరుషలేము పుణ్య సంఘమా– ఓ... గొరియ పిల్ల క్రీసు
పుణ్య సంఘమా – పరమ దూతలార! భక్తులారా! పౌలుపోస్తులారా
పెద్దలార! గొఱియపిల్ల యేసురాజు పేర–క్రొత్తగీత మెత్తి పాడరారా ౹౹రాజా౹౹

## Song No.176

రుచి చూచి ఎరిగితిని – యెహోవా ఉత్తముడనియు
రక్షకు నాశ్రయించి – నే ధన్యుడనైతిని

1. గొప్ప దేవుడవు నీవే – స్తుతులకు పాత్రుడ నీవే
తప్పక ఆరాధింతు – దయాళుడవు నీవే
2. మహోన్నతుడ వగు దేవా – ప్రభావము గలవాడా
మనస్సారా పొగడెదను – నీ ఆశ్చర్యకార్యములన్
3. మంచి తనముగల దేవా – అతి శ్రేష్టుడవు అందరిలో
ముదమార పొగడెద నిన్ను – అతి సుందరుడవనియు
4. నా జీవితమంతయును – యెహోవాను స్తుతియించెదను
నా బ్రతుకు కాలములో – నా దేవుని కీర్తించెదన్
5. సంతోషింతు నెల్లప్పుడు – కష్టా దుఃఖ బాధలలో
ఎంతో నెమ్మది నిచ్చూ – నా రక్షకుడు యేసూ
6. ప్రార్థింతును ఎడతెగక – ప్రభు సన్నిధిలో చేరి
సంపూర్ణముగా పొందెదనూ – అడుగు వాటన్నిటిని
7. కృతజ్ఞత చెల్లింతు ప్రతిదాని కొరకు నేను
క్రీస్తుని యందే తృప్తి పొంది హర్షించెదనూ.

## Song No.177

1. శుద్ధరాత్రి! సద్దణంగ – నందఱు నిద్రపోవ
శుద్ధ దంపతుల్ మేల్కొనఁగాఁ – బరిశుద్ధుఁడౌ బలకుఁడా!
దివ్య నిద్ర పొమ్మా – దివ్య నిద్ర పోమ్మా
2. శుద్ధరాత్రి! సద్దణంగ – దూతల హల్లెలూయ
గొల్లవాండ్రకుఁ దెలిపెను – ఎందు కిట్టులు పాడెదరు!
క్రీస్తు జన్మించెను – క్రీస్తు జన్మించెను
3. శుద్ధరాత్రి! సద్దణంగ – దేవుని కొమరుఁడ!
నీ ముఖంబున బ్రేమ లొల్కు – నేఁడు రక్షణ మాకు వచ్చె
నీవు పుట్టుటచే – నీవు పుట్టుటచే

## Song No.178

రండి యుత్సహించి పాడుదము - రక్షణ దుర్గము మన ప్రభువే

1. రండి కృతజ్ఞత స్తోత్రముతో - రారాజు సన్నిధి కేగుదము = సత్ప్రభు నామము కీర్తనలన్ - సంతోషగానము చేయుఁదము ॥రండి॥
2. మన ప్రభువే మహా దేవుండు - ఘన మహాత్మ్యముగల రాజు = భూమ్యా గాధపులోయలును - భూధర శిఖరము లాయనవే ॥రండి॥
3. సముద్రము సృష్టించె నాయనదే - సత్యుని హస్తమే భువిఁ జేసెన్ ఆయన దైవము పాలితుల - మాయన మేపెడి గొఱ్ఱెలము ॥రండి॥
4. ఆ ప్రభు సన్నిధి మోఁకరించి- ఆయన ముందర మ్రొక్కుదము ఆయన మాటలు గైకొనిన - నయ్యవి మనకెంతొ మేలగును ॥రండి॥
5. తండ్రి కుమార శుద్ధాత్మకును - దగు స్తుతి మహిమలు కల్గుఁగాక = ఆదిని నిప్పుడు నెల్లప్పుడు - నయినట్లు యుగముల నౌను ఆమేన్ ॥తండ్రి॥

## Song No.179

యేసుని ప్రేమను-నేమారకను - నెప్పుడు దలచవే యో మనసా -
వాసిగ నాతని - వరనామంబును - వదలక పొగడవే యో మనసా

1. పాపుల కొరకై - ప్రాణము బెట్టిన - ప్రభునిల దలచవె యో మనసా - శాపము నంతయు - జక్కగ నోర్చిన - శాంతుని పొగడవె యో మనసా ॥యేసుని॥
2. కష్టములలో మన - కండగ నుండిన - కర్తను దలచవె యో మనసా- నష్టములన్నియు - నణచిన యాగురు- శ్రేష్టుని పొగడవె యో మనసా ॥యేసుని॥
3. మరణ తటిని మన-శరుణుగ నుండెడు-మాన్యుని దలచవె యో మనసా- కరుణను మన క-న్నీటిని దుడిచిన - కర్తను పొగడవె యో మనసా ॥యేసుని॥
4. ప్రార్థనలు విని - ఫలముల నొసగిన - ప్రభునిక దలచవె యో మనసా - వర్ధన గోరుచు-శ్రద్ధతో దిద్దిన - వంద్యుని పొగడవె యో మనసా ॥యేసుని॥
5. వంచనలేక-వరముల నొసగిన వరదుని దలచవే యో మనసా - కొంచెముకాని - కూర్మితో దేవుని - కొమరుని పొగడవె యో మనసా ॥యేసుని॥

## Song No.180

వందనం బొనర్తుమో ప్రభో ప్రభో - వందనం బొనర్తుమో ప్రభో ప్రభో-
వందనంబు తండ్రి, తనయ, శుద్ధాత్ముడా - వందనంబు లందు కో ప్రభో
॥వందనం॥

1. ఇన్ని నాళ్లు ధరనుమమ్ముఁ బ్రోచియుఁ- గన్న తండ్రి మించి యెపుడు గాచియు - ఎన్నలేని దీవెన-లిడు నన్న యేసువా - యన్ని రెట్లు స్తోత్రము లివిగో ॥వందనం॥
2. ప్రాత వత్సరంపుఁ బాప మంతయుఁ- బ్రీతిని మన్నించి మమ్ముఁ - గావుము - నూత నాబ్దమునను నీదు - నీతి నొసఁగు మా - దాత క్రీస్తు నాధ రక్షకా ॥వందనం॥
3. దేవ మాదు కాలుసేతు లెల్లను - సేవాకాళి తనువు దినము లన్నియు- నీ వొసంగు వెండి, పసిడి - జ్ఞాన మంత నీ -సేవకై యంగీకరించుమా ॥వందనం॥
4. కోతకొరకు దాసజనము నంపుము - ఈ తరి మా లోటుపాట్లు దీర్చుము- పాతకంబు లెల్ల మాపి- భీతిఁ బాపుము - ఖ్యాతి నొందు నీతి సూర్యుడా ॥వందనం॥
5. మా సభలను పెద్దజేసి పెంచుము - నీ సువార్త జెప్ప శక్తి నీయుము - మోసపుచ్చు నంధకార - మంతఁ ద్రోయుము - యేసు కృపన్ గుమ్మరించుము ॥వందనం॥

## Song No.181

పల్లవి: మీరు బహుగా ఫలించినచో
మహిమ కలుగును తండ్రికి
ఈ రీతిగా ఫలించినచో శిష్యులై యుండెదరు

1. నీరు కట్టిన తోటవలె నీటి ఊటవలె నుండెదరు
క్షామములో తృప్తినిచ్చి క్షేమముగా మిమ్ము నడిపింతును
బలపరచును మీ యెముకలను అధికముగా ఫలించుడి ॥మీరు॥
2. చెట్టులేని మెట్టలలో నదులు ప్రవహింపజేయు ప్రభువు
ఎండియున్న నేలనెల్ల నీటిబుగ్గలుగా జేయువాడు
మన ప్రభువైన యేసునందు అధికముగా ఫలించుడి ॥మీరు॥
3. వడిగా ప్రవహించు నదిని బోలి విస్తరింపజేయు తన శాంతిని
ఐశ్వర్యముతో నింపు మిమ్ము - ముదిమి వరకు మిమ్ము మోయువాడు
మన ప్రభువైన యేసునందు అధికముగా ఫలించుడి ॥మీరు॥

4. పాడెదరు మూగవారు గంతులు వేసెదరు కుంటివారు
పొగడెదరు ప్రజలెల్లరు ప్రభుని ఆశ్చర్యకార్యములను
మహిమ ఘనత చెల్లించుచు హల్లెలూయ పాడెదరు ॥మీరు॥

## Song No.182

పల్లవి: సిలువలో బలియైన దేవుని గొఱ్ఱెపిల్ల
విలువైన నీ ప్రేమన్ వివరింతు శ్రీ యేసు

1. ఆనాటి యూదులే నిన్ను జంపిరనుకొంటి
కాదు కాదయ్యయ్యో - నా పాప ఋణమునకే ॥సిలువలో॥
2. నాయతిక్రమములకై - నలుగగొట్టబడి
నా దోషముల నీవు - ప్రియముగను మోసితివా ॥సిలువలో॥
3. మృధువైన నీ నుదురు - ముండ్లపోట్ల చేత
సురూపము లేక - సోలిపోతివా ప్రియుడా ॥సిలువలో॥
4. నా రోగముల నీపై నమ్రతతో భరియించి
తృనీకరింపబడి - ప్రాణమర్పించితివి ॥సిలువలో॥
5. వ్యసనాక్రాంతుడువుగా - వ్యాధిననుభవించి
మౌనము ధరియించి - మరణమైతివా ప్రభువా ॥సిలువలో॥
6. నా పాప దోషముచే - నేచచ్చి యుండగనే
మరణమై నా కొరకు - మరి తిరిగి లేచితివా ॥సిలువలో॥
7. పరమున కెత్తబడిన - ప్రియయేసు రాకడకై
పదిలముగ కనిపెట్టి - పాడెదను హల్లెలూయా ॥సిలువలో॥

## Song No.183

పల్లవి: ఎల్లవేళలందు - కష్టకాలమందు
వల్లభుండా యేసు స్తుతింతున్
ఎల్లను నీవే నా కెల్లెడల
వల్లపడదే వివరింప

1. విమోచకుడా - విమోచన నీవే
రక్షకుడవు - నా రక్షణ నీవే ॥ఎల్ల॥
2. సృష్టికర్తవు - సహాయము నీవే
ఇష్టుడ వీవు - త్రిత్వము నీవే ॥ఎల్ల॥
3. జ్ఞానము నీవే - నా పానము నీవే
దానము నీవే - నా గానము నీవే ॥ఎల్ల॥
4. జ్యోతియు నీవే - నా నీతియు నీవే
ఆదియు నీవే - నా అంతము నీవే ॥ఎల్ల॥

5. సత్యుడ నీవే – నా సత్యుండ నీవే
స్తోత్రము నీవే – నా నేత్రము నీవే ॥ఎల్లా॥
6. జీవము నీవే – నా దేవుడ నీవే
పానము మీవే – నా కావలి నీవే ॥ఎల్లా॥
7. కాంతియు నీవే – నా శాంతియు నీవే
సంతస మీవే – నా కంతయు నీవే ॥ఎల్లా॥

## Song No.184

పల్లవి: మనకు జీవమైయున్న రక్షకుడు ప్రభుయేసు

1. దేవుని దీవెనలు పొందే – యౌవనులారా యేసుని
సన్నిధికి రారండి దైవకుమారుడు పావన క్రీస్తుని
జీవము పొంది నడువుడి ॥మనకు॥
2. యేసు నంగీకరించెడివారి – పేరులు
జీవ గ్రంధమునందు – వ్రాయబడున్
నమ్మకమైయున్న పావన క్రీస్తుని
జీవము పొంది నడువుడి ॥మనకు॥
3. దేవుని స్వరూపము కల్గిన యేసు ప్రభు
మనుజ రూపంబున జన్మించెను
చావును గెల్చిన పావన క్రీస్తుని
జీవము పొంది నడువుడి ॥మనకు॥
4. యేసు రక్తములో కడుగబడిన
తెల్లని వస్త్రముల్ ధరియించి రారండి
గొప్ప కృపానిధి పావన క్రీస్తుని
జీవము పొంది నడువుడి ॥మనకు॥
5. క్రీస్తు యేసుని యౌవన జనమా
ఆయనకు ప్రాణము లర్పించను నిలువుడి
సత్యరూపియగు పావన క్రీస్తుని
జీవము పొంది నడువుడి ॥మనకు॥
6. రాజులరాజు ప్రభుల ప్రభువు
అనుపేరు ఆయన వస్త్రముపై వ్రాయబడెన్
సర్వశక్తిగల పావన క్రీస్తుని
జీవము పొంది నడువుడి ॥మనకు॥
7. ప్రభువు పిలుపు పొందియున్న
యౌవనులార విశ్వసించి విజయము పొందుడి
శత్రువు నోడించి యేసు నామమున
హల్లెలూయా పాట పాడుడి ॥మనకు॥

**Song No.185**

పల్లవి: కొంతసేపు కనబడి – అంతలోనే మాయమౌ
ఆవిరి వంటిదిరా ఈ జీవితం – లోకాన కాదేది శాశ్వతం

అ.ప: యేసే నిజ దేవుడు నిత్య జీవమిస్తాడు మరణమైన జీవమైన
నిన్ను విడువడు

1. ఎదురౌతారెందరో నీ పయనంలో
నిలిచేది ఎందరు నీ అక్కరలో ॥2॥
వచ్చేదెవరు నీతో మరణం వరకు ॥2॥
ఇచ్చేదెవరు ఆపై నిత్యజీవం నీకు ॥యేసే॥

2. చెమటోడ్చి సుఖము విడచి కష్టమునోర్చి
ఆస్తులు సంపాందించిన శాంతి వున్నదా ॥2॥
ఈ రాత్రే దేవుడు నీ ప్రాణమడిగితే ॥2॥
సంపాదన ఎవరిదగునో యోచించితివా ॥యేసే॥

3. నీ శాపం తాను మోసి పాపముతీసి
రక్షణ భాగ్యము నీకై సిద్ధము చేసి ॥2॥
విశ్రాంతి నియ్యగ నిన్ను పిలువగా ॥2॥
నిర్లక్ష్యము చేసిన తప్పించుకొందువా ॥యేసే॥

**Song No.186**

సిలువ చెంతకురా – సిలువ చెంతకురా
సహోదరా – సిలువ చెంతకురా
సహోదరి – సిలువ చెంతకురా
ఎచ్చటలేని – నెమ్మది ఉంది
ఎవ్వరు ఇవ్వని శాంతి ఉంది ॥సిలువ॥

1. యౌవన కాల పాపములో
మరణన మార్గన వెళ్ళెదవా
యేసుని పొందని బ్రతుకులో
పాపములో మరణించెదవా ॥సిలువ॥

2. సమస్తము నష్టపరచుకొని
హృదయము బ్రద్దలై ఏడ్చెదవా
యేసుని పొందని బ్రతుకులో
పాపములో మరణించెదవా ॥సిలువ॥

3. పాము జీవించు బిలములో
పక్షి జీవించ వీలగునా?
దుఃఖముతో నిండిన హృదయములో
నెమ్మది చూడ వీలగునా ॥సిలువ॥

4. చల్లని సిలువలో వ్రేలాడు యేసుని
నీవు వీక్షించిన చాలును
రక్షకుడు చిందించిన రక్తములో
నీ పాపములన్ని కడుగబడున్ ॥సిలువ॥

## Song No.187

పల్లవి: రాతిపోదువో నీవు కూలిపోదువో
తెలియదురా నీకు ఏ ఘడియో
పువ్వురాలు విధమున రాలి పోదువో
అయ్యో మానవా – మాయరా – ఇది మాయరా

1. రేపు నీదికాదని తెలుసుకో బుడగవురా నీవు బ్రతకవురా
వట్టివిరా నీవు మట్టివిరా ॥అయ్యో॥
2. కోరకురా నీవు కోర్కెలను వుండవురా నీవు మన్నువురా
కుండవురా నీవు పగిలెదవో ॥అయ్యో॥
3. నీవు పోయినప్పుడు ఏడ్చెదరేగాని
ఎవ్వరు రారయ్యా నీవెంట
ఎందరు ఉన్నా నీ ఒక్కడివే ॥అయ్యో॥
4. భార్యా బిడ్డలు మాయరా – లోక నివాసులు మాయరా
మరచిపోదురు ఒక్కదినమే ॥అయ్యో॥
5. శాశ్వతమా నీకు ఈ లోకం శాశ్వతమైనది పరలోకం
మరణించెనురా ప్రభు మనకోసం ॥అయ్యో॥
6. సిలువే శరణము మానవా సిలువే మార్గము చూడవా
ఇదియే తరుణము చేరవా –
సత్యమురా ఇది సత్యమురా ॥అయ్యో॥

## Song No.188

పల్లవి: దేవుని స్తుతియించుడి! ఎల్లప్పుడు
దేవుని స్తుతియించుడి! ఆఆ

1. ఆయన పరిశుద్ధ ఆలయమందు
ఆయన సన్నిధిలో – ఆ..ఆ.. ॥దేవుని॥
2. ఆయన బలమును ప్రసిద్ధిచేయు
ఆకాశ విశాలమందు – ఆ..ఆ. ॥దేవుని॥
3. ఆయన పరాక్రమ కార్యములు బట్టి
ఆయన ప్రభావమును – ఆ.. ఆ.. ॥దేవుని॥
4. బూర ధ్వనితో ఆయనను స్తుతించుడి
స్వరమండలముతో – ఆ..ఆ. ॥దేవుని॥

5. చర్మ సన్న తంతుల సితారతోను
చక్కని స్వరములతో – ఆ.. ఆ. ॥దేవుని॥
6. తంబురతోను నాట్యముతోను
తంతి వాద్యములతోను – ఆ.. ఆ.. ॥దేవుని॥
7. పిల్లన గ్రోవుల చల్లగ నూది
ఎల్ల ప్రజలు జేరి – ఆ.. ఆ.. ॥దేవుని॥
8. మ్రోగు తాళములతో ఆయనన్ స్తుతియించుడి
గంభీర తాళములతో – ఆ..ఆ.. ॥దేవుని॥
9. సకల ప్రాణులెహోవాను స్తుతియించుడి
హల్లెలూయా ఆమెన్ – ఆ.. ఆ.
హల్లెలూయా ఆమెన్ ఎల్లప్పుడు ॥దేవుని॥

## Song No.189

ఉన్నపాటున వచ్చు–చున్నాను నీ పాద – సన్నిధి కో రక్షకా – యెన్న
శక్యముగాని పాపము – లన్ని మోపుగ వీపుపైఁబడి – యున్న విదె నడలేక
తోట్రిలు – చున్నవాఁడను నన్ను దయ cగను ॥ఉన్న॥

1. కారుణ్యనిధి యేసు – నారక్షకా నీశ –రీర రక్తము చిందుట = భూరి దయతో
నన్ను నీదరిc – జేర రమ్మని పిలుచుటయు ని – ష్కారణపు నీ ప్రేమ యిది
మరి– వేరే హేతువు లేదు నాయెడ ॥ఉన్న॥
2. మసి బొగ్గువలె నా మా–నస మెల్ల cగప్పెదో – ష సమూహములు మచ్చలై –
అసిత మగు ప్రతి డాగు తుడువగు – గసటు cగడిగి పవిత్ర పరపను –
నసువు లిడు నీ రక్తమే యని – మసల కిప్పుడు సిలువ నిదె గని ॥ఉన్న॥
3. వెలపట బహు యుద్ధ– ములు లోపటను భయము – కలిగె నెమ్మది దొలc
గెను– పలు విదములగు సందియంబుల – వలన cబోరాటములచే నే– నలసి
యిటునటు cగొట్టcబడిదు – ర్బలుcడనై గాయములతో నిదె
॥ఉన్న॥
4. కడు బీదవాcడ నం–ధుcడను దైర్భాగ్యుcడను – జెడిపోయి పడియున్నాను –
సుడివడిన నా మదికి స్వస్థత c – జెడిన కనులకు దృష్టి భాగ్యముc – ఉన్న
బడయవలసిన వన్ని నీ చే – బడయుటకు నా యొడ యొcడా యిదె
॥ఉన్న॥
5. నీ వాగ్ధత్తము నమ్మి – నీపై భారము పెట్టి – జీవ మార్గము cగంటిని –
కేవలంబగు ప్రేమచేతను – నీవు నన్ను క్షమించి చేకొని – భావశుద్ధి నొనర్చి
సంతోషావసరముల నిడుదువని యిదె ॥ఉన్న॥

6. దరిలేని యానంద - కరమైన నీ ప్రేమ - తరమే వర్ణన చేయను - తెరవు కడ్డం బైన యన్నిటి - విఱుగ cగొట్టెను గాన నే నిపు దరుదుగా నీ వాcడ నవుటకు - మఱి నిజము నీ వాcడ నవుటకే ॥ఉన్న॥

## Song No.190

త్రాహి మాం క్రీస్తు నాథ - దయcజూడ రావే = నేను - దేహి యనుచు నీ పాదములే - దిక్కుగాc జేరితి నిపుడు ॥త్రాహి॥

1. గవ్వ చేయరాని చెడ్డ - కర్మేంద్రియాధీనుcడనై - రవ్వపాలై నే నెంతో - నెవ్వ cబొందితిc - త్రవ్వుచున్న కొలcదిc - పెరుcగుc - దరగదు నా పాప రాశి - యివ్విధమునc జెడిపోతినినే - నేమి సేతు నోహోహోహో ॥త్రాహి॥

2. నీయందు భయభక్తులు లేని - నిర్లజ్జాచిత్తముc బూని - చేయరాని దుష్కర్మములు చేసినాcడను = దయ్యాలరాజు చేతిలోc - జేయి వేసి వాని పనులc - జేయ సాగి నే నిబ్బంగి c - జెడిపోయితి నే నయ్యయ్యయ్యొ ॥త్రాహి॥

3. నిబ్బర మొక్కించుకైన - నిజము రవ్వంతైన లేక - దబ్బర లాడుటకు ము-త్తాత నైతిని = అబ్బురమైన ఘోర పా - పాంధకార కూపమందు - దబ్బున బడిపోయినయ్యో - దారి చెడి నేనబ్బబ్బబ్బా ॥త్రాహి॥

4. నిన్ను cజేరి సాటిలేని - నిత్యానంద మందcబోవు - చున్నప్పుడు నిందలు నా - కెన్ని చేరినా = విన్నదనము లేకుండ నీ - వే నా మదికి ధైర్యమిచ్చి - యన్నిట రక్షించి తివి నా - యన్న నీకు స్తోత్ర మహహా ॥త్రాహి॥

## Song No.191

హల్లేలూయ అని పాడిస్తుతింపను
రారే జనులారా మనసార ఊరూర
రారే జనులారా ఊరూర నోరార

1. పాడిపంటలనిచ్చి పాలించు దేవుడని
కూడుగుడ్డనిచ్చి పోషించు దేవుడని
తోడు నీడగ నిన్ను కాపాడు నాధుడని
పూజించి పూజించి పాటించి చాటించరారె ॥హల్లే॥

2. తాత ముత్తవుల కన్న ముందున్న దేవుడని
తల్లిదండ్రులకన్న ప్రేమించు దేవుడని
కల్లాకపటములేని కరుణా సంపన్నుడని
పూజించి పూజించి పాటించి చాటించరారే ॥హల్లే॥

3. బంధుమిత్రులకన్న బలమైన దేవుడని
అన్నదమ్ముళ్ళకన్న ప్రియమైన దేవుడని
కన్నబిడ్డలకన్న కన్నుల పండుగని
పూజించి పూజించి పాటించి చాటించరారే ॥హల్లే॥

## Song No.192

చూడుము ఈ క్షణమే కల్వరిని
ప్రేమ ప్రభువు – నీకై నిలుచుండెను
గొప్ప రక్షణనివ్వ శ్రీయేసుడు
సిలువలో వ్రేలాడే – చున్నాడుగా

1. మానవులెంతో చెడిపోయిరి – మరణించెదమని తలపోయక
ఎరుగరు మరణము – నిక్కమని నరకమున్నదని వారెరుగరు ॥చూడు॥
2. ఇహమందు నీకు కలవన్నియు చనిపోవు సమయన
వెంటరావు చనిపోయినను నీవు లేచెదవు
తీర్పున్నదని యెరుగు ఒక దినమున ॥చూడు॥
3. మనలను ధనవంతులుగా చేయను దరిద్రుడాయెను
మన ప్రభువు రక్తము కార్చెను పాపులకై
అంగీకరించుము క్రీస్తేసుని ॥చూడు॥
4. సిలువపై చూడగ ఆ ప్రియుని ఆ ప్రేమకై నీవు
యేమిత్తువు అర్పించుకో నీదు జీవితము
ఆయన కొరకై జీవించుము ॥చూడు॥

## Song No.193

వందనము నీకే నా వందనము
వర్ణనకందని నీకే నా వందనము ॥వంద॥

1. నీ ప్రేమ నేనేల మరతు – నీ ప్రేమ వర్ణింతునా
దాని లోతు ఎత్తు నేగ్రహించి – ని ప్రాణ త్యాగము నే తలంచి ॥వంద॥
2. సర్వకృపానిధి నీవే – సర్వాదిపతియును నీవే
సంఘానికి శిరస్సు నీవే – నా సంగీత సాహిత్యము నీవే ॥వంద॥
3. పరిశుద్ధమైన నీ నామం – పరిమళతైలము వలె
పరమునుండి పోయబడి – పరవసించి నేను పాడెదను ॥వంద॥
4. మృతి వచ్చెనే ఒకని నుండి – కృపవచ్చేనే నీలో
నుండి – కృషిలేక నీ కృప రక్షించును
కృతజ్ఞతార్పణలర్పింతును ॥వంద॥

5. తండ్రియైన దేవునికే – కుమారుడైన దేవునికే
పరిశుద్ధ ఆత్మ దేవునికే – వందనము వందనము ॥వంద॥

## Song No.194

మహిమ నీకే, ఘనత నీకే ప్రభావం నీకే ప్రభు
యుగయుగములకు స్తోత్రార్హుడా స్తుతిస్తోత్రము స్తుతిస్తోత్రము
హల్లెలూయా, హల్లెలూయా, హల్లెలూయ ఆమెన్, హల్లెలూయ ఆమెన్

1. యోగ్యుడా, పూజ్యుడా, పరిశుద్ధుడా
పరమ పావనుడా నీదు సన్నిధి చేరితిన్ నన్ను
బలపరచు నీదు ఆత్మతో మమ్మునిపుమయా ॥మహిమ॥
2. అల్ఫయూ, ఓమెఘయు, లోకరక్షకుడా
దివ్వతేజుడా – నీ వాక్యవెలుగులో – నే నడచుటకై
పరిశుభ్రపరచుము పవిత్రునిగా చేయుము ॥మహిమ॥

## Song No.195

స్తుతియింతుము నిన్నే ఓ ప్రభువా
కీర్తింతుము నిన్నే మా ప్రభువా
చప్పట్లతో...... తాళాలలో– సితారాతో మా ప్రభువా ॥స్తుతి॥
1. నీ మార్గం తెలియక తిరిగితివి
పెడదారిన పడిపోతిమి ॥2॥
నీ ప్రేమతో పలుకరించి
స్థిరపరచిన మా ప్రభువా ॥2॥ ॥స్తుతి॥
2. మము పిలిచినవాడవు నీవే
మాకు జ్ఞానము నిచ్చితివి ॥2॥
మా తల్లివై మా తండ్రివై
మమునడిచిన మా ప్రభువా ॥2॥ ॥స్తుతి॥
3. మా పాపముకై కలువరిలో
కరిగిన మా ప్రభువా ॥2॥
మరణములో నుండి జీవములోనికి
దాటించిన మా ప్రభువా ॥2॥ ॥స్తుతి॥

## Song No.196

శాశ్వతమైనదీ నీవు నాయెడ చూపిన కృప
అనుక్షణం నను కనుపాపవలె కాచిన కృపా
1. నీకు బహు దూరమైన నన్ను చేరదీసిన నా తండ్రివే
నిత్య సుఖ శాంతియే నాకు నీదు కౌగిలిలో ॥శాశ్వత॥

2. తల్లి తన బిడ్డలను మరచినా నేను మరువ లేనంటివే
నీదు ముఖకాంతియే నన్ను ఆదరించేనులే ॥శాశ్వత॥
3. తట్టుడీ మీకు తెరచేదనూ వెదకువారికి దొరికేదనూ
అడుగు ప్రతివానికి ఆత్మను ఇచ్చెద నంటినే ॥శాశ్వత॥
4. పర్వతములు తొలగినను మెట్టలు తత్తరిల్లినా
నా కృపా నిన్ను వీడదాని అభయమిచ్చితివే ॥శాశ్వత॥

## Song No.197

పల్లవి: శ్రీ యేసుండు జన్మించె రేయిలో–నేడు–పాయక బెత్లెహేమయూరిలో
॥శ్రీ యేసుండు॥
1. కన్నియ మరియమ్మ గర్భమందున – ని–మ్మాను యేలనెడి
నామమందున ॥శ్రీ యేసుండు॥
2. సత్ర మందున బశువుల సాలయిందున – దేవ – పుత్రుండు
మనుజుండాయె నందున ॥శ్రీ యేసుండు॥
3. పట్టిపొత్తిగుడ్డలతో జుట్టబడి – పసుల – తొట్టిలో
బరుండ బెట్టఁబడి ॥శ్రీ యేసుండు॥
4. గొల్లలెల్లరు మిగుల భీతిల్లగ – దెల్పె – గొప్ప
వార్త దూత చల్లగ ॥శ్రీ యేసుండు॥
5. మన కొఱకొక్క శిశువు పుట్టెను – ధరను – మన దోషములు
బోగొట్టను ॥శ్రీ యేసుండు॥
6. పరలోకపు సైన్యంబు గూడెను – మింట – వర రక్షకుని గూర్చి పాడెను
॥శ్రీ యేసుండు॥
7. అక్షయుండగు యేసు వచ్చెను – మనకు – రక్షణంబు
సిద్ధపర్చెను ॥శ్రీ యేసుండు॥

## Song No.198

పల్లవి: ఇన్నాళ్ళు కాచినదేవా – నీకు వందనం
మన్నించి నన్నీభువిలో దీవించినావు
ఏమిచ్చి నీ ఋణము – తీర్చుకుందు యేసయ్యా..
నా కున్నవాడవు నీవే మెస్సయ్యా ॥2॥
1. గాఢాందకారములో నేసంచరించినను
నీదుడ్డు కర్రదండము నన్నాధరించెను
నా శత్రువులె నన్ను తరిమి వెంటాడినను
నా రక్షకుడవె నీవై నన్ను రక్షించితివి

చర్రిశ్రమలో నాకు తోడై నిలిచి
ఇక్కట్టులోనుండి విడిపించినావు
నీ సత్యము నీనీతిలో నన్ను నడిపించితివి ॥ఇన్నాళ్ళు॥

2. సత్యముతో సందించి – నిత్యమునకు బలపరచి
జీవములో బ్రతికించి – తృప్తి పరచినావు
శ్రమయైన శోధనలో – నీ సన్నిధిని ఒసగి
క్షేమమైన మార్గములో నడిపించినావు
ఆపదలోనా – ఆప్తుడవయ్యా
అభిషేకమా – నా ఆనందతైలమా
జీవమైనా మరణమైనా అది నాకు నీవయ్యా ॥ఇన్నాళ్ళు॥

## Song No.199

పల్లవి: దినములు గడుచుచున్నవి
క్షణములు దొర్లుచున్నవి
ఆయుష్షు తరుగుచున్నది
అంతం పిలుచుచున్నది
యేసు లేని నీ జీవితము – పొందలేవు మోక్ష రాజ్యము

1. పెరుగుతుంది వయసని అనుకున్నావు
తరుగుతోంది ఆయువు తెలియకున్నదా
పరమార్థమిది మనుష్యులకు తెలియకున్నది
ప్రభు యేసుని సన్నిధికి రాకున్నది ॥దినములు॥

2. కనులు ఉండి చూడనైతి నాపాపమే
హృదయ ముండి ఎరుగనైతి నా శాపమే
మృత్యుబాట నుండి ఎవరు రక్షించెదరూ
నీ కొరకే బలియైనా యేసయ్యే గదా ॥దినములు॥

3. ఆవిరెగిరి పోవునట్లు ఎగిరిపోవుచున్నది
ఆకాశము కదులునట్లు కదులుతున్నది
అంతము నీదాపుకు చేరనున్నది
భూమి విడచు గడియ నీకు రానున్నది ॥దినములు॥

## Song No.200

పల్లవి: ఇదియే సమయంబు రండి యేసుని జేరండి –
ఇక సమయము లేదండి – రండి రక్షణ నొందండి

1. పాపులనందరిని – తన దాపున చేర్చుటకై
ప్రాణము దానముగా తన ప్రాణము నిచ్చెనుగా
మరణపు ముల్లును విరిచి – విజయము నిచ్చెనుగా ॥ఇక॥

2. రాజుల రాజైన యేసు రానై యుండేనుగా
గురుతులు జరిగెనుగా - మీరు సరిగా చూడండి
తరుణముండగానే - మీరు తయ్యారవ్వండి ॥ఇక॥
3. బుద్ధిలేని కన్యకలవలె - మొద్దులుగా నుంటె
సిద్దెలలో నూనెపోసి - సిద్ధపడక పోతే
తలుపులు తట్టినను - మీకు తెరువడు సుమ్మండి ॥ఇక॥
4. వెలుపటనుంటేను మీరు వేదన నొందెదరు -
తలుపులు తట్టినను - మీకు తెరువడు సుమ్మండి
మిమ్మును ఎరుగను - మీరెవరో పొమ్మనును ॥ఇక॥
5. నమ్మినవారికి క్రీస్తు - నెమ్మదినిచ్చునుగా-
నమ్మనివారికి నిత్యనరకము తప్పదుగా
నిర్లక్ష్యము చేయకను - రండి రక్షణనొందండి ॥ఇక॥
6. సందియ పడకండి - మీరు సాకులు చెప్పకను
గురుతులు జరిగెనుగా - మీరు సరిగా చూడండి
మరణ దినమునూ మన - మెరుగము సుమ్మండి ॥ఇక॥
7. జాలము చేయకను - మీరు హేళన చేయకను
కులము స్థలమనుచూ - మీరు కాలము గడవకనూ
తరుణముండగానే - మీరు త్వరపడి రారండి ॥ఇక॥

## Song No.201

పల్లవి: దేవా కరుణామయా కనికరమూర్తి
కరుణించి నాపై కృప చూపవా
చెవి యొగ్గి నా మనవి ఆలకించయ్యా
యేసయ్యా ఆదరించవా!

1. మరణమైనవారు స్మరణకు రానట్టు
మరువబడితి నేను ఓటికుండ వంటివాడనైతి ॥2॥
నలుదిశల నుండి నాకు భయము కలుగుచున్నది
నా కాలగతులన్నీ నీ వశములో నున్నవి యేసయ్యా ॥2॥ ॥దేవా॥
2. మూర్ఖతవలన నా గాయములు
దుర్వాసనగలవై స్రవించుచున్నవి ॥2॥
మిక్కిలి శ్రమ చేత నే కృంగియున్నాను
దిన మెల్లా దుఃఖాక్రాంతుడనై సంచరించుచున్నాను యేసయ్యా ॥2॥ ॥దేవా॥
3. నానడుము తాపముతో నిండియున్నది
నా శరీరంలో ఆరోగ్యము లేదు ॥2॥
నేను సొమ్మసిల్లి బహుగా నలిగియున్నాను
నా మనో వేదనతో కేకవేయుచున్నాను యేసయ్యా ॥2॥ ॥దేవా॥

## Song No.202

పల్లవి: ఎన్నాళ్ళవరకు నన్ను మరచిపోదువు
నిత్యము మరచెదవా దేవా ॥2॥
అ.ప.: వేదనతో కన్నీళ్ళతో కుమిలి పోతున్నాను
యేసయ్యా నలిగిపోతున్నాను ॥2॥

1. పాడైన స్థలములలో పగిడిగంటి వలెను
ఎడారిలో అరహు వృక్షము వలెను ॥2॥
లోయలో పుట్టు పద్మము వలెను అడవిలో గూడబాగు వలెను
చీకటి బ్రతుకు ఎడారి బ్రతుకు ఎటుగాని స్థితినాది యేసయ్యా ॥2॥
॥ఎన్నాళ్ళ॥
2. దీనుడను నేను దరిద్రుడనయ్యా
ఏకాకిని నేను బాధపడువాడను ॥2॥
నా వైపు తిరిగి నాకు సహాయము చేయవా
ఆకాశమందు నీవు తప్ప నాకెవరున్నారు యేసయ్యా ॥2॥ ॥ఎన్నాళ్ళ॥
3. నిట్టూర్పులతోనే యేళ్ళన్నీ గడచిపోయెనే
నిరీక్షణాలేక క్షయమై పోవుచున్నవి ॥2॥
నా జీవము వట్టి ఊపిరని జ్ఞాపకము చేసుకొనుము
నీ కృపలో నన్నుబ్రతికించి ఆశీర్వదించు యేసయ్యా ॥2॥ ॥ఎన్నాళ్ళ॥

## Song No.203

పల్లవి: యేసునాధ దేవా వందనాలు రాజ వందనాలు ......
రాజాధిరాజ నీకే వందనాలు
రవికోటి తేజ నికే వందనాలు

1 పాపిని కరుణించి - ప్రాణదాన మిచ్చావు
పరమా జీవమిచ్చి - పరలోక రాజ్యమిచ్చి
పండ్రెడు గుమ్మముల పట్టణమేనాకు కట్టబెట్టినావా ॥ రాజాధి ॥
2 నీచునిప్రేమించి నీప్రాణమిచ్చావు
నీ నీతినాకిచ్చి నిత్యరాజ్యమిచ్చావు
నీ నీతి నీరాజ్యం - నిండైన నాభాగ్యమే - 2 ॥ రాజాధి ॥
3 హీనుని దీవించి - ఘనునిగా చేశావు
నీరుధిరమే కార్చి నాఋణము తీర్చావు
నాచల్లనయ్యా - నా అన్ననీవే నాయేసయ్యా -2 ॥ రాజాధి ॥

4 కన్నుమిన్నా కానకుండా నిన్నువిడిపోయాను
చిన్నబుచ్చుకోకుండా నన్ను సమకూర్చావు
నీ మనస్సే వెన్నయ్యా-నా కన్నా తండ్రివా యేసయ్యా ॥ రాజాధి ॥

## Song No.204

పల్లవి: అన్నో అన్నో సువార్త చెబుతామన్నో
కూటికి లేక అన్నో మీ ఊరికి రాలేదన్నా-2
మీరక్షణ కోరి అన్నో మీ ఊరికి వచ్చామన్నో-2

1 టి.వి. వార్తలు అన్నో ఇవి కానేకాదురన్నా
పేపరు వార్తలు రన్నో ఇవి అసలే కావు రన్నా
పరలోకము నుండి అన్నో దిగివచ్చిన వార్తలు రన్నో ॥అన్నో॥

2 నమ్మేవంటే అన్నా నీకు మేలే ఉందిరన్నో
నమ్మేవంటే నీకు మోక్షము ఉందిర అన్నా
నమ్మకపోతే నీకు నరకం తప్పదురన్నా ॥అన్నో॥

3 నరకం అంటే అన్నో అగ్నిగుండమురన్నో
పాపులు అందరు అన్నో ప్రలాపించెదరు అన్నో
రక్షణ పొందితే నీకు నిత్యము శాంతిరన్నో ॥అన్నో॥

## Song No.205

అదే అదే ఆరోజు యేసయ్యా ఉగ్రతరోజు
ఏడేళ్ళ శ్రమలరేజు పాపులంత ఏడ్చే రోజు...

1. సూర్యుడు నలుపయ్యే రోజు చంద్రుడు ఎరుపయ్యేరోజు
భూకపం కలిగే రోజు దిక్కులేక అరచే రోజు ఆరోజు
శ్రమనుండి తప్పించే నాధుడు లేడు ॥అదే॥

2. వ్యభిచారులు ఏడ్చే రోజు - మోసగాళ్ళు మసలే రోజు
అబద్ధికులు అరచే రోజు - దొంగలంత దొర్లే రోజు
ఆరోజు శ్రమనుండి తప్పించే నాధుడులేడు ॥అదే॥

## Song No.206

పల్లవి: సంగీత నాధముతో స్తోత్రసంకీర్తనతో
నీప్రేమ గీతం పాడెద- నీగొప్పకార్యం చాటెద
నాజీవితం మార్చిన యేసయ్యా
ఈ నీరుణం తీర్చుట ఎటులయా

1 నాకఠిన హృదయమున కారుణ్యమును నింపి
కలువలు పూయించిన కృపలను కొనియాడెద
పాపములు క్షమియించి నమమార్చినా
దోషములు భరియించి దరిచేర్చినా
నీప్రేమ గీతంపాడెద - నీ గొప్పకార్యంచాటెద ॥సంగీత॥
2 నా కష్టసమయమును నాచెంతన్ నిలిచి
విడువక నడిపించిన విదమును వివరిచెంద
క్షేమామును కలిగించి నమలేపిన
దీవెనలు కురిపించి కృపచూపిన
నీప్రేమగీతం పాడెద నీగొప్పకార్యం చాటెద ॥సంగీత॥
3 నాదు:ఖ దనములలో ఓదార్పు కలిగింది
కన్నీటిని తుడచిన క్రమమును ప్రకటించెద
వాక్యముతో దర్శించి బలపరచిన
సత్యముతో సందించి స్థిరపరచిన
నీ ప్రేమగీతం పాడెద నీగొప్పకార్యం చాటెద

## Song No.207

పల్లవి: సోలిపోవలదు మనస్సా- సోలిపోవలదు 2
నినుగని పిలిచిన దేవుడు- విడిచిపోతాడా 2
1 ఇక్కట్టులు ఇబ్బందులు నిన్ను చుట్టుముట్టినమా
ప్రియుడు నిన్ను చేరదిసిన ఆనందముకాదా 2॥ ॥సోలి॥
2 శోధనలు జయించినచో నీవు బాగ్యవంతుడవు
జీవకిరీటం మోయువేళ ఎంతో సంతోషమూ 2॥ ॥సోలి॥
3 నాక్కు ఇచ్చిన దేవుని నీవు పాడికొనియాడు
సేదతీర్చే ఆత్మ నిన్ను చేరప్రార్థించు 2॥ ॥సోలి॥

## Song No.208

పల్లవి: రమ్మాను చున్నాడూ నిన్ను ప్రభుయేసు
వాంచాతో తన కరము చాచి- రమ్మాను చున్నాడూ

1 ఎటువంటి శ్రమలందనూ- ఆదరణ నీకిచ్చునని 2
గ్రహించి నీవు యేసుని చూచిన హద్దులేని ఇంపుపొందెదవు
॥రమ్మా॥

2 కన్నీరంతా తుడచును- కనుపాప వలెకాపాడున్ 2
కారుమేఘమువలె కష్టమువచ్చినను- కనికరించినిన్ను కాపాడున్ ॥రమ్మా॥
3 సోమ్మసిల్లువేళలో బలమును నీకిచ్చును ఆయనీవెలుగు 2
రక్షిణయైనందున ఆలసింపక నీవు త్వరపడిరమ్మ ॥రమ్మా॥
4 సకల వ్యాధులను స్వస్థపరుచుటకు శక్తిమంతుడగు
ప్రభుయేసు ప్రేమతో అందరికి తనకృపలనిచ్చున్ 2 ॥రమ్మా॥

## Song No.209

పల్లవి: యేసయ్య ప్రేమా- ఎన్నడు వీడనిదీ
నిన్ను నన్ను వీడకా- వెన్నంటి కాచునదీ 2
మచ్చరమే లేని, మాధుర్య ప్రేమా
స్వచ్ఛత కలిగిన- సంపూర్ణ ప్రేమా- నాయేసుప్రేమ
॥యేసయ్య॥

1 కడుబీధలను, కరుణించి పిలిచి
కన్నీరు తుడిచిన- కమనీయ ప్రేమ
కనలేని కనులిచ్చి, ఎనలేని కృపజూపి
తృణమైన ద్రిమకులో ఘణత నిచ్చిన ప్రేమ
కలువరి ప్రేమ కారుణ్య ప్రేమ
సిలువలో రక్తమే, కార్చిన ప్రేమ 2॥
॥యేసయ్య॥

2 సత్యాన్ని ప్రకటించి, నిత్యజీవమేపంచి
పాపిని తాకిన- పరిశుద్ధ ప్రేమ
బాధలో ఒదార్చి, ఆదరనేచూపి
ఆయుధమైన అమృత ప్రేమ
అద్వైత ప్రేమ, అద్వితీయ ప్రేమ
విలువైన ప్రాణాన్ని బలిగనిచ్చిన ప్రేమ

## Song No.210

పల్లవి: తల్లికున్నదా, తండ్రికున్నదా
నీప్రేమ లేదు, యేసయ్యా
బంధా మిత్రులకైనా అక్కచెళ్ళెళ్ళకైనా
నీప్రేమ లేదు యేసయ్య
యేసయ్య, యేస్యయ్య, నామంచి యేసయ్య

1 ఏ యేగ్యత లేదనుచు నా అనువారే
ఇంటి నుండి విలివేసితిరోకనాడయ్య 2
రోగముతో రోధిస్తు వేధనపడుచుండగ
అవహేళన చేసితిరి బంధువులంతా 2
నేను ప్రేమిచకయే, నన్ను ప్రేమిచితివి
నా మంచి కాపరి నీవయ్యా
నేను ప్రేమిచకయే, నన్ను ప్రేమిచితివి
నా పరమ వైధ్యుడ నీవయ్య 2 ॥యేసయ్య॥

2 ఏమంచి లేనినన్ను మంచుగ ప్రేమించి
నీ ఇంటికి చేర్చితివి, ఈనాడయ్యా 2
జ్ఞానము ఐశ్వర్యమును ఇచ్చితివయ్యా
మనిషిగా మలచితివి, మనుగడ నిచ్చి 2
నేను ప్రేమించికయే, నన్ను ప్రేమించితివి
నా మంచి కాపరి నీవయ్యా
నేను ప్రేమించకయే నన్ను ప్రేమించితివి
నా పరమ వైధ్యుడనీవయ్యా 2 ॥యేసయ్యా॥

## Song No.211

పల్లవి: సవరించవయ్యా - సరిచేయవయ్యా
సడలిన నాబ్రతుకును, దేవా.... 2॥
సహజమైన నీ సత్యములోనికి
నిత్యము నడుపుము, నీ పదములు చేర ॥సవ॥

1 లోకపాపము భుజమున మోసి
శోకధారలో శిలువ ధరించి
లోకుల దూషణ, నీవు భరియించి 2॥
మేకలు కొట్టగ, చిందిన రక్తములో ॥సవ॥

2 ముండ్లను గ్రుచ్చితి, బల్లెము దూషితి
రెళ్ళు చెళ్ళుమని, వీపు కొట్టితి,
తల్లడిల్లెనా, తనువు పాపముకై 2॥
గొల్లున గొల్గోత, భల్లున ఏడ్వగ ॥సవ॥

## Song No.212

పల్లవి: దేవా.... నాదేవుడవు నీవే
వేకువనే నిన్ను వెదకెదను
నీ బలమును ప్రభావమును చూడ
నేనెంతో ఆశతో ఉన్నాను. ॥దేవా॥

1 నీరులేని దేశమందు -దప్పిగొన్నది నా ప్రాణం 2॥
నీ మీద ఆశచేత-సొమ్మసిల్లెను నా శరీరం ॥2 దేవా॥

2 ఉత్సహించు పెదవులతో- నానోరు చేసేను గానం 2॥
నీ రెక్కల చాటున - శరణన్నది నా ప్రాణం 2॥ ॥దేవా॥

## Song No.213

పల్లవి: వేదనతో నేను వెళ్ళిన మార్గాన -ఎదురుగా వచ్చిన నాయేసయ్య 2
నేనున్నానని పలికిన తండ్రి- నికే నా స్తోత్రము 2

1 ఎంతో ప్రేమించి నిన్ను వెదకి పాపభారము తొలగించినావు
పాపిని నన్ను కరుణించినావు ఎదురుగా వచ్చిన నీ కృప చాలు 2

2 శ్వాశత నీ కృప నాకు చూరి నలిగిన బ్రతుకును చిగురింపచేశావు
కరువు కాలమున నాతో నున్నావు ఎదురుగా వచ్చిన నీకృప చాలు 2

## Song No.214

పల్లవి: వేల్పులలో నీ వంటి వారు ఎవరు లేరుగా 2
దేవా నిన్ను స్తోత్రంచుటయే మాకు మంచిదిగా 2
యెహోవా నీ నాము నిత్యము పరిశుద్ధము
యేసయ్య నీ నామము నిత్యము ఉన్నతము 2

1 ఐగుప్తు చెరలో మాదుఖ:ములన్ నీవు చూచితివే
పాపపు ఎండలో అలసిన మాపై కరుణను చూపించితివే ॥2
నీదు శిలువ త్యాగము మరువలేమయ్యా
నీదు శిలువ రక్తము మాకాశ్రయమయ్యా ॥వేల్పులలో॥

2 ఎర్ర సముద్రము ఆరిన నేలగా నీవు మార్చితివే
శత్రు సమూహము అశ్వరథములు జలములో ముంచితివే ॥2
నీదు గొప్పరక్షణ మా కిచ్చితివయ్యా
నీదు స్తోత్ర గీతము మానోట నుంచితివి ॥వేల్పులలో॥

**Song No.215**

పల్లవి: ఇకనైనగాని ఇపుడైనగాని దర్శించగారావా... 2
అభిషేకము లేక దర్శనమే రాక నశించుచున్నామయ్యా 2

1 కావలివాడు ఉదయంకోసం మెలుకువ గలిగి
చూస్తున్నటుల నీకోసం చూశానయ్యా 2
నా యేసయ్యా నా ప్రాణం నీవేనయ్యా ॥ఇకనైనాగాని॥

2 ఎండిన నేల వర్షము కోసం నెరలె విడిచి
చూస్తున్నటుల నీ కోసం చూసానయ్యా 2
నా యేసయ్యా నా జీవనం నీవేనయ్యా 2 ॥ఇకనైనాగాని॥

3 దుప్పి నీటివాగుల కోసం ఆశతో ఇలను
చూస్తున్నటుల- నీ కోసం చూశానయ్యా
నా యేసయ్యా నా ధ్యానం నీవేనయ్యా ॥ఇకనైనాగాని॥

**Song No.216**

పల్లవి: యేసే మార్గము - యేసే సత్యము
యేసే జీవమురా - యేసే సర్వమురా 2

1 పాపపు జీతము మరణమురా
మరణమె నిత్య నరకమురా 2
ఆ నరకమె పాపికి నిత్యమురా ॥యేసే॥

2 లోకపు నీడలో నిలువుకుమా
ప్రశాంత జీవనం వెదుకుమా 2
ప్రభు యేసునిలోనే దొరుకు సుమా ॥యేసే॥

3 పాపుల నీడలో నిలువకుమా
పాపుల బాటలో నడువకుమా 2
ప్రభు యేసుని మర్గమె మోక్షమురా ॥యేసే॥

**Song No.217**

పల్లవి: జగములనేలే శ్రీయేసామారక్షణ ప్రకారమా
మా అనుదిన జీవాహారమా - 2

1 వేల్పులలోన నీవంటి దేవుడు ఎవరున్నారు ప్రభూ 2
పూజ్యులలోన పూజార్హుడవు -2 నీవే మా ప్రభువా- 4॥
అడిగిన ఇచ్చేదాతవు నావే దేవా
శరణము వేడిన అభయము నొసగె దేవా 2
అవదులు లేని నీ ప్రేమననూ వర్ణింప చాలనయ్యా....2 ॥జగముల॥

2 జీవన మంతయు నీకర్పించి
పానార్పణముగ నేపోయబడుదును 2
శ్రేష్టఫలములను ఫలియించెదను 2 - నీదు సన్నిధిలో ॥4॥
విరిగిన మనస్సే నీకతి ప్రియము దేవా
నలిగిన హృదయమె నీ ఆలయమే దేవా 2
అన్ని వేళలో మాతో ఉండి -మము నడపించు ప్రభూ...2 ॥జగముల॥

## Song No.218

పల్లవి: యేసయ్య నీ స్వరములో
నాకు దొరికెను నెమ్మది
యేసయ్య నీ స్వరములో నాకు కలిగెను నెమ్మది
అది ఎవ్వరు వినిపించనీ....
చల్లని స్వరమయ్యా.....2
అది ఎవ్వరు చూపంచని కరుణామృతదారయ్యా

1 నీవు పలికితె నాకెంతో మేలు-నా జీవితమే పరవశము
అది ఎవ్వరు వినిపించనీ...2
గొప్ప స్వరమయ్యా... అది ఎవ్వరు
వ్నటపించనీ జీవన గానమయ్యా... ॥యేసయ్యా॥

2 నీ స్వరములోనే మధురాతి మధురం
నాచేదు బ్రతుకును మార్చెనయ్యా
అది జీవన గానమై... 2 నను బ్రతికించెనయ్యా
అది జీవన మార్గమై నను నడిపించెనయ్యా... ॥యేసయ్యా।

## Song No.219

పల్లవి: నీ ప్రేమే నాకు చాలయ్యా ఓ యేసయ్యా
నీ కృప యేనాకు తోడయ్యా ఓమెసయ్యా

అను॥ప  నీ దీవెనా నాకు చాలయ్యా...2
ఓ కరుణామయా ఓ కరుణామయా ...2

1 నన్ను ప్రేమించి నన్నాదరించి-
నీ సన్నిధిలో నను నిలిపితివి...2
నీ దీవెనా నాకు చాలయ్యా
ఓ కరుణామయా ఓ కరుణామయా... ॥నీ ప్రేమ॥

2 ఈలోక మనుషులు నన్ను ద్వేషించినా
నీవు నన్ను మరువని దేవుడవు...2
నీ దీవెనా నాకు చాలయ్యా
ఓ కరుణామయా ఓ కరుణామయా... ॥నీ ప్రేమ॥

3 కరువులు భూకంపాలు యుద్ధాలు వచ్చినా
నీరాకడకు గురుతులుగా ఉన్నవి...2
నీ సువార్తను ఇలచాటెదను
ఓ కరుణామయా ఓ కరుణామయా... ॥నీ ప్రేమ॥

## Song No.220

పల్లవి: నడిపిస్తాడు నాదేవుడు- శ్రమలోనైనా నను విడువడు
అడుగులు తడబడిన- అలసట పైబడినా  2
చెయిపట్టి వెన్నుతట్టి- చక్కని ఆలోచన చెప్పి  2

1 అంధకారమే దారిమూసినా - నిందలె నన్ను కృంగదీసినా 2
తన చిత్తం నెరవేర్చుతాడు - గమ్యం వరకు నను చేర్చుతాడు
॥నడిపిస్తాడు॥

2 కష్టాలు కొలిమి కాల్చివేసిన - శోకాలు గుండెను చీల్చివేసినా
తన చిత్తం నెరవేర్చుతాడు - గమ్యంవరకు నను చేర్చుతాడు ॥నడిపిస్తాడు॥

3 నాకున్న కలిమి కలిగిపోయినా- నాయొక్కబలిమి తరిగిపోయినా
తన చిత్తం నెరవేర్చుతాడు- గమ్యంవరకు నను చేర్చుతాడు
॥నడిపిస్తాడు॥

4 వ్యాధి బాధలే ఎగసివచ్చినా- బయము వేదన ననుచుట్టుముట్టిన
తన చిత్తం నెరవేర్చుతాడు- గమ్యం వరకు నను చేర్చుతాడు
॥నడిపిస్తాడు॥

5 నా తల్లిదండ్రులే నన్ను విడిచిన- నా అన్నవారు నన్ను మరచిన
తన చిత్తం నెరవేర్చుతాడు- గమ్యం వరకు నను చేర్చుతాడు
॥నడిపిస్తాడు॥

## Song No.221

పల్లవి: ఉన్నతమైన రాజ్యపు వాసీ - యేసయ్యా
ఆ మహిమను విడచావా
ఎన్నికలేని పాపిని- నాకై యేసయ్యా-ఈ ధరణికి వచ్చావా
నీ జన్మ మనుజాలి పంట- సాతానుకే చితిమంట
నా జీవితమంతా నీ ప్రేమ గీతి పాడుకుంటా...

1 మంచివారినే ప్రేమించుట - మాకిలలో సాధ్యముకాదే
మంచి కార్యములు చేయు స్వభావము మాలోపల కనరాదే
మంచితనమన్నదే లేని - వంచకుని కరుణించావా
మహిమను విడిచావా - ధరణికి వచ్చావా ॥ఉన్నత॥

2 పొరుగువాడు కలిగున్నదానిని ఆశించుటయే తప్పు
ఇరుగు పొరులకు అక్కరలో సహాయము చేయుగలేమే
పురుగుమంటి నరమాత్రునికి - కరుణతో సర్వమిచ్చావా
మహిమను విడిచావా - ధరణికి వచ్చావా ॥ఉన్నత॥

## Song No.222

పల్లవి: సజీవుడేసుని రక్తములో - కడగబడిన జనమా
సమాధి గెలిదిన - దేవునిచే నాటబడిన వనమా

అను.ప॥ యువజనమా - యేసులో బలపడుమా
జడియకుమా - యేసుకై ఏరుగిడుమా

1 జీవితకాలం స్వల్పం - యవ్వనమెంతో శ్రేష్టం
నీయవనబలం - యేసుకై వాడిన జీవితమే ఫలవంతం ॥యువజన॥

2 ఆకర్షించే లోకం - ఆశలనాశనకూపం
లోకాశలను జయించు - సాగిన చేరెదవు పరలోకం ॥యువజన॥

3 దేవుని తోటయే సంఘం - పనిచేయుట నీ ధర్మం
నీవరములను రెట్టింపు చేసిన - పొందెదవు బహుమానం ॥యువజన॥

## Song No.223

పల్లవి: నాప్రియుడా యేసునాధ- నీకేస్తోత్రములు
నీవే నాప్రాణం -నీవే నా జీవం
నీవే నా సర్వం - నీవే నా ఆశ్రయము 2

1 ప్రధానపాపిని - పశు ప్రాయుడను
పందివలె పొర్లాను - కుక్కవలె తిరిగినాను
అయినా ప్రేమించావు - నాపాపాలుక్షమించావు
నాకుమారుడా అన్నావు- నాపరిచర్యచేయమన్నావు ॥నాప్రియుడా॥

2 ఏమంచి లేదయ్యా - నన్ను ప్రేమించుటకు
ఏమిచ్చి నీరుణం తీర్చనయ్యా-ఏమిలేని దరిద్రుడను -2
నిరుపేదను నేను ఏమివ్వగలను
నిన్నేస్తుతించెదనయ్యా నీపరిచార్యచేసెదనయ్యా ॥నాప్రియుడా॥

3 బ్రతుకలేనయ్యా - నీవు లేకక్షణమైనా
బ్రతికించుము - నీకృపతో-బలపరుచుము - నీసేవలో
నీవేదయాళుడవు - నీవే నాదేవుడవు-కరుణించవా నాప్రియుడా
నీకృప నిత్యముండునుగాక! -2 ॥నాప్రియుడా॥

## Song No.224

పల్లవి: ప్రభువా కాచితివి ఇంతకాలం-కాచితివి ఇంతకాలం.... 2
చావైన బ్రతుకైనా నీకొరకే దేవా
నీసాక్షిగా నేను జీవింతునయ్యా 2 ॥ప్రభువా॥

1 కోరివలచావా నాబ్రతుకు మలచావయ్యా
మరణచాయలన్నీటిని విరిచావయ్యా
నన్ను తలచావులే మరి పిలిచావులే
అరచేతుల్లో నన్ను చెర్చుకున్నావులే ॥ప్రభువా॥

2 నిలువెల్ల ఘోరపు విషమేనయ్యా
మనిషిగా పుట్టిన సర్పానయ్యా
పాపము కడిగావులే విషమువిరిచావులే
నన్ను మనిషిగ ఇలనీవు నిలిపావులే ॥ప్రభువా॥

3 భాదలు బాపితివి నీకేనయ్యా
కన్నీరు తుడిచితివి నీకేనయ్యా
నన్ను దీవించితివి నన్ను పోషించితివి
నీ కౌగిలిలో నను పెంచుతున్నావులే ॥ప్రభువా॥

## Song No.225

పల్లవి: సర్వాంగ సుందరా - సద్గుణశేఖరా
యేసయ్యా నిన్ను- సీయోనులోచూచెద
పరవశించి పాడుచూ - పరవళ్లుత్రొక్కెద ॥సర్వాంగ॥

1 నాప్రార్ధన - ఆలకించువాడాం-నా కన్నీరు తుడుచువాడ
నా శోధనాలన్నిటిలో - ఇమ్మానుమేలువై నాకు తోడై నిలిచితివా ॥సర్వాంగ॥

2 నాశాపములు - బాపినావా-నా ఆశ్రయ పురమైతివా
నా నిందలన్నిటిలో-యెహోషపాతువై-నాకు న్యాయము తీర్చితివా ॥సర్వాంగ॥

3 నా అక్కరలు - తీర్చినావా-నీరెక్కల నీడకు - చేర్చినావా
నా అపజయలన్నిటిలో - యెహోవ నిస్సివై-నాకు జయధ్వజమైతివా ॥సర్వాంగ॥

## Song No.226

పల్లవి: యేసయ్యా నాహృదయభిలాష నీవేనయ్యా
మెస్సయా నా తీయనితలంపులు నీవేనయ్యా

1 పగలు మేఘస్తంభమై రాత్రి అగ్ని స్తభమై
మా పితరులను ఆవరించి ఆదరించిన మహనీయుడవు -2
పూజనీయుడా నీతిసూర్యుడా నిత్యమునాకనుల
మెదలుచున్నవాడా -2 ॥యేసయ్యా॥

2 ఆత్మీయ పోరాటాలలో - శత్రువు తంత్రాలన్నిటిలో 2
మెలకువ కలిగి ఎదిరించుటకు
శక్తితో నింపిన షాలేమురాజా 2
విజయశీలుడా పరిశుద్ధాత్ముడా
నిత్యము నాలోనే నిలిచియున్న వాడా ॥యేసయ్యా॥

## Song No.227

పల్లవి: నజరేయుడా - నాయేసయ్యా
ఎన్నియుగాలకైనా
ఆరాధ్య దైవము నీవేనని గళమెత్తి నీకీర్తి నేచాటెద 2 ॥నజరేయుడా॥

1 ఆకాశగగనాలను-నీజానతో కొలిచితివి 2
శూన్యములో ఈ భూమిని వ్రేలాడదీసిన నాయేసయ్యా
నీకే వందనం... నీకే వందనం.. నీకే వందనం.. నీకే వందనం
॥నజరేయుడా॥

2 అగాధ సముద్రాలకూ నీవే ఎల్లలు వేసితివి 2
జలములలో బడినేవెళ్ళిన నన్నేమి చేయవు నా యేసయ్యా 2
నీకే వందనం... నీకేవందనం... నీకేవందనం...నీకే వందనం
॥నజరేయుడా॥

3 సీయోనుశిఖరాగ్రము- నీసింహాసనమాయెనా 2
సీయోనులో నిను చూడాలనీ- ఆశతోఉన్నాను నా యేసయ్యా 2
నీకే వందనం... నీకేవందనం... నీకే వందనం... నీకే వందనం
॥నజరేయుడా॥

## Song No.228

పల్లవి: కల్వరి గిరిలోన సిల్వలో శ్రీయేసు
పలుబాధ లొందెను - ఘోర బాధలు పొందెను 2
నీ కోసమే... అదినీకోసమే 2

1 వధచేయబడు గొర్రెవలె - బదులేమి పలుక లేదు
దూషించు వారిని చూచి - దీవించిక్షమియించినాడు 2
నీ కోసమే ... అది నీ కోసమే ॥కల్వరి॥

2 ధారగా రక్తముకారి - దాహము దాహమనెను
పారబోయబడి - పాపంబుగా చేయబడి 2
నీ కోసమే ... అది నా కోసమే ॥కల్వరి॥

3 అందరి దోషము మోసి - పొందెను ఘోరవ్యాధి
నిలువెల్ల గాయాలు పొంది - విలువైన స్వస్థత నిచ్చె 2
నీ కోసమే ... అది నీ కోసమే ॥కల్వరి॥

## Song No.229

పల్లవి: యేసూనీ సాక్షిగా - నను నిల్పినావయా
గురిలేని నా బ్రతుకు - దరి చేర్చినావయా
నీసేవచేయగా - నీసిల్వ మోయగా -2 ॥యేసు॥

1 యెండిపోయిన గుండెలకు జీవనదివని ప్రకటింప -2
మంటిని మహిమకు చేర్చే వారధివని చాటింప -2 ॥యేసు॥

2 సత్యం జీవం మార్గం నీవేయని ప్రచురింప
నిత్యం స్తుతి నొందదగిన నీ నామము ప్రణుతింప ॥యేసు॥

3 నాలోనీ సిల్వ ప్రేమ లోకానికి చూపింప -2
రాకడకై కనిపెట్టుచు నీకొరకే జీవింప -2 ॥యేసు॥

## Song No.230

పల్లవి: నాప్రాణప్రియుడా నా యేసయ్యా
నన్ను కన్న తండ్రి నా యేసయ్యా
పూజింతును ఓ పూజార్హుడా
భజియింతువు ఓ భవదీయుడా
నీవు గాక ఎవ్వరు నాకు లేరయ్యా
నీవేనీవే నా ప్రాణము (2) ॥నాప్రాణ॥

1 ఒంటరినై తోడు లేక దూరమైతిని
ఓదార్చు వారు భారమైతిని
తండ్రి నీతోడు లేక మోడునైతిని... 2
నీ తోడు దొరికాక చిగురించితిని
నీవు గాక ఎవ్వరు నాకు లేరయ్యా
నీవే నీవే నా ప్రాణము (2) ॥నాప్రాణ॥

2 శత్రువుల చూపులలో చిక్కుకుంటిని
సూటి పోటి మాటలకు నలిగిపోతిని -2
తండ్రి నీ వైపు నేను చూచిన క్షణమే
కష్టమంతయు ఆరిపోయెను భాధలన్నియు తొలగిపోయెను
నీవు గాక ఎవ్వరు నాకు లేరయ్యా
నీవే నీవే నా ప్రాణము -2 ॥నాప్రాణ॥

## Song No.231

పల్లవి: నీప్రేమ-నీకరుణా-చాలునయ్యా-నాజీవితాన 2
మరిదేనిని-ఆశించను-నేకోరను-ఈజగానా ॥నీప్రేమ॥
చాలయ్యచాలు - ఈదీవెనలుచాలు
మేలయ్యా మేలు - నీ సన్నిధి మేలు 2

1 గురిలేని నన్ను - గుర్తించినావు
ఎనలేని ప్రేమ చూపించినావు 2
వెలలేని నాకు - విలువిచ్చినావు
విలువైన ప్రాతగా - నను మార్చి నావు ॥నీ ప్రేమ॥

2 చేజారిన నాకై - చేచాచినావే
చెదరిన బ్రతుకును - చేరదీసినాచే 2
చెరనుండి నన్ను విడిపించినావే
చెరగని నీప్రేమకు - సాక్షిగ మార్చవే 2 ॥నీ ప్రేమ॥

3 నరకపు పొలిమేరలో - నను కనుగొన్నావే
కల్వరిలో ప్రాణమిచ్చి నన్ను కొన్నావే
నీ ప్రేమను ప్రకటింప నన్నుకొన్నావే
నీ కుమారునిగ - నన్ను మార్చావే ॥నీ ప్రేమ॥

## Song No.232

పల్లవి: శరణం, శరణం, శరణం నిన్నేకోరితిని
శరణమునిన్నే, కోరితిని
ఏసు ప్రభూ నీ శరణము వీడితీ

1 అంధుడనైతిని, అవనిలో దేవ 2॥
మంధుడనైతీ నిన్నెరుగన్ ప్రభువా
పొందగనైతిని ఇలనీదుకృపను ॥శరణం॥

2 సిలువలోనా దోషముక్షమియించి
నీ రక్తముతో విమోచించి.... ఆ...
పరిశుద్ధునిగా మార్చిన ప్రభువా 2॥ ॥శరణం॥

## Song No.233

పల్లవి: దినమెల్ల నేపాడినా కీర్తించినా
నీ ఋణము నే తీర్చగలనా
కొనియాడి పాడి, నీసాక్షిగా
ఇలలో జీవించనా, ఇలలో జీవించన

1 గాయపడిన సమయమున
మంచి సమరయునిలా, నా గాయాలు కడిగిన దేవా
ఆకలైన వేళ్లలో ఆహారమిచ్చి నన్ను పోషించినావు దేవా
నిను విడువనూ ఎడభాయిననినా... నా... యేసయ్యా ॥దిన॥

2 నాబలహీనతయందు నా శిలువను మోస్తు
నిన్ను పోలి నేను నడిచెదన్
వెనుకున్నవి మరచి ముందున్న వాటికై
సహనముతో పరిగేత్తైదన్ ఉన్నత పిలుపునకు కలుగు
బహుమానము... నేను... పొందాలనీ. ॥దిన॥

## Song No.234

పల్లవి: గొప్పదేవుడు ఏసయ్య దేవుడు
బలమైన దేవుడు ఏసయ్య దేవుడు
ఉన్న దేవుడు ఏసయ్య దేవుడు
నమ్మికొండయ్య మనస్సు మార్చుకొండయ్యలారా
రండి అన్నలార రారండి అక్కలారా
రండి అమ్మలారా రారండి అమ్మలారా
నేడే యేసుని చేరు రక్షణ నేడేకోరు
త్వరగా రానై ఉన్న యేసయ్యను నువ్వుచేరు

1 భోగాలు ఎన్నివున్నా -ఇండ్ల స్థలాలెన్ని వున్నా
పార్టీబలమున్న -కులగౌరమెంత వున్నా
అన్ని వదిలేకాలమొకటి వున్నదని ఎరుగరన్నా ॥రండి॥

2 జనబలగమెంత వున్న -బంధువర్గ మెంత వున్న
అందచందమున్న -అంగులెన్నివున్న
అన్ని వదిలే కాలమొకటి వున్నదని ఎరుగరన్న ॥రండి॥

3 నీకు పాపరోగమున్న -వ్యాధబాధలెన్నివున్న
దయ్యాలు ఉన్న -దారిద్ర్యమున్న
యేసయ్య నామున అన్ని వదలి పోవురన్నా ॥రండి॥

4 స్థిరయ్యోరన్న నీకు -అస్థిరమురన్ని అన్న
బొంది బూడిద అన్న -కట్టె కాటికెళ్ళేరన్న
ఆత్మ ఏసుడెగురురన్న -తీర్పు అచ్చటుండురన్న ॥రండి॥

## Song No.235

శ్లోకం: క్రీస్తే యేసు రక్త ప్రోక్షణం -సర్వపాప పరిహారం
అపరాహిత్యం అని దోవోక్తి గదరా శ్రీ యేసుని నమ్మి
బాప్తిస్మముపొంది పరలోక భాగ్యమే పొందండి జనులారా

పల్లవి: అదిగో అదిగో పరలోకం ప్రభు నివసించె పరమపురం
విశ్వాసులకది బహుమానం పరిశుద్ధులకే కలకాలం
హె-హల్లెలూయా, హల్లెలూయా, హల్లెలూయా ॥అదిగో॥

1 పరిశుద్ధ గ్రంథపు వాక్యములు ప్రభు సన్నిధిలో చేరేమార్గములు
ప్రభుసన్నిధిలో ప్రార్థించు -పరమలోకాన్నే ఆశించు, ప్రభువేకానగును
పరలోకం అడిగిన వారికి ప్రతినిత్యం
హె- హల్లెలూయా, హల్లెలూయా ॥అదిగో॥

2 పరలోకంలో సింహాసనములు -పరమ తండ్రికి నివాసము
తండ్రి సింహాసనముచుట్టు -ఇరువది నాలుగు సింహాసనములు
ఇరువది నాలుగు పెద్దలకు -ఇరువది నాలుగు సింహాసనములు
పరిశుద్ధడు, పరిశుద్ధుడని స్తుతియించే కెరుబులు
హె- హల్లెలూయా, హల్లెలూయా ॥అదిగో॥

## Song No.236

సన్నుతింతుమో ప్రభో - సదమలమగు భక్తితో
కన్నతండ్రి కావునా - కలుషము నెడబాపుమా ॥సన్నుతింతు॥

1. నీతిసూర్య తేజమా - జ్యోతిరత్న రాజమా
పాతకజన రక్షకా -పతిత పావన నామకా ॥సన్నుతింతు॥

2. మానవ సంరక్షకా -దీన నిచయ పోషకా
దేవమానవా నందన - దివ్యసుగుణ మందనా ॥సన్నుతింతు॥

3. ప్రేమ తత్వబోధకా - క్షేమదాత వీవెగా
కామిత ఫలదాయక - స్వామి యేసునాయక ॥సన్నుతింతు॥

4. పాప చింతలన్నిటిన్ - పారద్రోలు మో ప్రభు
నీ పవిత్ర నామమున్ నిరతము స్మరించెదన్ ॥సన్నుతింతు॥

## Song No.237

ఎన్ని యజ్ఞాలు చేసిన-ఎన్ని దేవుళ్లకు మొక్కినా
కడకు చేరేది నంకమే ఓరన్నా
ఏసయ్య మాటలు మోక్షమార్గమున్నదన్నా
ఏసయ్యమాటలే మనమంతా వినాలన్నా ॥ఎన్ని॥

1. నేనే మార్గమని నేనే సత్యమని - నేనే జీవమని అన్నాడు ఏసయ్యా
ఏసయ్య మాటలు మోక్షమార్గమున్నదన్నా
ఏసయ్యమాటలే మనమంతా వినాలన్నా ॥ఎన్ని॥

2. గొప్ప ఐశ్వర్యం కంటే మంచి పేరు ఎంతో మేలు అని చెప్పాడు ఏసయ్య
ఏసయ్య మాటలు మోక్షమార్గమున్నదన్నా
ఏసయ్యమాటలే మనమంతా వినాలన్నా ॥ఎన్ని॥

## Song No.238

ఓ మానవుండ నీగతి ఏమౌనో తెలియునా
ఏమేమి చేయుచుంటివో తప్పించు కుందువా?
ఆహా...ఆ...ఆ...అంత్య తీర్పునందున యేసు నీ రక్షకుడే
మహాభయంకరమో.. సింహంబుగా నుండు

1. లోకాలు పుట్టినప్పటినుండు మృతులైన
ఏ కులజుడైన నాటికి - తీర్పులో నిలుచును ॥ఆహా॥

2. మృతులైన ఘనులు హీనులు - యేసయ్య ఎదుటను
ప్రతివారు నిలుచియుందురు బ్రతికిన రీతిగనే ॥ఆహా॥

3. గ్రంథాలు విప్పబడగా - గ్రంథాలలో వారి
గ్రంథంబు బట్టబయలై - పొందుదురు తీర్పును ॥ఆహా॥

4. నరులెల్లా క్రియల చొప్పున - మరి తీర్పు పొందుదురు
మరణము మృతుల లోకము - గురుయౌను యగ్నికి ॥ఆహా॥

5. ఈ నాడు నీవు కూడాను- యేసుని విడిచినచో
ఆనాడు నీవూకూడాను - అందుండి ఎడ్చెదవు ॥ఆహా॥

6. దేవుని జీవగ్రంథము - దేవుడు తెర్చును
ఎవ్వాని పేరందుండదో - వాడగ్నిలో బడును ॥ఆహా॥

## Song No.239

కలిగియున్న దేదియూ నీవు లేకుండా -
కలుగలేదయ్యా ఓ యేసయ్యా ॥2॥
పిండమునై నేనుండ నీ కన్నులు నను జూడ
నను కలుగజేసినావు నాకు నడక నేర్పినావు

1. నీ అనాధి సంకల్పములో నాకు
నీకనికరమంత చూపినావు... ॥2॥
ఈ నిత్యజీవము, నీవిచ్చిన బహుమానం॥2॥ ॥కలిగి॥

2. గోరపాపినైన నన్ను దీవించి
పరిమల వాసనగా చేసినావు... ॥2॥
నీ జీవపు నిధిలోన నాకు భగ్యమిచ్చితివి ॥2॥ ॥కలిగి॥

## Song No.240

పల్లవి॥ ఊహించలేని మేలులతో నింపినా -నా యేసయ్యా నీకు నా వందనం
వర్ణించగలనా నీ కార్యములను-వివరించ తరమా నిమేలులన్ ॥2॥

1. మేలులతో నా హృదయం తృప్తిపరచినావు
రక్షణపాత్రనిచ్చిన నిన్ను స్తుతియింతును
ఇశ్రాయేలు దేవుడా నా రక్షకా - స్తుతియింతును నీ నామము

2. నీ దీనస్తితిని నీవు మార్చినావు...నా జీవితానికి విలువ నిచ్చినావు...
నీ కృపతో నన్ను ఆదరించినావు-నీ సన్నిధిని నాకు తోడునిచ్చినావు॥2॥

3. నా ప్రాణమా నా అంతరంగమా-యోహోవా కార్యములను
సన్నుతించుమా
యేసయ్య చేసిన ఉపకార్యములలో-దేనినీ నివూ మరువకుమా ॥2॥

## Song No.241

పల్లవి॥ ఆరాధన, స్తుతి ఆరాధన
ఇహపరములందు, ఘనుడైన దేవుడు యేసుక్రీస్తునకు ఆరాధన
తనరక్తమువలన లోకమును, రక్షించిన క్రీస్తుకు ఆరాధన,
మహిమా ఘణతలు, కలుగును యుగములు,
స్తుతులు స్తోత్రము, పాడెద, నిత్యము ॥ఆరాధనా॥

చరణం॥ దేవదేవుడే మానవ రూపం ధరియించాడు
మరణమనే ఆధాయరము గుండా పయినించాడో ॥2॥

మరణమెక్కడో, దాని విజయమ్కెడో
మరణముల్లునే....ప్రభువు విరిచేశాడో
లోకరక్షణ, నిత్యజీము, ఖాళీ సమాధిని గెలిచిన ప్రభునకు ఆరాధన

చరణం॥ దేవుడో లోకము నెంతో బహుగా ప్రేమించాడు
తన అద్వితీయ కుమారుని లోకం పంపించాడో
విశ్వసించినా....క్రీస్తులో నిత్యజీవము
సత్యమాయనే మనకు ముక్తి మార్గములో
తన దాయరతప్ప మోక్షమార్గము ప్రవేశింపడని
పలికిన ప్రభునకు ఆరాధన... .॥ఆరాధనా॥

## Song No.242

నీ వాక్కు వినుపించుమయ్యా
నేత్రాలు తెరిపించుమయ్యా
నీముఖమును నాకు చూపుము
మీ మహిమకు నన్ను మార్చుము

1. నీ తట్టు చూడగా వెలుగు కలుగును
ముఖములందు - సిగ్గు కానరాక పోవును -2
నీ ముఖ ధర్శనమే - సంతోషమిచ్చును
నీ కటాక్షమే నన్ను విమోచించును -2

2. నీ వైపు తిరుగగా - ముసుగుతొలగెను
ముఖములందు గొప్ప మహిమ - ప్రతిఫలించును -2
నీ ముఖ కాంతియే నాకు విజయ మిచ్చును

నీ హస్తమే నన్ను రక్షించును - నీ హస్తమే నన్ను రక్షించును -2

## Song No.243

నేనున్నా నీతో అంటూ
నా చెంతకు చేరావు - యేసయ్యా - యేసయ్యా

పల్లవి॥ కనుచూపు మేరలోన ఏఆశ లేని వేళ
ఎటుతోచక లోలోన నే కృంగియున్నవేళ

అనుప॥ నేనున్నా నీతో అంటూ నా చెంతకు చేరావు
నా కన్నీరంతా తుడచి నీ కౌగిట దాచావు...

1. మొదలు పెట్టిన కార్యం మధ్యలో ఆగిపోగా
బెదిరి పోయే నా హృదయం బేలగా మారిపోగా -2
పనిపూర్తి చేయగా బలము లేని వేళ -2
నేనున్నా నీతో అంటూ నా చెంతకు చేరావు
నా ఆటంకాలన్నీ యేసు తొలగించావు

2. శ్రమలు తెచ్చిన దుఃఖం శాంతినే దోచుకోగా
చెదిరిపోయె ఆశలసౌధం - నా గొంతు మూగబోగ -2
స్తుతి పాట పాడగ స్వరమురాని వేళ -2
నేనున్నా నీతో అంటూ నా చెంతకు చేరావు
నా నోట నూతన గీతం యేసు పలికించావు

## Song No.244

హల్లెలూయా పాడెదా ప్రభువా
నిను నేను కొనియాడెదన్ -2
అన్ని వేళలయందున నిను పూజించి కీర్తింతును -2

1. వాగ్దానములనిచ్చి నెరవేర్చువాడవు నీవే -2
నమ్మకమైన దేవా నన్ను కాపాడు వాడవు నీవే -2
ప్రభువా నిను నేను కొనియాడెదన్ ॥హల్లెలూ॥

2. ఎందరు నిను చూచిరో వారికి వెలుగు కలిగెన్
ప్రభువా నీ వెలుగొందితిన్ నా జీవన జ్యోతివి నీవే
ప్రభువా నిను నేను కొనియాడెదన్ -2

3. కష్టములన్నిటిని ప్రియముగా భరియింతును
నీ కోరికే జీవింతును నా జీవంబు ధాతవు నీవే -2
ప్రభువా నిను కొనియాడెదన్ -2

4. ఈ జీవిత యాత్రలో ఏమి సంభవించానా
మహిమ నీకే ప్రభూ - ఇదియే నా దీన ప్రార్ధన
ప్రభువా నిన్ను నేను కొనియాడెదన్ -2

## Song No.245

నిన్నే ప్రేమింతును-నిన్నే ప్రేమింతును-నిన్నే ప్రేమింతును -2
నే వెనుతిరగ - నీ సన్నిధిలో మోకరించి
నీ మార్గములో సాగెదన్ - నీరసించగ సాగెదన్
నే వెనుతిరగా................ -2

1. నిన్నే సేవింతును-నిన్నే సేవింతును-నిన్నే సేవింతును
నే వెనుతిరగ - నీ సన్నిధిలో మోకరించి....

2. నిన్నే ప్రకటింతును-నిన్నే ప్రకటింతును-నిన్నే ప్రకటింతును
నే వెనుతిరగ - నీ సన్నిధిలో మోకరించి.... -2

## Song No.246

జీవనధిని నా హృదయములో - ప్రవహింప జేయుమయా.........

1. శరీరక్రియలన్నియు నాలో - నశింపజేయుమయా... ॥జీవనధిని॥

2. బలహీన సమయములో - నీ బలము ప్రసాదించుము. ॥జీవనధిని॥

3. ఎండిన ఎముకలన్నియు - నాలో జీవింప జేయుమయ్యా...॥జీవనధిని॥

4. ఆత్మీయ వరములతో - నన్ను అభిషేకం చేయుమయ్యా ॥జీవనధిని॥

## Song No.247

నా జీవితం - నీకంకితం
కడవరకు సాక్షిగా - నన్ను నిలుపుమా - ప్రభూ ॥నా జీవితం॥

1. బీడుబారిన - నా జీవితం
నీసిలువ జీవ ఊటలు నన్ను చిగురింప జేసెనే ॥నా జీవితం॥

2. పచ్చని ఒలీవనై - నీమందిరావరణములో
నీతోనే ఫలించెద - బ్రతుకు దినములన్నిట ॥నా జీవితం॥

## Song No.248

పల్లవి॥ రండి యెహోవాను గూర్చి ఉత్సాహగానము చేయుదము
ఆయనే మన పోషకుడు నమ్మదగిన దేవుడని -2

1.। కష్ట నష్టములెనున్నా - పొంగుసాగరాలెదురైనా
ఆయనే మన ఆశ్రయం ఇరుకులో ఇబ్బందులలో -2

2. త్రోవ తప్పిన వారలను - చేరదీసే నాధుడని
నీతి సూర్యుండాయ నేనని - నిత్యము స్తుతిచేయుదము -2

3. విరిగి నలిగిన హృదయముతో - దేవదేవుని సన్నిధిలో
అనిశముప్రార్థించినా - కలుగు ఈవులు మనకెన్నో -2

## Song No.249

పల్లవి॥ భజింతును నిను జగదీశ -శ్రీయేసా మా రక్షణ కర్త
శరణు శరణు మా దేవ యెహోవా
మహిమాన్విత చిరజీవ నిధీ....

1.। విమల సెరాపుల్ దూత గణంబులు-చూడగలేని తేజోనిధివే
మా యధములకై సిలువ మానుపై-దీనుడవై మరిణించితివే....2

2. ప్రప్రధముడ మరి కడపటివాడా-మృతుడై బ్రతికిన నిరతనివాసి
నీ భజనయే మా జీవాధారం జేకొనావే మా స్తుతి ధుపం....2

## Song No.250

గగనము చీల్చుకొని యేసు - ఘనులను తీసుకొని
వేలాది దుతలతో భువికి వేగమే రానుండె

1. పరలోక పెద్దలతో - పరివారముతో కదలి
ధరసంఘ వధువునకై - తరలెను వరుడదిగో ॥గగనము॥

2. మొదట గను గొర్రెగను - ముదమారగ వచ్చెను
కొదమసింహపు రీతి - కదిలెను గర్జనతో ॥గగనము॥

3. కనిపెట్టు భక్తాళీ - కనురెప్పలో మారెదరు

ప్రధమమున లేచెదరు - పరిశుద్దులు మృతులు ॥గగనము॥

## Song No.251

నీ సేవకులుగా దీవించుము
నీ సేవలో మము బలపరుచుము
మా ప్రార్ధన ఆలకించుము
నీ కృపలో మము నడిపించుము -2

1. మే నడిచే త్రోవలోన వెలుగు నీవై నడిపించుము
శోధనలోన వేదనలోన మమ్ము నీవు
బలపరుచుము మమ్ము నీవు స్థిరపరుచుము

2. నీ తోడు లేక నీడ లేక నిలువలేము
నా ప్రభువా ఆపదలు మమ్ము వెన్నంటి యున్న
కాపరివై నీవు కాపాడినావు మా కాపరివై నీవు కాపాడినావు

## Song No.252

ఒక్క క్షణమైన నను వీడిన నేనేమౌదునో తెలియదయ్యా
ప్రభు నీతోడు నీ నీడలోనే నేనిల బ్రతుకుచున్నా నయ్యా -2

1. కునుక ఎన్నడు నిదురించక -నీ కనుపాపవలె కాచెడివాడవు
కాపరివైన నీ మందలోనే నేనిలబ్రతుకుచున్నానయ్యా -2
॥ఒక్కక్షణమైన॥

2 అపవాది శోధనలుననుచుట్టిన-ఇహలోకశ్రమలన్ని ఎదురొచ్చిన
ఆశ్రయమైన నిను వెంబడించి నేనిల బ్రతుకుచున్నానయ్యా-2

3 ఈ క్షణము వరకు కాపాడిన నీప్రేమ, నీజాలి నీకరుణకై
నినుస్తుతియించు కొనియాడుచు నేనిల బ్రతుకుచున్నానయ్యా
॥ఒక్కక్షణమైన॥

## Song No.253

తల్లిలా లాలించును-తండ్రిలా ప్రేమించును
ముదిమి వచ్చువరకు ఎత్తుకొని ముద్దాడును
చంకపెట్టుకొని కాపాడును-యేసయ్యా... ॥తల్లిలా॥

1. తల్లియైన మరిచునేమో నేను నిన్ను మరువను
చూడుము నా అరచేతులలో నిన్ను చెక్కియున్నాను
నీ పాదము త్రొట్రిల్లనియ్యను నేను
నిన్ను కాపాడువాడు కునుకడు నిదురపోడు
అని చెప్పి వాగ్దానం చేసిన యేసయ్యా ॥తల్లిలా॥

2. పర్వతాలు తొలగవచ్చు తత్తరిల్లు మెట్టలన్నీ
వీడిపోదు నాకృపనీకు నా నిబంధన తొలగదు -2
దిగులు పడకు భయపడకు నిన్ను విమోచించెద
నీదు భారమంత మోసి నాదు శాంతి నొసగెద
అని చెప్పి వాగ్ధానము చేసిన యేసయ్యా ॥తల్లిలా॥

## Song No.254

నేనున్నా నీతో అంటూ నా చెంతకు చేరావు యేసయ్యా-యేసయ్యా
పల్లవి॥ కనుచూపు మేరలోన ఏ ఆశలేని వేళ ఎటుతోచక నే కృంగియున్న వేళ
అనుప॥ నేనున్నా నీలో అంటూ నా చెంతకు చేరావు
నీ కన్నీరంతా తుడిచి నీ కౌగిట దాచావు...

1. మొదలు పెట్టిన కార్యం మధ్యలో ఆగిపోగా
బెదిరిపోయె నా హృదయం బేలగా మారిపోగా -2
పనిపూర్తిచేయగ బలము లేని వేళ -2

నేనున్నానాతో అంటూ నా చెంతకు చేరావు
నా ఆటంకాలన్నీ యేసు తొలగించావు

2. శ్రమలు తెచ్చిన ధుఃఖ శాంతినే దోచుకోగా
చెదిరిపోయియె ఆశలసౌధం-నా గొంతు మూగబోగా -2
స్తుతి పాట పాడగ స్వరమురాని వేళ -2
నేనున్నా నీతో అంటూ నా చెంతకు చేరావు
నా నోట నూతన గీతం యేసుపలికించావు

## Song No.255

చెరలోనైనా పాడుతా... ఆనందపు స్తుతి పాట
మరణము వరకు చాటుతా యేసయ్యను ప్రతిచోట

కరువైన బరువైనా -2 విడిచిపోను ప్రభుబాట

1. కష్టాల చీకటిలో - దారి కనరాక పోయినా
నష్టాల వేదనలో ఆశ్రయం లేక పోయినా -2
నాభాదలన్నిటిలో నిరీక్షణతో ఉంటా -2
నా తండ్రి చిత్తానికి శ్రమలోనే వెదుకుతుంటా ॥చెరలో॥

2. అవాంతరాలు ఎదురై నానావ నిలిచి పోయినా
ప్రశాంతతే కొదువై నాగుండె చెదిరిపోయినా
నాభాదలన్నిటిలో నిరీక్షణతో ఉంటా -2
నా తండ్రి చిత్తానికై శ్రమలోనే వెదుకుతుంటా ॥చెరలో॥

## Song No.256

ప్రేమించెదన్ అదికముగా ఆరాధించెదన్ ఆసక్తితో -2

పూర్ణమనస్సుతో ఆరాధింతున్ పూర్ణబలముతో ప్రేమించెదన్
ఆరాధనా.... ఆరాధనా.... -2

1. ఎభినేజరే ఎబినేజరే-ఇంతవరకు ఆదుకొన్నావే -2
ఇంతవరకు ఆదుకొన్నావే
పూర్ణమనస్సుతో ఆరాధింతును పూర్ణబలముతో ప్రేమించెదన్
ఆరాధనా.... ఆరాధనా.... ॥ప్రేమించె॥

2. ఎల్‌రోహి-ఎల్‌రోహి నన్ను చూచావే వందనమయ్యా
నన్ను చూచావే వందనమయ్యా
పూర్ణమనస్సుతో... ఆరాధింతున్ నిను పూర్ణమనస్సుతో ఆరాధింతున్
ఆరాధనా.... ఆరాధనా.... ॥ప్రేమించె॥

3. యెహోవారఫా యెహోవా రఫా - స్వస్థ పరచావే వందనమయా
స్వస్థ పరచావే వందనమయా
పూర్ణమనస్సుతో... ఆరాధింతున్ నిను పూర్ణమనస్సుతో ఆరాధింతున్
ఆరాధనా.... ఆరాధనా.... ॥ప్రేమించె॥

## Song No.257

నా యేసురాజు నాకై పుట్టినరోజు -2
క్రిస్మస్ పండగ గుండె నిండుగ Happy Happy

Christmas merry merry Christmas
నా యేసురాజు నాకై పుట్టినరోజు

1. పరలోకమునే విడిచెను పాపిని నన్ను కరుణించెను
పసిబాలునిగ పండెను పశువు తొట్టిలో వింతగా ॥Happy Happy॥

2. నమ్మిన వారికి నెమ్మదిని ఇమ్ముగనిచ్చి బ్రోవగా -2
ప్రతివారిని పిలిచెను రక్షణబాగ్యము నివ్వగా ॥Happy Happy॥

## Song No.258

పల్లవి॥ యూదాస్తుతి గోత్రపు సింహమా
యేసయ్యా నా ఆత్మీయ ప్రగతి నీ స్వాధీనమా
నీవే కథా నా ఆరాధనా
ఆరాధనా స్తుతి ఆరాధనా - ఆరాధనా స్తుతి ఆరాధనా

1. నీ ప్రజల నెమ్మదికై రాజాజ్ఞ మార్చింది నీవేనని
అహమును అణచి అధికారులను అధములజేసిన నీకు
అసాధ్యమైనది ఏమున్నది - అసాధ్యమైనది ఏమున్నది ॥యూదా॥

2. నీ నీతికిరణాలకై నా దిక్కు దెశలన్నీ నీవేనని
అనతి కాలాన ప్రధమ ఫలముగా పక్వపరచిన నీకు
అసాధ్యమైనది ఏమున్నది - అసాధ్యమైనది ఏమున్నది ॥యూదా॥

3. నీ వార సత్వముకై నాజయము కోరింది నీవేనని
అత్యున్నతమైన సింహాసనమును నాకిచ్చుటలో నీకు
అసాధ్యమైనది ఏమున్నది - అసాధ్యమైనది ఏమున్నది ॥యూదా॥

## Song No.259

పల్లవి॥ రక్షకుడు రమ్మంటున్నాడు
రండయ్యా రండి - రండి పోదాము -2

1. పాడైన జీవితాలు పదిల పరచు కుందాము
పరమ తండ్రి రాకకై ప్రార్ధనలు చేద్దాము -2
పాపములు వదలండి ప్రభుసన్నిధి చేరండి ॥రక్షకుడు॥

2. ముదురాకు రాలెనని చిగురాకు నవ్వెనట
చిరకాలం ఉండునని ధాన్యం సమకూర్చునట -2
ఈ రాత్రికి తన ప్రాణం పోవునట ॥రక్షకుడు॥

## Song No.260

పల్లవి॥ నీ మాట నా పాటగా...
అణుక్షణం పాడనీ యేసయ్యా
లోకాన నిను చాటగా నా స్వరం వాడనీ

అనుప॥ నా గీతం ఆత్మలను నీవైపే ఆకర్షించనీ
ఆదరణ కలిగించి నీలోనే ప్రహర్షించనీ...

చరణం॥ ఏ చోట గళమెత్తినా నీ ప్రేమ ధ్వనియించనీ
పాడేటి ప్రతిపాటలో నీరూపు కనిపించనీ -2
వినిపించు చున్నపుడే ఉద్రేకమును రేపక
స్థిరమైన ఉజ్జీవములోలోన రగిలించనీ ॥నా గీతం॥

2. నీదివ్య గానామృతం జలదారులుగా పొంగనీ
త్రాకేటి ప్రతివారిని బలవంతముగా మార్చని -2
శృతిలయలు లోపించక విసికింపు కలిగించక
నిజమైన ఉల్లాసమై నిలువెల్ల కదిలించనీ... ॥నా గీతం॥

3. ఆత్మీయ గీతాలతో తనువంత పులకించనీ
సంగీతమే బాధయై కనువిప్పు కలిగించనీ -2
ఆలక్ష్యమం కోసమే పరిమితమే కాకుండా
హృదయాలలో నివశించుచూ కార్యాలు జరిగించనీ ॥నా గీతం॥

## Song No.261

స్తుతిగానమా - నా యేసయ్యా
నీ త్యాగమే - నా ధ్యానము
నీ కోసమే - నా శేషజీవితం ॥స్తుతి॥

1. నా హీన స్తితి చూచి - నా రక్షణ శృంగమై
నా సన్నిధిని నీతోడని - నను ధైర్య పరచిన

నా నజరేయుడా ॥స్తుతి॥

2. నీ కృపపొందటకు - ఏ యేగ్యత లేకున్నను
నీ నామ ఘనతకే నా - శాశ్వత నీ కృపతో
నన్ను నింపితివా ॥స్తుతి॥

## Song No.262

అనుపల్లవి॥ఎన్ని కష్టాలు వచ్చినా - ఎన్ని శోధనలు ఎదురైనా
విడువను ఎడబాయను కడదాకా...

పల్లవి॥ నేను నా ఇంటివారము ఏసయ్యను వెంబడింతుము..ఆ.ఆ. -2

1. జ్ఞాని ఏమాయెను-శాస్త్రి ఏమాయెను
ఈలోకపు తర్కవాధి ఏమయ్యెను
ఈలోక జ్ఞానము వెర్రి తనము కాదా...ఆ.ఆ.. ॥ఈలోకా॥
క్రీస్తుననుసరించుటే జ్ఞానానికి మూలము ॥నేను॥

2. ఆశ్చర్య కరుడు ఆలోచన కర్త
ఆధ్యాంతము తానై ఉన్న త్రి ఏక దేవుడు
మా కుటుంబ వైద్యులు మాకు చాలిన దేవుడు...ఆ.ఆ..॥ఈలోకా॥
ఆత్మతో సత్యముతో ఆరాధన చేతుము ॥నేను॥

## Song No.263

పల్లవి॥ యేసయ్యా ! నాదొర - నీ సాటి ఎవరయ్యా ఈధర
నా కోసమే వచ్చిన సర్వేశ్వరా - నను విడిపించిన - కరుణాకరా

అనుపల్లవి॥ మనసారా నిన్నే కొలుతు ప్రాణేశ్వరా -
వేసారి పోనయ్యా - దవళంబరా

1. మండే నాబ్రతుకే పాటగా - నిండైన నీ బ్రతుకే బాటగా
పండండి నీ ప్రేమ తోటలో - యెండైన నీవాక్యపు ఊటలో
దొరికింది నీ వరాల మూట - స్వస్తస్వరాలే చాలవింక నానోట
॥యేసయ్యా॥

2. నలిగిన నా బ్రతుకే అర్పణమయ్యా -

వెలుగైన నీ వాక్యమే దర్పణమయ్యా
మిగిలిన శ్రమలను సంతర్పణలో - కదిలే కన్నీటి అర్పణలో
పండింది నా నోముల పంట - ఎంతపంచినా తరగదు ఇది ఏంటంట
।యేసయ్యా॥

## Song No.264

పల్లవి॥ హల్లెలూయా..........హల్లెలూయా
హల్లెలూయా............హల్లెలూయా

1. అద్వితీయ సత్యదేవా వందనం - పరమ తండ్రీ పావనుండా వందనం
దివ్య పుత్ర యేసునాధా వందనం -పావనాత్మ శాంతిదాత వందనం
॥హల్లెలూయా॥

2. వ్యోమ సింహాసనస్తుడ వందనం -ఊర్విపాధ పీఠస్తుడ వందనం
అద్యంత రహిత నీకు వందనం -అక్షయు కరుణేక్షుండ వందనం
॥హల్లెలూయా॥

3. నీతి న్యాయ దీర్ఘశాంత వందనం -నిర్మలాదయా నితాంత వందనం
సిలువదారి ప్రేమమూర్తి వందనం -యుక్త స్తోత్రార్హ్వాండ వందనం
॥హల్లెలూయా॥

## Song No.265

పల్లవి: దునిమాపే బహుత్‌సే లోగ్
కైసేభీకర్కె- ఖమాకర్తెహైపైసా,
బుజూరుపే లోగ్ తో కెహతేహై
జమానకరో పైసా.
యేసుమసీతో -కెహతాహై యేసా... ॥కైసా॥

జమీపై నహీ మగర్ జన్మతుమి జమాకరో
కమాయి కరోయహ, జమాతో తువహాకరో
జమీపై, జమీపై నహీమగర్ జన్మ జమీకరో

1 బహుత్‌సే లోగ్ పూచితేహై పైఫోంకో బరలాకర్
బనాదేదాహై సోనా...
అరె బహుతో సేలోగ్ పూచితేహై పైఫోంకో బదలాకర్

బనాదేతేహై సోనా...
జావర్ బనా కర్ .... లగాదేతాహై సురాకే పడరేకానా
అరే దేఖాతో ఒభీ షాందారునమే హాన  మగల్...
సానాకీ, సోనాకీలియే ఛోర్ ఖానుకాకే తోరోనా
సోనాకెలియే బహుత్ బందీహై దీవానా  2॥ ॥జమీాపై॥

2 బహుతిసే లోగ్ పూచితేహై
అరెబహుత్సే లోగ్ పూచితేహై
జమీఫే రహితిహ్నవే, జన్మతుమీ జమాకైసే కరెపైసా...
యేసు మసీతో... కె వాతాహై యైసా...
ఖుధాకీ ఖుదాకీ నాముసే బలాయిహరీ దొంతికరో
ఖుధాకీ హే జువుసీ ఖానాతో ఖిలాయ్కరా ఇస్లియా



THE GOOD NEWS BAPTIST CHURCH

CHRISTIAN SONGS BOOK


వివరములకు:

దానం ప్రేమరాజ్

26/253, జెడ్.పి. కాలనీ,

ఎ.కె. నగర్

నెల్లూరు - 524 004.

Ph : 9642211888, 9440046868